















గ్రంథకర్త

గరిమెళ్ల సుబ్రహ్మణ్యశాస్త్రి

శుభమస్తు.

ఘోరకలి



(ప్రపంచ వ్యవహార రూపకము)

ఇది

గరిమెళ్ల సుబ్రహ్మణ్యశర్మచే

రచియింపఁబడినది

ప్రకాశకులు

వాణీనికేతనము

రామచంద్రపురము

మొదటికూర్పు 1000 ప్రతులు

రాయవరము

శ్రీ మేరీ ముద్రాక్షరశాలయందు మల్లిడి సత్తిరెడ్డిగారిచే

ముద్రింపఁబడినది.

1927

[వెల రు 0—12—0

FOREWORD

Dear Brethren!

I am really very glad in expressing my pleasure when, to my surprise and astonishment, my friend Mr Garimella Subrahmanya Sarma showed me his drama- "GHORAKALI" completely written within a period of two months and for the writing of which I encouraged him, hinting on some occassion, upon the degenerated-religious-state of Indi,

I have made a literal study of the book and I can dare say the poet though young, composed the drama, depicting all the nature-personified—charecterisations to the best of his abilities The flowing style of poetry with true noble ideas, is worth admiring and simple. Since this is his first attempt there is every possibility of committing mistakes and the public are requested to excuse him, as the saying is "to err is human"

I sincerely feel too much honoured for being requested to write "Nandi Prasthavana" and I am gratefully obliged to his kind offer With a view to establish his name in the Telugu poetic world, I took the opportunity of publishing this first work of my friend and wishing him every success in life, I pray to God to shower his choicest blessings upon the young poet.

Ramachendrapuram
15th; Feb. 1927

G. V. Raghavacharyulu,
Proprietor,
Vanee Niketanam

విన్నపము

పాఠకమహాశయులారా!

ఆంధ్రవాఙ్మయకళాభివృద్ధి కావశ్యకమైనవానిలో నొకటి— గ్రంథములు. అందుచే నానేర్చినకొలందియు, పెద్దలకడ వినినట్టియు పద, సమాస, పాదపద్యాదులనన్నిటి నిందుగూర్చి యీయుక గ్రంథరూప మున వ్రాసితిని. కావున నోపాఠకులారా! మకరందాస్వాదనము గావించి పరాగ నిరాదరణసేయు మధుపములమాడ్కి నీగ్రంథసారము గ్రహించి, దోషముల మన్నింపవేడుచున్నాను. విధేయుడు

గ్రంథకర్త

కృతి సమర్పణ

చ. తిరుపతి కొండపైఁ బొడమి
దేవ్యకటాక్షుఁ బ్రసిద్ధికెక్కి [illegible]
[illegible]
[illegible]
మొరలిడు దేశమాతయును
[illegible]
[illegible] భక్తితోఁ గృతి
సొంపుగ వందన పూర్వకంబుగన్

PREFACE

Dear Brethren!

It has long been my strong desire to become an auther But how to reap the fruit of such a desire with a limitted knowledge of the vast Telugu literature! While I was struggling with that problem, my friend Sreeman G V Raghavachary encouraged me to write a drama, deploring the present state of India Then I retrospected and found it a fact that India enjoyed eminent prosperity as long as it is truely religious. So I endeavoured to express my feelings in the form of this book and by God's grace I was able to complete it

My grateful thanks are due to my friend Sreeman G. V. Raghavachary who has kindly taken the trouble of writing the "Nandi Prasthavana" and of publishing the first production of my ambitious labour.

I request the public to excuse me for the mistakes occurred and leave the rest to the learned readers for their kind judgement.

Ramachadrapuram
15th, Feb 1927

Garimella Subrahmanya Sarma
Secretary
Vanee Niketanam

ఇందు వచ్చు పాత్రలు

విశ్వంభరుఁడు — భారతదేశపు రాజు

డాక్టరు భిషగ్వరమూర్తి — రాజకుటుంబవైద్యుఁడు (మందులవాఁడు)

ప్రభాకరశాస్త్రి — రాజపురోహితుఁడు (పిచ్చిశాస్త్రులు)

ప్రతాపసింగు — కువలయమాలసోదరుఁడు (రాజవేషధారి)

కలి — కలిపురుషుఁడు (కథానాయకుఁడు)

కాలాచారి — (మాయవిశ్వంభరుడు) }
విగతాచారి — }
మాయావి — } కలిమంత్రివర్గము
విషాసుఁడు — }

సదాశివచక్రవర్తి —

కాముకయ్యరు }
లోభస్వామి } న్యాయవాదులు

భిల్లులు — (ఇద్దఱు)

చలాకీసాహేబు — పరిచారకుఁడు.

స్త్రీలు

కువలయమాల — భిషగ్వరునియింటనుండు రాజకన్య

బాపనమ్మ — బ్రాహ్మణవితంతువు

సందర్భముగ మఱికొందఱు ప్రవేశింతురు.




హెచ్చరిక

ఈనాటకమును ప్రదర్శింపఁగోరువారు లిఖితపూర్వకమయిన నాయనుమతిని బడయనిదే ప్రదర్శింపఁగూడదు.

రామచంద్రపురము }
20—1—1927 } ఇట్లు
కరిమెళ్ల సుబ్రహ్మణ్యశర్మ





(నాంది ప్రస్తావన)

శా. పూర్వాచారవిదూరమై భయదమై పుణ్యాంగనాశూన్యమై
గర్వాంధావృతమై విచారమయమై కామాగ్నిసంతప్తమై
యుర్వీచక్రము పాపవారిధిపు డుద్బోధించు సన్మూర్తియా
సర్వేశుండు శుభంబులీవుత దయాసాదృశ్యమేపారగన్

సూత్ర—(నాంద్యంతమునఁ బ్రవేశించి) ఏఁడీ! ఇంతలో నెచ్చట మాయమైనాఁడో! పిలిచిచూచెదను బావా! బావా! పార్షదా!

పా—(ప్రవేశించి) ఏమోయి! వెనుక నేవచ్చుచున్న నన్నంతబిగ్గరగాఁ బిలిచి శ్రమఁబడుచున్నావు?

సూ—నాశ్రమకేమిలే. నేఁడు మనము చేయవలసిన పనియేమి? నీమాంద్యమేమి?

పా—ఆసూత్రము గ్రహింపగలిగినచో చీవాట్లుపడుట యేల తటస్థించును. అవనియేదియో నీవే చెప్పుము!

సూ—నేఁడొక క్రొత్తనాటకముఁ బ్రదర్శింపవలసినదని సభికుల కభిలాషగానున్నది. కావున స్వకపోలకల్పితంబును ప్రపంచవ్యవహారరూపకంబును, ప్రకృతిప్రతిఫలితంబును నయిన "ఘోరకలి" యనునాటకమును బ్రదర్శింపఁజేయుసంచితిని. దానికై నిన్నుఁ దీసికొనివచ్చితిని.

పా—(ఆశ్చర్యమునవివ్వి) ఆఁ! నాటకనామము మాత్రము ఘోరకలిగానేయున్నది. కథాసందర్భము సూక్ష్మీకరించిచెప్పు.

సూ—భారతదేశమునఁ గలికాలప్రవేశమును, కాలపరిణామంబును, దురాచారప్రచారమును గథారూపకముగ వ్రాయఁబడినవి.

మిగిలినది ప్రదర్శించునపుడు గ్రహింపవలెనే కాని నేను చెప్పిన నీతల కెక్కుట దుస్తరము.

పా—నీబోటివారు చెప్పిన తెలియుటకష్టమే. కాని కవియెవరు?

సూ—కవిపేరు ప్రధానమా? గ్రంథసారము ప్రధానమా? కవికి తోచినట్లు ప్రపంచవ్యవహారమును నాటకరూపమున భారతదేశీయులకు వినబడునట్లాలాపించినాఁడు.

పా—కవిపేరు చెప్పకపోతే పోనిమ్ము. కాని యిటువంటి యాలాపముల వినుపించుకొనువారెవ రిప్పుడు?


సూ—ఓరి వెఱ్ఱినాఁడా! మనమిద్దరము వినిపించుకొనకపోయిన కవి కేమి నష్టము? ఎట్లయినఁ గడుపులోఁగల యూహల నాలాపించియో, విలాపించియో, ప్రలాపించియో ప్రజలకుఁ దెలియఁజేయుట కవి ధర్మమైయున్నది. కావునఁ దనకుఁగల యభిప్రాయములను ప్రకృతిని వ్యక్తీకరించి వెడలఁగక్కినాఁడు. దేశభాషాభిమానులా యాలాపము నాలించెదరు. కావుననే గ్రంథకర్తకీనాటక రచన ప్రథమప్రయత్నమైనను దానినే ప్రదర్శింపఁజేయ నెంచితిని.

పా—నీతో వాగ్వాద మొనరించుటకు నాకు పాండిత్యము చాలదు. నేఁబోయి వేషముల సిద్ధముగావింతును. (అని పోఁబోవును)


సూ—(వెనుకకుఁబిలిచి) బావా! ఋతువునుగూర్చి గానముఁ జేయకుండఁ బోవుచుంటివేల?

పా—ఋతువునుగూర్చి గానముఁ జేయుటకు నే నటనిగాను. అదియుఁగాక సకలజనమానసోల్లాసకరంబగు శిశిరమునుగూర్చి యనేక కవులు వర్ణించి గానముఁ జేసియున్నారు. అట్టి ఋతువునకు నీ నా వర్ణనము లనవసరములు. కనుక కాలయాపనచే సదస్యుల నిరుత్సాహులఁ జేయకుము. (పరికించి) అదిగో! మనప్రస్తావన వినియే కాబోలు రోషారుణితలోచనుండై ఘోరకలి ప్రవేశించుచున్నాఁడు. (నిష్క్రమింతురు)





ఘోరకలి



ప్రథమాంకము—రంగము 1



వనదుర్గప్రాంగణమండపము—కలిసభ

[ప్రవేశము—కలి, మాయావి, విషాదుఁడు, వికటాచారి]

కలి—మాయావి ప్రముఖ మంత్ర్యాది సానుచరులారా! మీయందఱితోడ్పాటువలన నీప్రాంతమున రాజ్యస్థాపన మొనరించి జయప్రదముగ భారతదేశాక్రమణఁ జేయుచున్నాను. ఈయుద్యమమే కొనసాగినచో మనకీర్తి ప్రతాపములు దిగంతవిశ్రాంతములై యెచ్చటఁ జూచినను నానామసంకీర్తనమే వినఁబడుచుండునుగదా!

మాయావి—చిత్తము. ఆవిషయము నిస్సందేహమే కాని మనము గొంతకాలము వేచియుండవలయునని నాయభిప్రాయము.

కలి—సచివా! అట్లేయగుఁగాక! వేగిరపాటు ధీమంతుల కనుచితమని నేనెఱుంగనా? అదియటులుంచి మనరాజ్యపాలనమున దేశకాలపరిస్థితు లెట్లున్నవో యించుక వినుపింపుము.

మాయావి—కలిప్రభో! మీ రాజ్యపరిపాలనా మహాత్మ్యమేమని చెప్పుదును?

సీ. వర్ణాశ్రమాచార వాంఛ లేలేవాయె జాతిభేదముజాడ సన్నమాయె
సస్యానుకూల వర్షంబులు గరవాయె దారిద్ర్యబాధలు దట్టమాయె
ఘోరాఘభూయిష్ఠగోహింస మెండాయెపావకార్యేచ్ఛలు ప్రబలమాయె
ధర్మదేవత ఘోర తాపసియైపోయె నల్పాయువన్నిటవ్యాప్తమాయె

గీ. మంచిచెడ్డలు రెండును మాసిపోయె
విత్తమే దైవమనుచు భావింపఁబడియె
కలిమహారాజ! మీ రాజ్య కాలమహిమ
వర్ణనాతీతమైమించి వాసిఁగాంచె

కలి—సెబాష్! బాగుగా నుడివితివి. మంత్రులనిన నీవలెనే వార లుండవలెనే గాని, స్వార్థపరులై ప్రభువులకరి ముఖస్తవములఁ జేయు నీచులుండినను జీవన్మృతులలో నాటియే. నా ప్రభుత్వము నీవు చెప్పిన రీతిని మించియేయుండు నని నాకుఁగూడ నమ్మకము గలదు. ఏలననఁ? మీవంటి మంత్రిప్రముఖులతో యోచించి పాలించు నా పాలనమందు వేళ మన్యథా నుండుటకుఁ గారణ మగుపడదు. దేశాక్రమణ బూర్తి యైనపిమ్మట దేశస్థితి యింకను బాగుపడును గావున్న. మాయాంగీ! యీ భారతదేశమున నీయభివృద్ధి యెటులనున్నది?

మా—స్వామీ! భవదీయ కరుణాకటాక్షమువలన లోక మంతయు నామాయలో నిమిడ్చికొని, నిరంకుశముగా విహరింపుచుంటిని. లోకమున భార్యను భర్త వంచింపఁజూచును. భర్తను భార్య మోసము చేసితీరును. సుతుఁడు తల్లిదండ్రుల కనుగప్పఁ బ్రయత్నించును. అత్తమామల నిరసించి కోడలు చెలరేగ గమకించును. కలిప్రభో! పరస్పర రక్తసంబంధముగల యొక్క కుటుంబములో వారే యొకరి నొకరు మాయఁజేయ నూహించు కాలమున నితరులఁగూర్చి వచింపనక్కఱ లేదు. అయిన నాకు దెలిసినది నుడివెద నాలకింపుఁడు.

సీ. పరిశుద్ధమగు నోట భాషించునదిమాయ
ఆత్మలో నూహించునద్దిమాయ
కపటమాలోచించి కావించునదిమాయ
కావించి చెప్పెడుగాథమాయ

శాంభికోద్యోగుల తమవెల్ల పెనగాయ
న్యాయవాదులు చెప్పనద్దిగాయ
పరిపాలకవ్రాత పాలనంబునమాయ
పశులవన్నెవారి బ్రతుకుమాయ
గీ. అదియు నిది యననేల నీ యునికిగాన
మాయచే జేయఁబడెనవు మాటవినరె!
కలిమహారాజ! మీమహాకరుణకతన
సర్వస్వాతంత్ర్యములతోడ సంచరింతు

కలి—ఆహా! ఏమి నీయుప్రవర్తిగాన నిరంకుశ స్వేచ్ఛాసంచారము! మిముఁబోలి మంత్రివర్గముఁ గలుగుటంగదా నాప్రభుత్వమునకు వన్నెగలిగినది. ఇఁక నునవిషాదుని విజృంభణ మెట్టులున్నదో?

విషాదుఁడు—దేవా! మీయానతి ననుసరించి లోకమునఁ బ్రవేశించి, యింతవరకు నెల్లచోఁ గౌరవింపఁబడుచుంటిని. ఇఁక నాకీన మెట్టులన. వస్త్రమాముల నూరడి కోర్వలేక నిరంతరము తపియించు నిల్లాలి నోదార్పలేక మతిచెడి తిరుగాడు విప్రసూజకుల హృదయపల్లవములు నాకాహారపదార్థములు. ఆంగ్లేయభాషాభ్యాసన మొనరించి పట్టభద్రులై నిరుద్యోగమునఁ దుదకు మతిభ్రంశమునొందు మందభాగ్యుల హృదయసీమ నాకివాసస్థానము. సకలమానవ మానసోద్యానము నాస్వైరసంచారభూమి. ఇంక నామహాత్మ్యంబు:—

సీ. పతిమాటజవదాటునతినడంపగలేక దాసుఁడై చరియించుధవుఁడెరుంగు
తగనివృత్తులబూని ధనమెల్లఁగోల్పోయినన్యాసిమైనట్టి జడుఁడెరుంగు
బాల్యాంతమునఁదనభర్తప్రాణముపోవ విలవిలవాపోవువిధవెరుంగు
ఘనదరిద్రుంబాటుఁ దనయాలుబిడ్డలఁ బెంచఁజాలని నిరుపేదెరుంగు
గీ. కారుపీరననేల నీ వసుధలోన
నన్నెరుంగనిజీవంబు నరయఁగలరె

కలిమహారాజా! నీమహాకరుణకతన
సర్వస్వాతంత్ర్యప్రవృత్తితో సంచరింతు

కలి — భళి! ఒకనినిమించి యొకరు మిన్నరీతుగా ప్రతిభావిశేషం బున దేశోద్ధారణ మొనరింపుచున్నారే! విగతాచారీ నీవుగూడఁ దవప్రతా పము వినిపించి శ్రవణానంద మొనరింపుమా!

విగ — కలిరాజా! లోకమున నాప్రతాప మద్వితీయమై రాణి ల్లుచున్నది. చాతుర్వర్ణ్యంబుల సంక్షోభముఁ బుట్టించి, యొకజాతిపై నొకజాతికి వైషమ్యము గలుగునట్లు గావించితిని. తొలుతటి బ్రాహ్మణ గౌరవాధిక్యములను గోతఁ బాఁతవేయించితిని. నిరుపమాన క్షాత్రసంశో భిత క్షత్రియవంశంబుల నాశనముఁ గావించితిని. దైవ బ్రాహ్మణభక్తి పూరితులగు వైశ్యులకు ధనమదాంధత్వముఁ బ్రసాదించితిని. పరోప కారసేవాపరాయణులగు శూద్రుల కనివారణగర్వాయుధంబు నొసఁగి భావిదేశౌన్నత్యధ్వంసముం జేయింపుచుంటిని. స్వమతాచార విస్మృ తులఁ గావించి, దురాచారావలంబకులఁ జేసితిని. అఖిలదేశీయులచే నాదరింపఁబడి దైవమువలెఁ బూజింపఁబడుచుంటినని మనవిజేసికొనుట కెంతయు సంతోషింపుచుంటిని.

కలి — వహ్వా! ఇఁక పైనఁగదా మన కార్యసాధన ప్రతిభాప్రయో గము. మీరలందఱు స్వకీయ నిజరాజ కార్యనిర్వాహణ ధురంధరులై యుండుట నాకుం గడు ముదావహమయ్యెడి. విగతాచారివర్యా! కాలా చారి వర్తమాన మింతవర కేమియుఁ దెలియమిచే సందేహంబు తోఁచె డిని. కావున నీవేగి (లేఖనిచ్చుచు) యీలేఖ నిచ్చి యచ్చటి వృత్తాంతమారసి శీఘ్రముగ రమ్ము.

విగ — మహాప్రసాదము. (లేఖఁబుచ్చుకొని నిష్క్రమించును)

కలి — విషాదా! పంజరములోని చిలుక భద్రముగానున్నదా?

విషా—దేవా! సంతత రామనామధ్యాన పరాయణతగలదై, యల్పాహారఖాదియై నీరమ్ముం గ్రోలుచు నిప్పటివరకు సుఖముగ నేయున్నది.

కలి—మనయుపదేశము లేమైన తలకెక్కుచుండెనా?

మాయా—నాయుపదేశము లన్నియు వ్యర్థము లగుచున్నవి. తొలుతటివలెనే భీష్మించియున్నాఁడు.

కలి—మాయావీ! మనమింక నేమిసేయవలసియున్నది?

మా—ఏవిఘ్నమైనం గార్యసాధన మొనరింపవలయునే గాని వేగిరంబడరాదు. క్షుత్పిపాసలచేఁ బీడితుండైనంగాని మనుజుఁడు లొంగుబాటునకు రాఁడు. ఇఁకపై నొంటిపూటయే యతని కాహార మిడవలయును. అప్పుడుకూడ నాత్మాపకారమే యున్నయెడల నాహార మిడుట మాని ఫలాదు లొసగవలెను. అదికూడ వ్యర్థమైనచో నిరాహారునిగఁ జేసినఁ దప్పక మనము కృతకృత్యుల మగుదుమని నానమ్మకము. ఏమన

క. ద్వాదశవర్షము లావం బీడింగల జీవకోటి నేచఁగ నావృ
ష్ట్యాబాధం సహింపక తినఁడే గాధేయుఁడు శునకమాంస ఖండము బ్రీతిన్

అటువంటి మహాతపశ్శాలియే యాఁకటిబాధకు లొంగిపోయి నప్పు డీక వీరలేపాటివారు? కావున రేపటినుండియే దీని నాచరణలోఁ బెట్టింపుఁడు

కలి—ఈయుక్తి మిక్కిలిచక్కగానున్నది. విషాదా! మాయావి చెప్పినట్లు రేపటినుండియే యాచరించుము. ఈలోపున నొకసారి నేను స్వయముగావచ్చి మాట్లాడిచూచెదను. అప్పటి పరిస్థితులంబట్టి కర్తవ్యమాలోచింతము. వేళమీరినటులున్నది. నేటికింక సభఁ జాలింతము.

(అందఱు నిష్క్రమింతురు)



రంగము—2

[విశ్వంభరుని సభాభవనము—విశ్వంభరుని వేషమున కాలాచార్యప్రవేశము]

కాలా—

చ. ఎంతవకన్న మార్గముల నేలితొ నెవ్వన; నివ్వసుంధరా
యువతిని; వారిలోన నెవకుంచెదినేటికి; నేమిశాశ్వతం
బవని; కలిప్రభోధనంబునై యిటుచేసిననన్ను ఘోరదు
ర్భవ రుజపాశబంధమున బద్ధునిగా నొనరించితే! హరీ!

అహా! దైవమా! నీచేత లవమానములు. అయిదారు సంవత్సరముల క్రిందట నలుగురి స్నేహితులతో వివిధదేశ సందర్శనోత్సాహంబున బయలుదేరిపోయిన విశ్వంభరుని రాజ్యమును మాయావేషధారి నగు నాచే నాక్రమింపఁజేసితివి? ఈరాజ్యప్రాప్తికై యెన్ని యనృతములాడించి పడరానియిడుముల ననుభవింపఁజేసితివి. (విదారించి) ఛీ! దైవమును దూరనేల! ఇదంతయు నేనే బుద్ధిపూర్వకముగఁ జేసితిని. విశ్వంభరునితోఁ జెలిమిసేసి యతనియనుగ్రహము వడసి దేశాటనమున కతనిని బొంబడించితిని. అచిరకాలంబున నతని రహస్యములన్నిటిఁ దెలిసికొని తుదకా ఘోరారణ్యమధ్యంబున నతనిని బహిష్కరించి, మాయరూపంబు దాల్చి యతని రాజ్యాపహరణమునకుఁ బడరానియిడుమలంబడి యాతడరావన్న యబద్ధములాడి నేనే విశ్వంభరుఁడనని యాధిసేయుట కనేక నిర్ధారణవాక్యములఁ బ్రమాణము గావించితిని. ఎట్టకేలకుఁ దద్రాజ్యాధిపత్యము వహించితిని. (ఆలోచించి) ఇందు నాదోషమావంతయు లేదు. ఈ మాయాకల్పనామహాకృత్యంబునకు బీజంబా ఘోరకలి ప్రబోధయేగదా! పారతంత్ర్యమున నుండుటచే నిటులాచరించితిని. కావున నిట్టి ఘోరకార్యగతంబగు దోషంబు దానినే చెందుగావుత! దైవమా! నిరాపేక్షిత పరసాహాయ్యుఁడ నగు

నేనే యిట్టి దారుణకృత్యమున కొడఁబడినపుడు దరిద్రులఁగూర్చి వేరె వచింపనేల? పొట్టకూటికై లోకు లెట్టి కార్యములకైనఁ బాల్పడుచుం డిరి గదా!

సీ. గతిమాలి మతిమాలి గడుసోలి పొట్టకై
 ప్రాణదాస్యంబుఁ గైకొనినవారు
మనసారఁ దన వారమును లేక విధి లేక
 తిండికై యింటింటఁ దిరుగువారు
నిమురించు తెఱఁబొంచి యొక మెచ్చి గమకించి
 చలఁగి చోరత్వంబుఁ జేయువారు
అభిమానమును మాని యుపవాసనైనను
 వంచించి ధనము రాఁబట్టువారు
గీ. పాపములఁ జేయ మది భయపడనివారు
 పెడఁగుణంబులను బెంపొంద జేయువారు
 మాన మభిమానమును నవి మఱచినారు
 బహుళముగ నెందఱో! జగతిలోఁ బ్రబలినారు.

అయ్యో! నేనెంత మందబుద్ధిని. లోకమేమయిన నాకేమి? నా చేఁజిక్కిన యీ రాజ్యమును నాయిచ్ఛవచ్చిన ట్లనుభవించెదను. పూర్వ పరిచారకులఁ దొలఁగించితిని. నవీనసేవకుల నియమించితిని. వీరు నాకను సన్నల మెలఁగుచు నాయుద్యమములఁ దోడ్పడుచున్నారు. (స్మృతి వచ్చినయట్లు జేబులోని లేఖఁదీసి చదువును)

“విశ్వంభరున కభివాదములు—

మిత్రమా! దేశాటనమునుండి నీవు మగిడివచ్చినదాది నిన్ను గలిసికొని యొక రహస్యవిషయమై ముచ్చటింపనెంచితిని. నాపనుల తొందరచేఁ గాలయాపన మైనది. రేపు నిన్ను గలిసికొనుటకై రానెంచితిని. కావున నీవు మందిరముననే యుందువని నమ్మెదను. ఇల్లు,

డాక్టరు. భిషగ్వరమూర్తి ఈ భిషగ్వరమూర్తియెవరు? ఇతనికి నాతో బరిచయమెక్కడ? ఆ:— తెలిసినది. నిర్బంధమని స్త్రీహితార్థ ముండ నోపు. అతఁడేవిషయమును చ్చటించుచో తనయుక్తముగ నేనుగూడఁ బ్రవర్తింతును అతనిచెలిమి నేనేల త్రోసివేయుదును? అతఁడువచ్చువర కు విశ్రాంతిమందిరమునఁ గొంతవడివిశ్రమించెదను. ఎవరురా! అక్కడ?

[చలాకీసాహేబు ప్రవేశించును]

చలా—(అనుపత్తి) కైకూబులా తేయహా సాబ్!

కాలా—ఏమిరా నీబడ్డికము?

చలా—(భయముతో) లేదూసాబూ! ఎందూకూ పిల్సింది అంత తొందరా అని

కాలా—సరియే! నాకొరకెవరేని వచ్చినచో విశ్రాంతిమందిరమునకు వర్తమానమంపుము. (నిష్క్రమించును)

చలా—అరే! క్యాబోల్నాభాయీ! యాక్టూసూ స్టేషన్వాసం బొంబీవది లేస్తాదిభాయి. ఈమూవచ్చ రెంక మీద పక్వవాసంగ సే. ఇప్పటీకీ— మూడుపదుల్ నక్సాకి స్ప్రింగ్ బ్యాక్ జాకీ— హాయాకసే. (కలవరించి) మైజనా నాబిడ్డ లీక్ షుఖాహూం సేకే— యాక్టూమాక్టే క్యా దమాక్ హై. ఇధర్ బైఠుం. (కూర్చునిజోగుచుపరుండిన ప్రదర్శించును)

[డాక్టరు, భిషగ్వరమూర్తి ప్రవేశించును]

Oh! yes! Time is marvellous As one of the English authers says; "This is the best of times; and this is the worst of times. This is the age of wisdom; and this is the age of foolishness This is the epoch of belief; and this is the epoch of incredulity. This is the season of light; and this is the season of darkness This is the spring of hope; and this is the winter of despair. We have everything before us; and we have nothing before us. We are all going direet to Heaven; and we are all going direct the other way" Yes. time is marvellous and works dexterously. ...! I am really beating about the bush. What for this auration! I shall look to my business soon. సేవకా! సేవకా!

చలా—(ఒడలువిరుచుకొనుచు) కోఁ రే భాయీ హూ?

డా—నన్ను భిషగ్వరమూర్తి యందురు.

చలా—(ఉలికిపడి లేచి) క్యా! డాక్టర్ సాబ్ ఆయా క్యా! క్యా మారాజ్ కైసా హై?

డా—మా ప్రభువు—విశ్వంభరుఁ డెచ్చటనున్నాఁడు?

చలా—ఖుద్ హై ఆలోచనా చేసికర్కే సోకే పోయింది. బైఠో డాక్టర్ సాబ్ మై బులాతుం.

[డాక్టరు కుర్చీలోఁ గూర్చుండును. నవ్వుకొనుచు కాలాచార్యుఁడు ప్రవేశించును]

డా—(లేచి కాలాచార్యహస్తచాలనముఁ గావించి) మిత్రమా! నీపునర్దర్శనమున నెంతయుఁ గుతూహలముగానున్నది. దేశవిశేషంబు లేమి.

కాలా—భిషగ్వరా! విశేషంబు లేమియు లేవు. దేశాటనంబు వలనఁ గష్టసుఖములు నాటుటయేగాక లోకజ్ఞానోదయముగూడ నగును. కాని యీశ్వరానుగ్రహమువలనఁ గష్టమేమియు లేకుండ సుఖముగా నింటికిఁ జేరితిని. అది యటులుండనిమ్ము—నీవేదియో రహస్యవిషయమై ముచ్చటింతునని వ్రాసితివే? అదేదియో విన నాడెంద మాత్రముఁ జెందుచున్నది.

డా—అదియొక మహద్విషయము. నీవలనఁ గావలసియున్నది. సావధానముగ విని దానిని, నిర్వహించితివేని నేనెంతయుఁ గృతజ్ఞుఁడనై యుండును.

కాలా—(తనలో) ఇప్పుడేమని ప్రత్యుత్తరమిత్తును? నను కూలముగఁ బ్రవర్తింపనిచో నాగుట్టుబయల్పడును. (ప్రకాశముగ) భిషగ్వరా! నీమనోరథమీడేర్పుటకన్న నాకేమిగావలెను? కావున సంశయింపక యావిషయమేదో తెలియఁజేయుము.

డా—అట్లైన వినుము. నా చెంతఁ గువలయమాలయను కన్యకగలదని నీ వెఱిఁగియేయున్నావుగదా!

కాలా—(తెల్లబోయి తలవాల్చుచు) అగునగును. ఆమె కేమి?

డా—ఇప్పుడామె సంపూర్ణయౌవనయగుటచే వివాహముఁ జేయఁదలంచి ప్రయత్నించుచుఁ, అసలామె తా నభిప్రాయముఁ గూడఁ దెలిసికొనుట యుచితమని తలంచి యామె నిట్లు ప్రశ్నించితిని. "కువలయా! నీవు యౌవనవతివైతివి ఇఁక నా యింటనుంట లోక సమ్మతముగాదు. నన్ను జనకునిఁగ భావించి నీమనోరథముఁ జెప్పినచో నిన్నొకయింటిదానిగఁ జేయఁగలఁడను."

కాలా—అందులకామె యేమని ప్రత్యుత్తరమిచ్చెనో?

డా—ఆమెగద్గదస్వరమున "ఆర్యా! మీరుగాక లోకమున నే నింతదాననైతిని. మీయాజ్ఞ నేదవదాటుదానను గాను. అయిన నన్నొక పెద్దగఁ జేసి మీరడిగితిరి. కావున నామనసు విశ్వంభరునియందు లగ్నమయినది. ఆయనలభించినచో వివాహమాడెదను. లేనిచో బ్రహ్మచర్యమూనుటే నాయభిమతము." అని నిపుణరాగముతో నిరీక్షింపుచు నింతవరకిట్లే యవివాహితగానున్నది.

కాలా—(చిరునగవుతో) నిష్కళంకహృదయురాలు కాగ మట్లుండునుగాఁబోలును! ఆమె యట్లు నిశ్చితాభిప్రాయ యగుటకుఁ గారణమేమైయుండును?

డా—కారణమేమున్నది. నీవు నాగృహమున కేగుదెంచినపుడెల్ల నాసుదతి నీరూపలావణ్యాతిశయ సద్గుణైశ్వర్యములఁ గాంచి కామించియుండనోపు. లేదా నిశ్చేష్టరసపూరితాపాంగవీక్షణములామె చిత్తము నాకర్షించియుండనోపు. నిజకారణము భగవంతునకుఁ దెలియవలెనే కాని మానవమాత్రుఁడనైన నేఁ దెలియఁగలనా?

కాలా—(ఆశ్చర్యమున తనలో) ఓహో! ఇప్పటికిఁ దెలిసినది. భిషగ్వరుఁడు విశ్వంభరుని కుటుంబవైద్యుఁడు. దాన నతఁడితని గృహమునకుఁ బోయినపుడెల్ల నాతస్వ విశ్వంభరునిఁజూచి మోహించి

యుండును. అందుచేతనే నాకుమా (జేయుంచినటువంటి [illegible], [illegible] పతియున నతని యుండి లగ్నముగా జేసి, నాకొకటయా [illegible], [illegible] వివాహానూతనదలం [illegible]. [illegible] [illegible] యేలపోంగొట్టుకొనవలెను? (ప్రకాశముగ) వయస్యా! నీవంశేకనష్ట ముగునది. ఐశ్వర్యసంపన్నుండ వగు నన్ను మను వివాహానంతరమున టకు నీవు నాశయింపుచున్నట్టు దోచుచున్నది.

డా—అదియేనాసందేహము. రాజ్యానివలెనే. సౌందర్యవంతుం డవు. వద్దుసమస్వభావుండవు నగు నిన్ను [illegible] యెట్లు వివా హానారము నీ కీనుదునా యని సందేహింపుచుంటిని.

కాలా—భిషగ్వరా! ప్రసిద్ధములు సర్వలోకసమ్మానార్హములు అప ద్బాంధవ నామనార్హములు [illegible] కీర్తులు. [illegible] [illegible] దోచినను మాకిదె గణింపబడుము. ఎట్లనన:—

సీ. ఆర్తావనమువిన్న యుపకారచను దెంచి
సాహాయ్యముఁ గనుఁడు సానుభూతి
పలురోగములఁ బాపి భాసురారోగ్యంబు
దానంబుఁ జేసెడి ధన్యబుద్ధి
విధివశంబునన్నైన విసువనునది లేక
శాంతిఁ బూను నొప్పు సాహసంబు
అకులస్వాంతులై యడలుచుండిన వేళ
తెలివిఁ దప్పనియట్టి నేర్పరితయును

గీ. మీదుపుణ్యవశంబున మీకుఁ గల్గు
కాని భువిలోన సామాన్యమానవులకుఁ
గల్గునే పూర్వకృతకర్మ కలిమి లేక
వనగుణాన్విత మానిత వైద్యచంద్ర.

కావున నీమాటఁ ద్రోసివేయఁజాలను. బాల్యమునుండియు నీ చెంతఁ జేరి, కంకాళీ మోహలావణ్యవతియగు కువలయమును గూర్చి నాకు మాత్రయుఁ గూడ సందేహము లేదని త్రికరణశుద్ధిగాఁ జెప్పుచున్నాను.

డా—మిత్రరత్నమా! నీయౌదార్యమెంతయు శ్లాఘనీయము. మీపురోహితులకు ప్రశ్నికరశాస్త్రిగారిచే నొక శుభముహూర్త మేర్పాటు చేయించి పిలువనంపెదను గాక. చాలకడవాలపించితి నిఁక నాకు సెలవిమ్ము (కాలాచారియొక్క హస్తచాలన మొనరించి నిష్క్రమించును.)

కాలా—ఇప్పటికీ గ్రంథము గడిచినది. త్వరలో వివాహము గూడ జరిగినచో నిశ్చింతగ నుండును. (ఆలోచించి) లోకు లసూయకులు. నాపయి ఘనగర్వంబుఁ దన్ను విశ్వాంధమనఁదగు నీమాయమ్మనాఁడు కల్పిత నాటక సూత్రధారుని యెరుంగరు. (తలపంకించి) కానుస్సుడ కాకిమానవను. నాటకప్రదర్శన మారంభించినపిమ్మట భయపడిన నేమగును? ఎట్లో రహస్యము బయల్పడకుండ నాటకము బూర్తి చేయవలెను. ఆహా! దైవసంఘటన మతివిచిత్రము! పారతంత్ర్యమునఁ బలుబాములఁబడు కాలాచారికి రాజ్యప్రాప్తియు, సుందర వధూలాభమునా! (నిష్క్రమించును)



రంగము—3

[డాక్టరు భిషగ్వరుని హాస్పిటల్ —ప్రథమరోగి ప్రవేశము]

ప్రథ—పాట......(ఏమిజన్మము ఏమిజీవనము వలె)

ఏమిలోకము ఏమిబ్రతుకండీ । కడు హేయమగునిది । ఏ॥

భూతలంబునఁ బుట్టుటాదిగ । వాతపైత్యకఫాములను పె

ద్ద్యాతములు పట్టుకొని మనుజుల । వాతవేసి క్రుంగుచుండిన

పాతకంబులఁ జేయుచుండగా । సుజ్ఞానులై
నీతిని గురువుల నాదరించరుగా । ప్రాజ్ఞులమంచు
ప్రీతిగా యుక్తి మానక మిడివడగా
ఖ్యాతిఁ గాంచిన శత్రువులా । నీతులైరా ... క్షాముల
చేత భ్రమపడి మత్తులై చెడి । ఘాతకులకు దూరమగుదురూ ॥ ఏమి॥

లోకంలో యెంత హీనంగా బ్రతుకుతున్నా ఎవ్వరూ మారటంలేదు. కాని నేను మాత్రం ఇన్నాళ్లు గూడా జ్ఞానాన్ని తెలుసుకోలేక చచ్చాను. ఆ సత్యంతో అప్రమత్తంగా బ్రతుకుదా — యీ మనుషుల భావము ధర్మమార్గము ఇప్పటికైనా కలిగిందనుకున్నా కాని — ఎవరికైనా బ్రతుకంటే ఆశా వ్యామోహమంటే భయమే కదా! (నలుదిశలు చూచి) ఇక్కడుండకూడ రాలేదు కాబోలును. బతికినన్నాళ్ళూ పాట్లు తప్పవు గదా. (బల్లపై కూర్చుండును.

[ద్వితీయుడు యౌషధపు పాటను పాడుచు ప్రవేశించును]

ఆనందభైరవి — ఆదితాళము

పురాకృతం బిలువదెడగానో । మురారి ... నా॥ పు॥
కిందకావరము కలుగక । ... నా
మండిపడిన ... చేసి యూ । ... బల్ల నా॥ పు॥

అమ్మా — యిప్పటికీ గండం గడిస్తే యిక నా దేహమూ ... బుద్ధి తక్కువ పని చెయ్యను. (బల్లమీద కూర్చుని చూచి) ఇదేమి! ఇక్కడే యున్నారు. ఇంత సేపు ఏమి చేస్తున్నారు? పశ్చాత్తాపమే ప్రాయశ్చిత్తమన్నారు. కనుక సరదమే వస్తాను.

ప్రథ — ఏమోయి యిలా వచ్చావు?

ద్వితీ — కొంచెము సుస్తీగా యుండి ఔషధము కోసము వచ్చాను

ప్రథ — ఏమిటా జబ్బు?

ద్వితీ—నవ్యాగమం ఏముందీ నాచేత పలికించాలని గాని. "గ" కారం ప్రయోగమే.

ప్రథ—అబ్బా. దానిభావ మద్వితీయమని చెప్పవకే?

ద్వితీ—ఓరి ఘాందవుడా? అందుకే దాన్ని "హింసాత్మకదినిసీ జెల్" అన్నారు.

ప్రథ—అలాగా? అదెక్కడ సంప్రాప్తమయినది?

ద్వితీ—నవ్యాగమమటే యీ యూరందరినీ అల్లల్లాడించేస్తోంది మహా ప్యాసిలాగ. వినువారి నే చెప్తాను.

సీ. మొక్కపడినవారి మూతిపిండి చేయును తన్న మూర్ఖుని మ్యాతలిపుకొనును
ఆశతో వేసిన పాటపోయినవంత కోపాగ్ని బెంచును కొమ్ములాంగి
అమ్మ పుట్టించిన నాతవు మహిమలు మరపింపగలదాంబు కల్పించుకొంబుకొం
మూ వినమ్రతాన సుజనులంచదగుపాడు మానవాంబు నడుముంచు

గీ. ఊసిపోవనివారల నూకట జేసి (ముద్దుబస్త్ర
కాలనుండి మునుకదనకోంపగడదజేయు
ప్రతిభగల్గిన పల్కుకో ప్రౌఢయగుచు
త్స్మాతిలంబున గెల్చు పేగాలపనితో.

ఆవిడే నన్నింతవరకుం జెప్పనది. తెలిసిందా?

ప్రథ—నిన్నిప్పుడు మాత్రం రమ్మెలావదిలిపెట్టిం దావిడ?

ద్వితీ—అబ్బో! అది నన్ను సామాన్యంగా వదిలిందీ.

మ. ధనమా! పోయెను; పూజ్యులౌపితరులా దాక్షిణ్యముంజూపరా
ననమా! వాడె; రుజాదులా! పయిగొనెన్ ఆరోగ్యసంపత్తి నా
మునుముట్టంజెడె; నిద్ర లేదుగద నీ పోరేల నాకింక నో
వనితా. ప్రమొక్కెదనన్నుబ్రోవుమని నేప్రార్థించితిన్ మిత్రమా!

అప్పటికామెకు దయగలిగి పిల్చి పిప్పిజేసి రెండు పెద్ద జేస్తుల మీద కుడేలుగాణ్ణి జేసి వదిలింది. సారహీనుణ్ణయ్యాను కాబట్టి నేను

కూడా వదిలేశాను. ఈడాక్టరుగారిపుణ్యమాయని నారోగముకుదిరిండి.
(పరికించి) అదిగో! డాక్టరుగారు వస్తున్నారు.

[డాక్టరు భిషగ్వరమూర్తి ప్రవేశించి కూర్చుందురు. రోగులు నిలుచుందురు]

డా—ఏమండీ! మీకెలాగున్నది? (ప్రథమునడుగును)

ప్రథ—మీదయవలన సుఖముగానే యున్నదండి.

డా—అంతలో మాగవేమున్నది? పరమేశ్వరానుగ్రహము మీపూర్వజన్మపరిపక్వము. (చీటినిచ్చును. చీటీపుచ్చుకొని ప్రథముండు కంపౌండరుగారి గదిలోనికి పోవును)

డా—మీకేసేమున్నదేమిటి?

ద్వితీ—చాలాసుఖముగానేయున్నది కాని జ్వరమువదల్లేదండి.

డా—ఇంకో నెల్లాళ్ళు ఔషధము పుచ్చుకోండి. పూర్తిగాపోతుంది. కాని— మీరెప్పుడూ ఆవీధికిపోకూడదు.

ద్వితీ—ఏట్టండి బాబూ ప్రమాణకంగా—ఆవీధికి నేనుపోనుసరి గదా వెళ్ళేవాళ్ళని కూడావద్దని బతిమాలాను.

డా—ఏమో మీయిష్టం. (చీటీనిచ్చును. చీటీపుచ్చుకొని ద్వితీయుడు వెళ్లినతరువాత పోవును. మరియొకడు మూగివానిని చెవిటివానిని వెంటబెట్టుకొని ప్రవేశించును)

డా—ఏముకావలె? (వచ్చినవారి నడుగును)

మరి—(మూగివానినిజూపుచు) అయ్యా! ఇతనికి మాటలాడ డానికిరాదండి. (చెవిటివానినిజూపి) ఇతనికసలేమీ వినబడదండి. పుట్టిగొడ్డండి. కావట్టి మేలినోరు రప్పించాలండి. బాబయ్యా! తమపేరు చెప్పుకొని బ్రతుకుతారండి.

డా—అటువంటి రోగాలకి విరుగుడు కనిపెట్టే బుద్ధిమంతులింకా పుట్టలేదయ్యా! ఏమీలాభంలేదు. తీసికొని వెళ్ళు.

(ముగ్గురుపోవుదురు. చలాకీసాహేబు రోజుచు ప్రవేశించును)

డా—ఏమిరా యిది?

చలా—(రోజుచు) మారాజా మీదగ్గరనాస్కీ అనేకూవాస్తే తోడు లేకరావ్ జల్దీ తుంది. నాకీపోయి చడావ్ పట్టేషస్కీ తేలుకర్సింది సాబ్ దేఖో. (తేలుకుట్టినచేతి వ్రేలు చూపును)

డా—(మందువేసి) మీప్రభు విచ్చటికివచ్చునా?

చలా—హాఁ, సాబ్. వల్యాయివ్వండి. మైజాకర్ లేకరాతుం (పోబోయి) యే దేఖో సాబ్ ఆతాహై. (కాలాచారి ప్రవేశించును)

డా—(కుర్చీచూపి) మిత్రమా! కూర్చుండుము. ఏమివిశేషము?

కాలా—అయిదు నిముషములు మాట్లాడుట కవకాశము చిక్కునా?

డా—Oh! Yes! నిస్సందేహముగ మాట్లాడవచ్చును.

కాలా—భిషగ్వరా! నీవుచెప్పినవిషయమై నేను బాగుగనాలోచించితిని. ఇప్పటికే కువలయమాల హృదయము మిగుల వగచియుండ నోపు. ఇఁక నేమాత్రము నాలసింపక నీయిష్టానుసారము ముహూర్త నిశ్చయము చేయించవచ్చును. నాకుఁ గొన్నితొందరపను లుంటచే ముహూర్తనిశ్చయభారము నీయందే పెట్టితిని. కావున శీఘ్రముగఁ గార్యమునకుఁ గడంగుము. ఈవృత్తాంతము చెప్పుటకే నే వచ్చితిని.

డా—మిత్రమా! త్వరలోనే ముహూర్తనిశ్చయము గావించి తెలియఁజేసెదను. నీవుసంసిద్ధుఁడవై యుండుము.

కాలా—మంచిది. నీవు ముహూర్తము స్థిరపరుచుము. సర్వమును క్షణములో సిద్ధముకాఁగలదు. సెలవిఁక నే బోయెద. (లేచిముందు కువసిచితవలో) నేటికి ప్రాణములు సగము కుదుటఁబడినవి. త్వరలో వివాహముగూడ జరిగినచో నిఁక నంత భయముండదు. ఇంతి దనుక తోడ్పడిన దైవ మిప్పుడేల తోడ్పడదు? ముందుపనిఁ జూచెదఁగాక.

(నిష్క్రమించును. వెనుకనే చలాకీసాహేబు పోవును)

డా—నేనిప్పుడే ప్రభాకరశాస్త్రిగారిని దర్శించి వివాహమూ హూర్తముంచుడని చెప్పవచ్చెదను. పిమ్మట వివాహ ప్రయత్నము గావించెదను. కంపౌండర్! వచ్చినవారికి మందులిచ్చి పంపివేయుము. నేనిప్పుడే వచ్చెదను. (నిష్క్రమించును)

కంపౌ—(లోపలినుండియే) యస్ సార్. (రెండు మందుసీసాలతోఁ బ్రవేశించి) ఏమండోయ్! యిలారండీ! మందులుఁదీసికొని వెళ్ళండి ఆఫీసు కట్టివేస్తాను. (మునుపటి యిద్దఱురోగులు ప్రవేశింతురు)

ప్రథ—(సీసానందుకొని) శలవు మహానుభావా! (పోవుచు) దేవునివరమైనా పూజారివరమియ్యడుగదా!

ద్వితీ—(సీసానందుకొని) అయ్యా! ఆజ్ఞయిప్పించండి. యీపాటికైనా యింటికి పోతాను. (పోవును)


ఆ. వె. కండకావరమున గర్వాంధుఁగా రాదు
కాలమొక్కరీతిఁ గడువఁబోదు
పూర్వజన్మకర్మ పోవునేయూరక
కట్టిగుడిపి బాధఁబెట్టుఁగాని. (నిష్క్రమించును)

కంపౌ—డబ్బువదల్లేరుకాని పనిమాత్రం అంచీలమీఁదయిపోవాలి వీరికి. ఈసమయందాటితే వీరు నాచేతిలోపడతారా? ఇప్పుడే యేమైనా వసుకోవాలి. (చేతిగడియారముఁజూచి) అప్పుడే పదకొండుగంటలు దాటింది. ఇంటికిపోవాలీ పాటికి.

(అన్నియుఁ బరీక్షించి వెడలిపోవును. తెరవాలును)

ప్రథమాంకము సంపూర్ణము





ఘోరకలి

(నాటకము)

ద్వితీయాంకము — రంగము 1



కలియుగ ప్రారంభము

[ప్రతాపసింగ్ ప్రవేశము]

ప్రతా.— దైవమా! నీవు పరమాత్ముఁడవు [illegible] లోక
మున సర్వప్రాణులను నీబిడ్డలవలెఁ జూచుచుందువంట [illegible].
నీవు దయామయుండవనియందురే కాని అన్యాయము చేయుండువని [illegible]
చున్నది. ఈవాక్యమందలి యథార్థమును స్పష్టపఱచుటకు నాకు
సాక్షు లనేకు లున్నారు. అందఱివిషయము మేలకేమి? నాచరిత్ర
మును పరిశోధింపుచున్న నీకుఁ దెలియదా? పుట్టినదాది మొదలుకొని
ననే యిడుమలం బడుచుంటిని—బ్రతికియున్నంతకాలము మిక్కిలి గడపవల
యునా! నీకు నేనేమి ద్రోహముఁ జేసితినని నాపైనఁ గక్షవహించితివి?
(చెట్లమీఁదపడి విని నలువైపులఁ జూచి) ఏమీ! యీప్రకృతి నాప్రశ్న
లకుఁ బ్రత్యుత్తరమిచ్చుచున్నట్లు దోచుచున్నది. ఆహా! ప్రకృతిలో
నెంతరహస్యమున్నది! నాపురాకృతము నేననుభవింపవలె నని బోధిం
చుచున్నది—పురాకృతమన నేమి? నేనెవరిని?—సకలచరాచరాత్మక
మయిన యీప్రపంచమునఁగల జీవరాశులన్నిటియందును భగవంతుఁ
డున్నాడని చెప్పినప్పుడు పూర్వజన్మమందు నాలోమాత్రము లేఁడా?
అట్టిచో దైవప్రేరేపణలేక మంచినిగాని చెడ్డనుగాని నేనెటులఁ జేసితిని?-
కాబట్టి పూర్వజన్మకృతకర్మసంతతము దైవమే చేసినాఁడు. అట్లే

ంజాస్వరూపమున ననుభవించుచున్నాఁడనుకొనవలెనా?— అట్లయిన నీపంచభూతాత్మకమైన స్థూలశరీరమేల ధరింపవలెను? క్షుత్పిపాస లేలగును? తాపత్రయములోలుఁ జేలఁ గావలయును? కామ క్రోధ లోభాది యరిషడ్వర్గమున కేల లొంగవలెను?— ఈబాధలన్నియు జీవు నకని గాదా? అట్లయిన జీవపరమాత్మలకు భేదమా? ఇంతలోనే విశి ష్టాద్వైతమతసిద్ధాంతమా? ఛీ! ఛీ! నేనింతవితర్కణఁ జేయఁగడఁ గినచో మతిపోవుచున్నది. నావంటిశుష్కవేదాంతు లావిర్భవించుట చేతనే, పరమపవిత్రమై సార్థకపూరితమైన భారతవర్ష మిట్టులున్నది. జీవుఁడో— దేవుఁడో— మాయామోహావృతమున నాయువున్నంతకాల ము దేహధారణ తప్పదు. మృతినొందినపిమ్మట నేమిజరుగునో చెప్పు టకెవరైనఁ జూచివచ్చినవారున్నారా?— అన్నియు భావించుకొన వలసినదే! ఆభావనాప్రపంచపు గొడవ నాకేల? ఈమర్త్యరాష్ట్ర నవిత్రముంచుటెట్లు? ఎవరినాశ్రయింతును? అన్నవస్త్రములిచ్చి నన్నుఁ బోషించువారీలోకమున నెవ్వరున్నారు? లోకమంతయు స్వార్థస్థముగా నున్నప్పు డేవిద్యచే నుదరపోషణఁ జేసికొందును. ఛీ! ఈలోకమం దేనాఁటియుఁ గూడ నగుపడుటలేదు. దైవమా!

సీ. బ్రాహ్మణవర్చస్సు బ్రహ్మదేవునిఁ జేరె
వేదప్రమాణముల్ వెఱ్ఱులాయె
క్షాత్రంబు శస్త్రనికాయంబుపాలాయె
నీతిశాస్త్రములు మంటఁగలసె
వ్యవసాయవర్తక వ్యాసంగమేపోయె
పాడిపంటలుచాల పలుచనాయె
సర్వేశుపై భక్తి సంపూర్ణతఁ బాందె
నైకమత్యముగాన రాకపోయె

గీ. తెలివిసున్నయ్యె; దాస్యము దీర్ఘమయ్యె
సత్యమునశించె; ప్రజల మానంబుమాసె.

కలితముఖ్యతత్త్వగ్గః సత్కళలుద్రుగ్గ
కూటికింగాదె గొరగాదు ఘోరకలిని.

నా చెంతనున్న గూవేర విహారపూటతోఁ బూర్తియైనది. ఇఁక నేమి సేయవలెను? కందమూలాదులచే క్షున్నివారణఁ జేసికొనుచు మునివృత్తిఁబూని జీవితశేషమును గడపవలయునా? (నలుదెసలఁజూచి) ఆహా! ఈవనమెంతరమణీయముగనున్నది. ఇందలితరువు లొక్కొక్కటొక్కొక్క నీతి నుపదేశించుచున్నట్లగుపడుచున్నవి. ఈపుష్పలత, తాళవృక్షములనలమికొని తనశోభను నలుదెసల వెదజల్లుచు "పరాశ్రయము శాపము అని తలఁపకుము. దానివలనఁ గూడ నభివృద్ధిఁ గాంచువారున్నారు" అని బోధించుచున్నది. అది నాకనుకూలింపదు. పలుబాములంబడి చౌర్యమున ద్రవ్యమార్జించి జీవించుటకన్నరుచిబ్రతు కెంత సౌఖ్యమో-పారతంత్ర్యమున జీవించిన నాజీవితము గూడ నంత సౌఖ్యముగనే యుండును. స్వేచ్ఛందవృత్తి నవలంబించి గంజిఁద్రావి జీవించుటయే శ్రేయస్కరము. కాని:—

చ. పురమిసలభ్యమైపరగు పూరుషజన్మముఁదాల్చి పౌరుషం
బుడిగి చరించుటంటె సిఁకఁ బూనితమా మునివృత్తిఁబూని యో
జడధిశయాన! దేవ! జలజాక్ష యటంచు నుతింతుఁగాని, యీ
లొడితెడుపొట్టకై యధమ లోకపు వృత్తులఁబూన; దైవమా.

యువకుఁడనై నాకే పొట్టఁబోసికొనుట దుర్ఘటముగా నున్న నిప్పుడు—అక్కటా! నాసోదరి—యేదేశమున, నెట్టియిక్కట్టు లనుభవింపుచుండెనో గదా! జీవించియున్నదని మాత్ర మెట్లు చెప్పఁగలను? మృతి నొందెనేమో? "పాపీచిరాయుః" అని యున్నది. కావున నెచ్చటనో జీవించియున్నదనుట నిశ్చయము. ఎట్లయిన దైవమొకవిధముగ మేలే చేసినాఁడు. ఆమె నాదండ లేకపోవుటం జేసియే, జీవముతో నుండఁ గలిగినది. ఇంతకును ధాత వ్రాత యెట్లున్నదో యట్లు కాకమానదు.

ఈఘోరకాంతారమధ్యమున నాతివాపోయిన నేమిప్రయోజనము? అప్పుడే మార్తాండప్రతాప మధికమగుచున్నది. (మనుజసంభాషణ విని) అదిగో! అచ్చటనె మనుజులమాటలజడి వినవచ్చుచున్నది. వారిటు వచ్చిన నీప్రాంతమం దేదేని పల్లెయున్నచో వారినడిగి తెలిసికొనియెద. అంతవరకీ తరుచ్ఛాయనింక విశ్రాంతి గైకొనియెద.

[చెట్లనీడను జరుగును. ఇద్దరుభిల్లులు ప్రవేశింతురు]

ప్రథ—అరే! బావా! యీయేల నేటకి పోనామంట్రా?

ద్వితీ—ఉండ్రా! నీమొట్టబంగారంగాను. దాని తెల్లిసిమావర గా—అక్కల్లంకల్లో గాని మాసిస్తకై పెక్కండోసి. (తూలును)

ప్రథ—ఒరినీకల్లుకాలిపోను. యెవ్వమా యేధవగోడ నేసంట్రా! యీయేలనామొంటరా—నవగ్గనూత్తుగాని. ఊం. (మీసముదువ్వును)

ద్వితీ—సీకెస్నానయ్యా! యేదోదిల్లా నువ్వాదలవురా! నవ నేను మాత్రం యేమీసెయ్యనుసుమామరి. యెనకనీయిష్టం. నాను సెప్పేసేనుగందా.

ప్రథ—అట్టాగేనో—ఇద్దూసిస్తాను. (ముందుకునడిచి చెట్టు క్రిందవానిని జూపుచు) ఇదేంట్రా! ఇక్కడే వోరికంది మేతీయేల!

ద్వితీ—(పరికించి) యెవడ్రామా బేహనోడినాగున్నామా? మనూసులినేకా వ్రొంసు తెగుత్తున్నాడుసూమ?

ప్రథ—రాసీరాసూత్తాం. బేమ్మాడయితే, పంచాంగమేనా సూత్తాడుమనకి—నువ్వుమాత్రంమాటతూలిపోగూడదుమరి. ఊం(పరిశీలించి) పాపం. బీనోడినాగున్నారు. తమాసాసేత్తానుసూడు. (లేచి వచ్చి సమీపించిన ప్రతాపసింగుతో)

రం. ఏమీయిబాపనయ్యా! యీమార్గానొచ్చినావు యిట్టానొత్తే
సేమాని పోవటానికి యేమీ మాయేలికొప్ప దెందులకొచ్చావు?

ప్రతా—భిల్లులారా! నేను బ్రాహ్మణుఁడనుగాను. కాలవశమున నిటువచ్చితిని. ఈయారణ్యమున సంచరింపఁ గూడదని మీ యేలిక యాజ్ఞ?

ప్రథ—ఔ. ఈ అడవిలో దొరికినోణ్ణల్లా కట్టేచి తెమ్మనికూడా సెప్పాడు ఊఁ.

ప్రతా—ఇట్టి యాజ్ఞ నిచ్చుట విన లేదే? మీ ప్రభు వెవరు?

ప్రథ—ఆయనపేరు మాకు తెల్దు. కాని ఆముద్ది నిలాసేత్తే మాకెంతో డబ్బిచ్చాడు.

ద్వితీ—ఈణ్ణిగూడా తీసికపోదాంపదరా. సుల్లీయిస్తాడు.

ప్రతా—ఆముద్ర నాఁకిని చూపింపఁగల్గిరి?

ద్వితీ—అదంతా నీకెందుకు-పోదూ. నువ్వుగూడా వత్తావా? లేకపోతే నీకా జేముందో అక్కడెసతావా? జల్దిసెప్పు.

ప్రథ—అరే తాళరా! (ప్రతాపసింగుతో) అబ్బో. అది సేనా గొడవుంద య్యా! ఆముద్దిరిలాగే. నలుగు రైదుగురొత్తే మేమంతా రొల్లి బెదరించేటప్పటికి- ఓరినాపితసాగొయ్యా- యేంసెప్ప వాళ్ళ కంగారు. ఊఁ. ముగ్గురు పారిపోయేరు. ఇద్దరుమాత్రం దొరికేరు. అందులో-ఒకడేడకోపోయాడు. కాని తక్కినోణ్ణిమారాజు కొట్టులో పెట్టేడు. ఊఁ. ఔను. అప్పుడు మాకంతా చంతర్పణకూడాసేసి, సేనా డబ్బిచ్చాడు. కావట్టి నువ్వేటంటావిప్పుడుమరి. ఊఁ.

ప్రతా—భిల్లురా! నేనేమనిన మీకు నమ్మకము గలుగును. నేను మిక్కిలి పేదవాఁడను. జీవనాధార మేమియు లేక ద్రిమ్మరుచు నిటువచ్చితిని. (విచారమున మోము వాల్చును)

(భిల్లులు తమలో సంభాషించుకొందురు)

ప్రథ—బావా! యీడెవడోగాని గొప్పోడిలా గున్నాడురా! పాపం! సూద్రా! మొఖవదరిద్రం పీక్కుతింటాంది. లేకపోతే ఆపాలకో ముంటిరామరి ఊఁ. నిజంగా బీదోడే.

ద్వితీ—అందుకేనంటా వేటీ?

ప్రథ—ఈణ్ణిమన్షికి నాగేదామనే. ఊఁ. ఇలాటోడుంటే మనకి సినాలాభముంటాది. నాని తుక్క సెప్పానో సూసుకోమరి. ఊఁ.

ద్వితీ—ఓరిసన్నాసీ! ఉన్నోళ్ళకే అడిగేక యేమిస్తారంటే యీముగూడా యెంతుంతా! నామంచి తెలివిగలోడవే?

ప్రథ—ఏం ట్రాకూతలు! నాయనా రాని కట్టొచ్చావంటే-నీయవ్వ నెల్లను సూసుకోమరి. ఊఁ. అంతేనాతమాసా.

ద్వితీ—(ప్రాధేయముగ) బావా! బావా! నీయిట్టంరా. నాకెందుకేటీ సిగాడము. తెచ్చినోడికి సనేగదా?

ప్రథ—(ప్రతాపసింగుతో) నిచ్చయంగా నీమాట్టకు లేదంటయ్యామరి. ఊఁ.

ప్రతా—తినుటకాహారమున్న లేకనుమూడుదినమైననుందునా?

ప్రథ—అట్లాగైతే- నాను సెప్పినట్టు సేత్తావా మరి?

ప్రతా—నేఁ జేయఁదగినదైనచో జేయుటకు సందియము లేదు.

ప్రథ—ఆఁ! అయితే నువ్వెవరో కాంతిసెప్పుమరి యింటాను?

ప్రతా—నేను క్షత్రియవంశ సంభూతుఁడను. ప్రతాపసింగని పిలుతురు. ప్రాణహానికైన నొడఁబడుదును గాని నీచకార్యము లాచరించుటకియ్యకొనను.

ప్రథ—మాకేమీ నాఖరిగాని సెయ్యక్కర్లేను. మేమేటలోకెళ్తే మా కాళ్ళంతి సాయానికి రావాల. నేకపోతే మాగుడిశి కావలా సూవాల. ఇలా నమ్మకంగా ఉన్నావంటే మా రాజుకాడికి తీసికెళ్లి యేదైనా సెపుతాను. సూసుకోమరి. ఊఁ.

ప్రతా—(తనలో) దైవమా! ఇంతవరకు నీవు లేవని భావించితిని. నా తెలివిహీనతను క్షమింపుము. నీప్రభావ మద్వితీయము. అగోచరము. ఆర్తత్రాణపరాయణుఁడ వనుటలో నిక్కము నిప్పటికి గ్రహింపఁగల్గితిని. నీమహిమ నెవరు వర్ణింపఁగలరు?

ఉ. మానము లోవుచో దురభిమానము వీడి కరంబు లెత్తి, కృ
ష్ణా! ననుగావవే యనినఁ దయ్యన ద్రౌపదిఁ గాచినట్టి లీ
దీనునిపైనఁగూడ భవదీయ కటాక్షముఁ జూపి తిప్పడో
దీనదయావరా! వరద! దేవ! రమాధవ! లోకబాంధవా!

(ప్రకాశముగ) భిల్లుఁడా! నీవిప్పుడాడిన మాటలకు నాకునవ్వొత్తెను. మిమ్మనుసరించుటకు నాకాటంకమేమియు లేదు.

ప్రథ—నరే! మూడొంటరా. అప్పుడే గొల్లమద్దెన్న మయింది. (ద్వితీయునితో) యేమిరా! బావా! మనిసుంచే సేదేంటిరామరి ఊఁ. పద. బేగిపదు. (అందఱు నిష్క్రమింతురు)

రంగము — 2

[విశ్వంభరుని జైలు. కలిప్రభృతులు ప్రవేశించి కూర్చుని యుందురు]

కలి—విగతాచారివర్యా! నీవేగిన కార్యమేమైనది? కాయాపండా?

విగ—దేవా! కాయ ముదురకుండగనే పండెట్లగును? ఇంక మూడుమాసములకుఁ గాని సర్వమును సంపూర్ణముగాదు. పిమ్మట మనయిష్టమువచ్చినట్లాటాడింపవచ్చును.

మాయా—(ఆశ్చర్యమున) ఏమీ! ఇంకను మూడుమాసములు గావలయునా? ఇంతవరకేమి చేయుచున్నాడు?

విగ—అయ్యో! మన మాతనిపైఁ గోపపడిన నేమగును! అప్పటి సంగతు లన్నియు మనమనుకొనినట్లు లేకపోవుటయేగాక యెదురుతిరిగినవి.

కలి—అది యెట్లు?

విగ—విశ్వంభరుఁడు దేశాటన మేగునపుడు తనరాజ్యమును దాను మగిడివచ్చువఱకు పాలింపుచుండవలసినదని కోరి చక్రవర్తి కప్ప

గించి తాను వెడలిపోయెను. కాలాచారి మనల నచ్చట విడనాడి పోయి రాజ్య మాక్రమింపఁజూచెను. కాని యతనిమంత్రులు "నీవు చక్రవర్తి చేవ్రాలుగల యాజ్ఞాపత్రమును జూపినఁగాని నీవే మా ప్రభువువని నమ్మఁజాలము" అని యాటంకపఱచిరి.

మాయా—ఆహా! కర్మముగనున్నదే! తరువాత!

విగ—పిమ్మట విఫలమనోరథుఁడైనను ధైర్యమూని చక్రవర్తి పాలికిఁబోయి, తనవిషయమై మంత్రులకుఁగలిగిన యనుమానమును దెలియఁజేసి విశ్వంభరుని రహస్యము లించుమించుగ నన్నిటిని దెలిసిన వాఁడుగావునఁ దానేవిశ్వంభరుఁడ ననియుదాహరణపూర్వకముగా సిద్ధారణఁజేసెను. తరువాత చక్రవర్తివలన ప్రీతిపూర్వకమైన యాజ్ఞాపత్రమును దీసికొనిపోయి,తన పరివారమునకుఁజూపి రాజ్యాధిపతియయ్యెను.

కలి—పట్టుదల యనిన నట్లుండవలెను. కార్యసాధకులు గష్టములఁ గణన సేయరను లోకోక్తి దీనివలన సాధి యగుచున్నది. పిమ్మట నేమిజరిగినది?

విగ—రాజ్యాధిపతియైన కొలఁదిదినములకే తన్ననుసరించి తన యుద్యమములఁ దోడ్పడువారలనుంచి, మిగిలినవారలఁ దొలఁగించి తన కనుకూలురగువారల నియమించి రాజ్యాంగసవరణఁ గావించెను. వీనినన్నిటిం జక్కఁబరుచుకొనునప్పటి కింత కాలమైనది.

కలి--సెబాష్. మంచిపనిఁజేసినాఁడు. ఇప్పుడేమిచేయుచున్నాఁడు?

విగ—ఇప్పుడతఁడు వివాహసన్నాహము లాచరింపుచు కొలఁది కాలములో పెండ్లికొడుకు గానై యున్నాఁడు. ఆవివాహము జరిగినఁగాని సర్వము సంపూర్తిగాదనియు లగ్న నిశ్చయమైనవెంటనే మనకు వర్తమానింతుననియుఁజెప్పి నన్నంపివేసినాఁడు.

కలి—ఓహో! అదృష్టమనిన వానిదే యదృష్టము! పెండ్లికుమార్తెవరు?

విగ—విశ్వంభరుని కుటుంబవైద్యుఁడగు డాక్టరు శివస్వర మూర్తియింటనున్నది కువలయబాల యను సౌందర్యరాశి. చక్కఁద నాలచుక్క. కలిప్రభో! ఆమె రూపలావణ్యాతిశయ మేమనివర్ణింతును?

ఉ. కందనిహస్తవాళీములు కాంతియుడింగిన మోముదమ్ములున్
క్రిందనిరొమ్ముచక్కవలు మాఱినిఱంగలను త్రిభృంగములల్
డిందనికన్నుగల్వలును తేనదలిర్చు మేనుగల్గి; యా
సుందరియొప్పు నక్కలనుజొప్పు వెలింగెను లక్ష్మియోయనన్

మరియు గీ. ఇంతిగాదది సుగుణాలదొంతిగాని
దొంతిగాదది చేమంతిబంతిగాని
బంతిగాదది కంతునిదంతిగాని
దంతిగాదది మోహంపుదంతిగాని

అట్టిపడఁతిని బరిణయ మాడనున్నాఁడు. వాని వివాహమునకు మనమందఱము రావలెనని కూడ మనవిఁ జేసికొనియున్నాఁడు.

కలి—మాయావీ! కాలాంబరి వివాహము మనయుద్యమముల కాటంక మని తలఁచెదను.

మా—అదెట్టి యంతరాయమును గల్గించును?

కలి—అతఁడు వివాహమాడినచో తన ప్రియకాంతాలోలుఁడై మనల మఱచుటయేగాక మనమాటయనిన లక్ష్య ముంచఁడని కూడ నానమ్మకము.

మా—అతఁడట్టివాఁడుగాఁడు. ఎప్పుడైనను మీయాజ్ఞయనిన శిరసా వహించునేగాని యన్యథా భావింపఁడు.

కలి—వెఱ్ఱివాఁడా! కాంతాకనకంబుల మహాత్మ్యంబు నీవు బాగుగ నెఱుంగవు. వినుము:—

చ. ఘనతపమాచరించి యల కౌశికుఁడేమిట భ్రష్టుఁడయ్యెనో
ఘనుజలతోడఁ గౌరవ ధరాధిపుఁడేల దివంబుఁజేరెనో

వినవే; మహానుభావులె విక్రమకేళి చరింపఁగా. మహా
ధనయుతుఁడైన మానిసికి దార లభించదనీతి నిల్చునే?

కావున ధనమునకుఁ దోడు దార కూడ లభించిన మనల మఱచిపోఁడని నమ్మకము.

మాయా—అటులయినఁ గర్తవ్యమేమి?

కలి—వివాహము నాపుటయే?

మాయా—దానఁ బ్రయోజనమేమి?

కలి—కాంతావిషయలంపటుఁడు గాక మన యాజ్ఞానుసారముగఁ బ్రవర్తించుటయే.

మాయా—అది మీ భ్రాంతియే గాని వేఱుగాదు. మీరా వివాహ మాపినచో మనపై నతనికిఁ గోపమువచ్చి, మనఁగట్టుఁ బయటఁ బెట్టి చక్రవర్తిఁ గూడ మనపై దాడివెడలిన మనమేమి సేయఁగలము?

కలి—నీబుద్ధి మిక్కిలి సమంజసముగానున్నది. వివాహమాడి సుఖింపనిమ్ము. దాననైన మనకు లభించునేమో? ఇఁక నిచ్చటి పరిస్థితుల విచారింతము. సేవకా!

[ద్వితీయభిల్లుఁడు ప్రవేశించును]

కలి—(తాళము చెవినిచ్చి) బీగము దెరచి విశ్వంభరు నిటకుఁ దీసికొనిరమ్ము.

భిల్లు—సిత్తం (తాళము చెవి పుచ్చుకుని తాళము దీయుటకు తికమకలు పడుచుండును)

వికటా—రాజా! మీరు భీకరముగా నడుగవలెను;

కలి—మొదట సామమును బ్రయోగింతము. అది వ్యర్థమయిన నాలోచింపవచ్చును. (సమీపించిన విశ్వంభరునితో) విశ్వంభరా! ఆసీనుఁడవుగమ్ము. దీనినొక పరాభవముగ భావించుకొనకుము.

విశ్వం—అటులనే! కర్మవశమునఁగలిగిన కష్టమనియే యెంచుచుంటిని. (కుర్చీపైఁ గూర్చుండును)

కలి — నిన్నుఁ బట్టుకొనిన కారణము నీకుఁ దెలిసియేయుండునని తలఁచెద?

విశ్వ — నా కేమియుఁ దెలియదు.

కలి — నిమాకుఁ జెప్పుడును జెప్పలేదా?

విశ్వం — నేనంత శ్రద్ధగా వినలేదు.

విశ్వా — అటులైన మా ప్రభుసాఖ్యమున వినవలయునని లేదా?

విశ్వ — నీవలసివచ్చినఁ దప్పునా?

కలి — తప్పదని నిశ్చయించుకొంటివిగాన నేనే చెప్పుచున్నాను. సావధానుఁడవై యాకర్ణింపుము. నేనును, నా పరివారమును మున్ను పటుఁ జీవపు మిగులఁ గటకటాబడి దైవానుగ్రహమున నిక్కడ మావసతి నేర్పరుచుకొంటిమి. మీదేశమునఁ గూడ రాజ్యస్థాపనఁ జేయవలెనని యిటువచ్చితిమి. తొలుదొల్త నీవే మాచేఁ జిక్కితివి. కావున నీ రాజ్యమును మాకప్పగింపుము. దాన నీకు వలసినంత ధన మిత్తుము. పరివారము నిత్తుము. నీయిచ్ఛవచ్చినట్లు సౌఖ్య మనుభవింపుము. కాని నీవు దుర్గమును దాటి బయటికిఁ బోఁగూడదు. మా రహస్యము వెల్లడిసేయఁగూడదు.

విశ్వ — శ్రీహరీ! ఎంత దారుణము! మీ రిచ్చిన మనోన్నతికై కొని నా జీవితమును గడపవలెనా? అందులకు నే నొడఁబడనిచో?

కలి — ఒడఁబడనిచో నీజీవితశేషమును నిరాహారివై యీ చెఱయందే గడపవలయును.

విశ్వ — బ్రతికియున్నంత కాలము మీకు దాసుఁడనై చరింపుచు నున్నదాననై జీవించుటకంటె నిరాహారినై మరణించుటయే మేలు. కానిండు. పరమదయాంభోరాశియైన భగవంతుఁడు లేఁడే! మున్నెందఱు మహాపురుషులు కష్టము లనుభవింపలేదు.

చ. పరమయశోనిధి రాజిత శుభాకలితాన్వయమందుఁ బుట్టి; సం
గరమున దానవావళుల గర్వము సర్వము రాలఁగొట్టి; భూ

భరము దాలంగ ధర్మ పరిపాలనఁ జేసిన మేటి రాము భూ
వరపతియు మహాత్ముల సత్కృపా! కష్టము లొందఁ జేదొకో.

అటువంటి పురాణపురుషులకన్న నేనెక్కువవాఁడనా?

కలి—సరియే! అటులనే వైరాగ్యముఁ బూని యాలోచించు కొనుము. నీశోకమానము గమనిస్తిని. బాగుగ నాలోచించి తుది మాట నుడువుము. సేవకా! ఇతనిఁ గొనిపోయి యథాప్రకారముగఁ జెరయందుంచుము.

(భిల్లుఁడు విశ్వాధరుని చెరలోనిడి సేవము నేయుచు తికమకలఁ బడును)

కలి—మంత్రులారా! రాచకార్యములఁ దొందర పనికిరాదు. శాంతమే సర్వకార్యసాధనము:—

అగ:—కావున నేఁ గోయకాలాచారిని వేగిరింతును. నాకిసన్న సెనఁగుఁడు. నే బోయివచ్చెదను.

కలి—మంచిది. బహు జాగరూకతతోఁ బ్రవర్తింపుఁడు. నెల కొకసారైన వర్తమానంపుఁడు. సేవకునియొద్ద తాళముచెవి దీసికొని యందఱును నిష్క్రమింతురు)



రంగము — 3



[విశ్వంధరుని జైలు. ప్రథమభిల్లుఁడు ప్రవేశము]

ప్రథ—(సన్నని యీల వేసి ద్వితీయుని పిలిచి) రెయ్యెల్లేడా? (సౌంజ్ఞ చేయును)

ద్వితీ—పోయాడు. ఇంకాంతముం దొచ్చావా—మనకొంపల్లి మట్టిగొట్టుకొని పోయిందన్నమాటే.

ప్రథ—దాసికోసరమేగాదంట్రా—ఆసెట్టుసాటున కూకున్నా మింత సేపూమరి. ఊఁ.

ద్వితీ—బాగుంది. ఆమునేక్షి. బేగినాక్కూరా—మళ్లీ యిసా దయ్యెత్తాడు.

ప్రథ—పదినిముసాలు సేన. (ప్రతాపసింగును సౌంజ్ఞచేఁబిలుచును)

ప్రథ—(ప్రతాపసింగురాగానే) అదిగో! ఆకొట్టులోనున్నా యనే—పిలిసి మాటాడుకో—బేగెల్లి పోవాలమరి. ఊఁ.

ప్రతా—ఎచటనున్నాఁడో నీవే పిలిపింపుము.

ప్రథ—అరే! ఆమున్నికాంత పిలిసి—యిద్దరికీ మాటామాటా కలవరా. మనమట్టాగెల్లి కాపలాసూద్దాంపద. ఊఁ.

ద్వితీ—ఓయినసాదసుడూ! నీకోసం యెవఁడోవచ్చేడు. సూసుకోని యూసులాడుకో. పదినిముసాలుకైవంతే.

విశ్వాం—(ద్వారముకడకువచ్చి) ఏమీ! ఈఘోరకాంతారమధ్యమున్న నన్ను జూచుటకు వచ్చిన మహానుభావుఁడేడీ?

ప్రథ—(ప్రతాపసింగుని జూపుచు) అదుగోనయ్యా! (ప్రతాపసింగుతో) ఇట్టా రావయ్యా! బేగూసులాడుకోండి. మెమట్టాపోయి కాపలాసూసుకుంటాం. రారా. బావా! (భిల్లులుపోవుదురు)

ప్రతా—(స్వగతము) ఈతనివర్చస్సు, జూడ క్షత్రియునివలె నున్నాఁడు. ఏదేశమునుబాలింపుధన్యుఁడో నేఁడీ చెరయందు వనటఁ గుందుచున్నాఁడు. నేనే పలుకరింతును. (ప్రకాశముగ) ఆర్యా! నీదర్శన మపేక్షించివచ్చిన నన్ను మన్నింతువని నమ్ముచున్నాను.

విశ్వ—పుణ్యపురుషా! నీనిష్కళంకజాయమాన కరుణాకటాక్షమంతయు శ్లాఘనీయము! నీవెవరు? ఈప్రాంతమున కెటుల రాఁగలిగితివి. ఈదీనునేల చూడవలసె?

ప్రతా—ఆర్యా! నేనొక సుక్షత్రియుఁడను. ప్రతాపసింగని పిలువఁబడుదును. దారిద్ర్యపీడితుఁడనై ద్రిమ్మరుచునీప్రాంతమునఁ జేరి, యీభిల్లుల దర్శించితిని. వారల కానఁగొలిపి యీరహస్యమును దెలిసి

కొంటిని. నాయొనరించిన యుపకారము సేయ మిమ్ము దర్శింపవచ్చితిని. మీచరిత్ర నే వినఁగోరినదైన వినిపింపుఁడు.

విశ్వ—మహాత్మా! మీయొనర్ప నపకారము. నీచెలిమి నా కాదరణీయమైనది. కాని యెట్టిదైన నీవెట్టుల నుపకారముసేయువా డవని సంశయింపుచుంటిని.

ప్రతా—అయ్యా! ఇట్టి కార్యములు సాధించుటయందు బుద్ధిబల మావశ్యకమగుగాని శక్తిబల మనవసరము.

క. ఎంతటివారలైనఁ దమకెంతటి శక్తిబలాదులున్న నా
వంతయునైన నేర్పునకు వాంఛితముల్ ఫలియింగలేరు తా
నెంతటివాఁడునైన మతిచే కార్యముఁ జక్కఁ జేయు ధీ
మంతుఁ డటంచుఁ జెప్పఁగొన మాన్యచరిత్ర! వినంగలేవొకో!

అట్టి బుద్ధిబలముగల మనుజునకసాధ్యమేది? కావున నేనొంటరి గానుంటినని తను కనుమాలించ నవసరముండదు.

విశ్వ—అవును. మిత్రమా! నీయపారదయాగుణము నాయంతరంగమును గలఁచివైచుచున్నది. ఇఁక నాచరిత్రమును నన్ని చెరవిముక్తుని గ చెప్పి యుద్ధాంపుదాను. ఫలానాదేశమును బరిపాలింపుచు విశ్వంభరుఁడనని పిలువఁబడువాఁడను నేనే. నానాదేశ సందర్శనోత్సాహంబున నలుగురి స్నేహితులతో బయలుదేరి కొన్నిదేశములఁజూచి యీ యరణ్యముఁ జేరితిని. పిమ్మట సిపాయీలు నన్నును నాస్నేహితులను ముట్టడించిరి. నేనెదిరించితిని. నాప్రయత్నములన్నియు వ్యర్థములైనవి. నాస్నేహితులేమైరో నాకుఁ దెలియదు. నన్నుమాత్ర మీచెరయందిడి, నారాజ్యమును దమ కప్పగింపవలసినదని నిర్బంధించుచున్నారు.

ప్రతా—హరిహరీ! ఎంతదారుణము! పిదప.

విశ్వ—దానికి నామొప్పమింజేసి యొక మాసము గడువిచ్చి యాలోచింపవలసినదని చెప్పి యాఘాతకులి యింతకుముందే పోయినాడు.

కావున నీమానవములోపున నాచెరఁబాపయత్నించి, నన్నురక్షింపఁగడం గుము. ఇదియే నీవలనఁగావలసిన మహోపకారము.

ప్రతా—విశ్వంభరా! నీచెరవిముక్తికై నా దేహప్రాణముల నైన నర్పింతును. సంశయింపక నేనేమిసేయవలయునో యానతీయుము.

విశ్వ—ప్రతాపా! భారతదేశమున నారాజధాని యగు రంగా పురమునకుఁబోయి నాస్నేహితుఁడైన డాక్టరు భిషగ్వరమూర్తికిని, పురోహితులైన ప్రభాకరశాస్త్రిగారికిని నాదురవస్థఁదెలియఁజేయుము. తరువాత చేయవలసినది వారేసూచింతురు. నిన్నునమ్మిుటకై నాచేతి ముద్రాంగుళీయకముఁ గొనిపొమ్ము. (చేయిఁజాపును)

ప్రతా—(ఉంగరముఁదీసి తనవ్రేలికిడికొని) వయస్యా! సూర్య చంద్రాదులుసాక్షిగా నీయుంగరము నీస్నేహితులఁ జేసుదని నమ్మును. నాకుసెలవిమ్ము నేఁ బోయివచ్చెద.

విశ్వ—మిత్రమా! కాలవ్యవధిచాలదు. శీఘ్రముగఁబోయి నా చెరవిముక్తిఁజేయింపుము. ఈదుర్మార్గు లసమానప్రజ్ఞావంతులు. వారి కంటఁబడితివేని నీకానఁగొలిపి మోహింపఁజేతురు. కావున నెందేని వ్యామోహపాశబద్ధుఁడవై యీదీనుని మరచిపోకుము.

ప్రతా—విశ్వంభరా! ఎంతిమాటాడితివి. ఉత్తమక్షత్రియవంశ సంభూతుఁడనై, తోటివానిప్రాణసంరక్షణార్థమేగుచు తుచ్ఛమైన ఇహ లోకసౌఖ్యముల కాసింతునా? ఆదుర్మార్గపు మోహదేవత సామర్థ్య మసాధారణమైనదని నేనెఱుంగనా?

సీ. శౌరీవివాహంబుఁ గావింపుచోఁ బ్రహ్మ
తలనుగొట్టించిన తరుణిమెవతె
దివిజాధిపతియైన దేవేంద్రుదేహంబు
జిల్లిచెండాడిన చేడెయెవతె

రావణానుగుణవంత రాజన్యనను భంగ
పఱచియేడ్పించిన పడఁతియెవతె
ఘనుఁడైన గాధేయముని తపోభంగంబుఁ
గావించి చెఱిచిన కలికియెవతె
గీ. కనులుగానక పాండవకాంతఁగోరి
త్రుళ్ళిపడిన కీచకుఁద్రుంచె నెవతె
అట్టి మహిమాభిరామయై యలరునట్టి
మోహశక్తినాదు దాసోహ మిదిగో

నేనామోహశక్తి లోఁబడుదునని నమ్మకుము. నాదేహమునఁ ప్రాణమున్నంతదనుక నిన్ను మరుతు ననుకొనకుము.

విశ్వా—మిత్రమా! పోయిరమ్ము. నీవు మరలవచ్చువరకు దినములు లెక్కింపుచు జీవించియుందును.

[భిల్లులు ప్రవేశింతురు]


ప్రథ—అవ లేదంటయ్యా! మైను బారైపోయింది. పదీపాటి. కొంపమునుగుద్ది. ఊఁ.

ప్రతా—విశ్వంభరా! పోయివచ్చెదను. సాహసము మాత్ర మొనరింపకుము. పదునైదుదినములకిచ్చటనుందునని నమ్ముము. (భిల్లునితో) భిల్లుఁడా! పోవుదమా?

ప్రథ—నడు. ముందునడు. (ద్వితీయునితో) అరేబావా! మనకి రెండేపులా నాభాలే. నువ్వు మాత్రం వదిలంగా నడుసుకోవాలి మరి ఊఁ. నేనల్తా. (నిష్క్రమింతురు)

ద్వితీయాంకము





ఘోరకలి

తృతీయాంకము — రంగము 1

రంగాచార్యుల సౌధభూమి

[అవ్వదమ్ములవాళ్ళు [illegible] అవధానులు ప్రవేశించుచు]

అవ—కుఱ్ఱకుంకలు. [illegible] ఎంత పెం
ద్రాడే లేచినా [illegible] వాళ్ళొచ్చేసరికి కా
వేళ అవుతుంది. (పరికించి) అదిగో! అక్కడ గుసగుసలాడుతున్నారు
ఓరా! సుబ్బన్నా!

సుబ్బ—(ప్రవేశించి) నమస్కారమండి [illegible].

అవ—అదిగో! [illegible] చెప్పవలెనా?

సుబ్బ—అయ్యో! లేదండి! ఇంకా [illegible] అలవాటండి

అవ—ఆ గోపన్నగారి . వాళ్ళేరి?

సుబ్బ—వస్తున్నారండి [illegible] వాండి.

అవ—నువ్వుగూడా వెళ్ళికూచుంభావా? (ఇంతలో శిష్యులు
ప్రవేశింతురు) ఏమిరా! ఇంత పెంద్రాడేవచ్చారు?

సుబ్బ—నిత్యకర్మానుష్ఠానాలయ్యేటప్పటి కింతపొద్దెక్కిందండి

అవ—అఘోరించారు. మీకర్మానుష్ఠానాల కింత కాలము
కావలెనూ? అలాకూర్చోండి. సంత మొదలెడతాను. (శిష్యులువరుసగా
కూర్చుందురు) శ్రీగురుభ్యోనమః-హరిః-ఓం "ధాతాపురస్తాద్యముదా
జహార" అఁ చెప్పండితొ్వరగా.

(శిష్యులు పైసూత్రమును రెండుసారులు చెప్పెదరు)

అవ——ఒకేయి. సూరన్నా! నిన్నారంభిస్తావేంది. రామన్నా! నీవాలాపించ పడడం లేదు. ఏదీ నాల్గీ చెప్పండి. "ధాతా పురస్తా ద్యముదా జహార" (శిష్యులా పై సూత్రమును రెండుసార్లు చెప్పెదరు)

అవ——అదిగల్లాగున చెప్పాలి ఊం. "శక్రః ప్రవిద్వాన్ ప్రదిశశ్చతస్రః" (శిష్యులు పై సూత్రమును రెండుసార్లు చెప్పెదరు)

అవ——"తమేవం విద్వా నమృత ఇహ భవతి"

(శిష్యులు మామూలుగా రెండుసార్లు చెప్పెదరు)

అవ——"నాన్యః పన్థా అయనాయ విద్యతే"

(శిష్యులు యథాప్రకారము రెండుసార్లు చెప్పెదరు)

అవ——"సహస్రశీర్షం దేవం విశ్వాక్షం విశ్వశంభువం"

సుబ్బ——ఆఁ ఓపాకండి. ఉండండి నా సందేహం. అయితే గురువుగారూ! భగవంతునికి వేయితలకాయలు యున్నదిగదా! చిత్రకారులు కూడా అలాంటి బొమ్మలు వ్రాస్తున్నా వెయ్యి తలలేదేమిటి? ఈసందేహం చెప్పండి ముందు?

అవ——ఆదిగో! అప్పుడే వ్యాఖ్యానం మొదలెట్టేశావా? ఛీ!

సుబ్బ——అదికాదండి. మన్ని పుట్టించి నానా పాట్లు పెట్టే భగవంతుడికి వెయ్యి తలకాయలుంటే ఒక్క తలకాయ వేసిరి చూడండి వాళ్ళ తెలివితక్కువ.

అవ——(కోపమున) ఓరి కుర్రా! నే నదేనా పద్దన్నానులకు సారులు-

పాట:—— భడవా! నీకెందుకు పెద్దలగొడవా! ఓ! భడవా!

1. మాటిమాటికిని పాఠము చదువక
   వాటముగా పలు మాటలనాడెదు! భడవా!
2. పెద్దగాథలను పేర్కొని యిటువలె
   హద్దుమీరి బహు సద్దులు బలికెదు! భడవా!

ఇంకెప్పుడేనా యిలాంటి వ్యాఖ్యానం చెప్పు. ఏం చేస్తానో!

సుబ్బ—గురువుగారూ! వాళ్లకంత పక్షపాత మెందుకండీ?

అవ—హుష్! ఊరుకో! శాస్త్రులు సిద్ధాంతి వస్తూన్నారు. (శాస్త్రులు, సిద్ధాంతి ప్రవేశింతురు) ఓహోహో. ఇలాదయచేసా రేమిటి?

సిద్ధాం—మీావిశ్వంభర రాజుగారికి రేపువివాహమనగా. ఈవేళ స్నాతకవ్రతమట. చుట్టుపట్ల గ్రామాలకి పత్రికలు పంపించారట కూడాను.

శాస్త్రు—సరిసరి. ఈవివాహం సంగతి దేశానికి డైండే. అయిదు రోజులూ సంతర్పణలట. జోస్యులందరికీ శాలువలిస్తారట. శాస్త్రుల్లందరికీ రెండేసి వరహాలట. పైగా బుర్రకొక్క జామారట. ఈరీతిగా దేశమంతా మ్రోగిపోతూంటే?

అవ—(నవ్వుచు) ఆహా! అదివట్యా! అదిప్పుడు జరగదట!

సిద్ధా, శా—ఆఁ! ఆఁ! నిజమే! నిశ్చయమే!!

అవ—అయితే నేనబద్ధమాడుతున్నానంటారా ఏమిటి?

శా—శివశివా? ఎంతమాటన్నారు! కారణమేమిటో?

అవ—ఆవివరము నాకు తెలియదు. కాని వివాహమిప్పుడు జరగదని మాత్రము భాగవతశాస్త్రి చెప్పినాడు. అందులో యెంతమాత్రము అబద్ధం లేదు. రండి భోజనముచేసి వెళ్లుదురుగాని. చాల ప్రొద్దెక్కినది రండి. (అందరు నిష్క్రమింతురు) (ఇది విష్కంభము)



రంగము — 1



కాలాచారి రహస్యాలోచన మందిరము

(చలాకీసాహెబు పచారుచేయుచుండును)

చలా—ధూ త్తేకీ—యెంతమనిసీకానీ—జవనాస్కీ షుఖంనై తోశ్యాశాంకర్తా? అరే!—అల్లా—మేరేకుషుఖంకైసాఆతా? బడా ర్కైసా మిల్తా హై—యిస్కీ మాకా. (మీసము దువ్వుచు) ధూ! ఏభడవా

నౌకరీమే, షుకురానై — క్యాభీనై. (ఆలోచించి) మైక్యాకరుం. చుప్ కర్ బైఠ్నా. అమారాదికై సాహై అయిసాజానా. జానేవ్. అల్లా హైనా? (పరికించి) ఏదేనా! దోనోఖిస్తుపిడ్ సాహెంద్రలానతాహై. దునియామే బహుంత్ తమాషా అక్సిహై (వచ్చువారలవైపు చూచి) సలాం. మారాజ్! (నిష్క్రమించును)

[కాలాచారి, వికటాచారి ప్రవేశించి కూర్చుందురు]

కాలా — వికటా! నీవిచ్చటికింత త్వరలో నేల రావలసె?

విక — అవును. మారాజ సిక్కిణ్డాను బాధకరముగ నేయుండును.

కం. పనిగిరింగళాలము వెనువెంటనె మసలుచుండె పేరుక వెదకిన్
గనుపడు మూవహ దగుణముది జనులకు నాశవనె జగతి పన్నుచరితా.

కాలా — మిత్రమా! ప్రస్తుత మిచ్చటి పరిస్థితులు దెలియక నిష్ఠూరముగ మాట్లాడెద వేల?

ఉ. పుచ్చిన పండుపైన నొక పూతకపుల్లను గ్రుచ్చినట్టు లీ
మచ్చిన హాస్యమాడి పలు మాటలు నామది నొవ్వనాడగా
వచ్చునె? యెవ్వరైన నిటు బల్క సహింపఁగలారె? కాన నీ
వచ్చిన కార్యమేదో యిక నాకని నస్తయఁజూడు మిత్రమా.

విక — నేవచ్చిన కార్యము సాన్యంబు కార్యావసరమే. అక్కడ వ్యవహారమేమియుఁ గొనసాగఁబడుటలేదు. కావున నీవివాహము శీఘ్రముగ జరుగవలయునని చెప్పి త్వరగ నన్నంపినారు.

కాలా — వివాహమిప్పుడు చేయుటకు వీలులేదని డాక్టరు భిషగ్వరుఁడు తెలియఁజేసినాఁడు. ఇప్పుడావివాహమాగినది.

విక — ఓహో! ఎంత ద్రోహముఁజేసినాఁడు. ఇఁక నీయాజ్ఞ నొసఁగుము. పదునైదుదినములలో వివాహ మొనరింతును.

కాలా — ఆవిధాన మేదియో నాచెవిని వేయఁగూడదా?

విక — ఆటంకమేమి? క్యారే! చలాకీసాబ్. (సేవకునిఁబిలుచును)

కాలా — (ప్రవేశించి) క్యాష్! పరాక్ (పద్యము) మేరేకు "సాబ్" నై లోకా నారాజ్. ఏకులాంకు "సాబ్" మైల్ నైను. తుంకుర సేవకో అబ్బా హాయాతా.

విగ — ఐహాక్యో! (జేబులోనుంచి రూపాయలు దీసియిచ్చి) ఏమైనా లేకర్ బనాన్కా నామ — (ఎవరితోను అస్పష్టంగా) గలిక్కర్ లేనా? జల్దీ ఆనా? జావ్.

కాలా — అచ్ఛా. అభివాదం. (రూపాయలు పుచ్చుకొని పోవును)

విగ — పతా! నాయుష్యమునుఁ దెలిపిన పిమ్మట నిప్పు డెలదనిన నాకుఁ గష్టముగానున్నదిసుమా!

కా — విగతా నాపినాహానివ నుద్రమాల్లైనను కష్టంగానని నేనిదే బాసఁజేయుచున్నాను. (చేతిలో చేయువైచును)

విగ — నిజము. గాఢప్రీతికి దృష్టాంతమిదేగదా! నేను ముందుగా వారమునాలుగింటిలో భిషగ్వరునిఁ బిలిపించి నీకా తులలము మాలింపిస్తాను. ఇదియే నా నిశ్చితాభిప్రాయము.

కాలా — పిచ్చివాఁడా! జనకునముందని డాక్టరు నాకిచ్చిన వెనుక నన్ను వివాహమాడఁగూడునా! అదియును నాప్రోత్సాహమునఁ గావింపఁబడినదని యూహింపఁదుడునా?

విగ — నీ వూహించిన దదియా? హరిణము మాటంకఁ బరచిన డాక్టరు చనిపోయిన వెనుక వివాహమాడకేమిసేయును?

కాలా — భిషగ్వరుని చంపించినది నేనని యూహించి నన్నుబరిణయమాడఁ దిరస్కరించును.

విగ — తిరస్కరించినచో బలవంతమునఁ బెండ్లి యాడఁగూడదా?

కాలా — అట్లయిన నన్యోన్యానురాగము లేని దంపతుల కేమి సౌఖ్యముండును?

విగ — ఆమెకు నీపై ననుకూల గలదంటివి కాదా?

కాలా—ఆమె విశ్వంభరుని కామించినమాట నిశ్చయమే. భిన్న స్వరసురకామించిన యాగాంచి మనసు దివ్యాశానసూదా?

విక—అట్లైనచో నదియుఁ దెలుపుము. పూర్వమొక యాంగ్లభాషా కవి యామనమున నే షేక్స్పియరో తెలియునా? "లావ్ యీజ్ బ్లైండ్" (Love is Blind) అన్నాడు. దానికే మనవాడు—

క. అనురాగమాతోఁ జూచిన మనమున కిసుమంతయైన మనమాగ్యదల్
గనుపింపక తానొసఁగిన పనితనమే పల్లెఁ జను సవారణలీలన్.

అన్నాడు. కావున నామెయందు మక్కువగలదేని-ఆంతమాత్ర మున భంగము నాకసాధ్యము.

కాలా—అది సహజగుణంబుగాని యాతువారి కనువర్తించదు. స్త్రీమనస్సెంత చంచలస్వభావముఁ గలది.

ఆ. వె. పాము కోఁగి మైన పార్వతిపతికైన వగలమానించ్చి మగనికైన
ధాత్రికైన సతి తాళిత ద్రుంక్కైన నెంచి హృదయమునుదయనవిగాదు.

కావున గుణవతి చిత్తమెప్పటికెట్లుండునో యెఱుంగఁగలము?

విక—ఛీ! దానిఁ బొవ్వాక మిచ్చి నాయుఖ్యము మును వగాన్నఁజూచుచున్నావు.

కాలా—లేదులేదు. స్త్రీమనోవృత్తిఁ దెలిపితిని. కాని నీప్రయ త్నము మానుమంటినా? నీవాకార్యమాచరించిన నామె మనస్సు పట్టింపవచ్చునని నా మనవి కల్ల.

విక—నియమాసూ అకున్నా తిత్తే. ఉదాహరణ గావలయునేని నాకుమాత్రము పురాణగాథలు తెలియవా? నేఁ జెప్పలేనా? తొల్లి రుక్మిణీదేవి శ్రీకృష్ణుని వరింపలేదా? భగవానుం డామెను రాక్షస వివాహంబునఁ జేకొనలేదా? తనసోదరుని బుగ్గగొరిగి మీసముఁ దీసిన కృష్ణుని పెండ్లియాడుట కేమైన రుక్మిణి యభ్యంతరపెట్టెనా? ఆమెమాత్రము స్త్రీవ్యక్తిగాదా? ఆమె చిత్తమేల చెదరలేదు? ఏదియో

లేనిపోనిమాటలచే నీయసూయత్వమును దెలియఁజేయుచుంటివేగాని-యీమె పరిణయమాడనిచో మనమే యుండ చేతగానివారమా? ఆకార్యభారము నాపై వేయుము. వ్యవహారమంతయు నేనడిపించెదను.

[చలాకీరాహులు రెండు సారాసీసాలతో ప్రవేశింతురు]

విగ—బజాయ్యా జానేకు కిత్తా టైంహువా నారేతుంకు?

చలా—నైసాబ్. వైన్ ఇంపోర్టింగ్ కంపెనీమ ఏబాటిల్సు లియాసాబ్. ఏదేఖో! (సీసాలిచ్చి) అచ్ఛాహైనా?

విగ—(సంతోషమున) బహుత్ అచ్ఛాహై. విశ్వంభరారమ్మా మనమింకఁ బోవుదము. (అందరు నిష్క్రమింతురు)

రంగము — 2



సింగాపుర రాజమార్గము

[ప్రతాపసింగ్ ప్రవేశము]

ప్రతా.—దైవానుగ్రహమువలన నిప్పటికీపురముఁ జేరితిని. ఇఁక ముందు కార్యక్రమ మెట్లు? భిషగ్వర వసతింగాని, ప్రభాకరశాస్త్రి నివాసమునుగాని నేనెటులఁ దెలియఁగలను? జనసంచార శూన్యమైన యీమార్గమున నెవరిని గనుగొందును? ఈ సమయమున నీరాజమార్గమేగాక పురమెల్లఁగూడ, జనసంచారశూన్యమై నిశ్శబ్ద ప్రభావపరిపాలితంబగుచున్నట్లు దోచుచున్నది. ఆహా! రాజమార్గ స్థాపిత దివ్యస్తంభన్యస్త విద్యుద్దీపమాలికా ప్రకాశితంబైన యీపురసౌధపటల మెంత రమణీయముగా నున్నది! ఉన్నతభవనశిఖరోపరిబద్ధధ్వజ కేతనవ్రాతముంజూడగా:—

చ. ఉనతతరరమ్యహర్మ్యశిఖరోపరిబద్ధమరుచ్చలాచల
స్ఫురిత దుకూలజాలములు సుందరవర్ణవిరాజితంబులై

పురి పడిసీధులందు నభోమణికిన్ ఇయవాగులందు సొం
పరయఁగ మార్గదర్శకుల భాతిఁ దలిర్చు నిదేమి చిత్రమో.

ఈ శిగదు చుట్లు? ఎందైనఁ బోయి విశ్రమించెదను. (పరికించి) ఈమార్గమున నెవఁడో వచ్చుచున్నాఁడు. పురరక్షక రాజభటునివలె నున్నాఁడు. వీనివలన తెలిసికొనియెద.

రాజభ—(ప్రవేశించి) ఏమయ్యా! నువ్వెవరు?

ప్రతా—నేనొక బాటసారిని. గ్రామాంతరముఁ బోవుచుండ నీపురిప్రాంతముఁ జేరునప్పటికి సాయంకాల మైనది. ఈరాత్రి నిచ్చటఁ గడిపి పోవుతలంపున నిటువచ్చితిని.

రాజభ—(మనిషిని పరిశీలించి) ఏమో కాని నిన్ను చూస్తే అనుమానంగానే యుంది.

ప్రతా—నీవంటివారి కొంటరిగా నెవరగుపడినను- అనుమానమే యని తలఁచెదను.

రా। భ—నీ పెంకిమాటలతోఁ బనిలేదు. తొలిజాము దాటిన తరువాత నెవరూ కూడ సంచరింపఁగూడదని మారాజాజ్ఞ. దాని నతిక్రమించి నీవు తిరుగుచున్నావు. పైగా నీవాలకంజూస్తే దొంగలగురువవని నాకనుమానంగానున్నది. కావున నీవు కొట్టులోకి రావలసియుంది.

ప్రతా—అట్లయిన నీవుమాత్ర మేల సంచరింపుచుంటివి?

రా। భ—పురరక్షణార్థము మాకుఁ దిరుగుట కధికారమున్నది.

ప్రతా—ఏదీ నీయధికారచిహ్నముఁ జూపుము? నే నిన్ను వెంబడించెదను.

రా। భ—అలాగా? (నలుదెసలఁ బరికించి) ఆఁ! శాస్త్రుల్లుగా రొస్తున్నారుతే. (ప్రవేశించిన ప్రభాకరశాస్త్రితో) శాస్త్రిగారూ! నమస్కారములు. నేను తిరిగివచ్చేవరకూ మీరు వీనిని కనిపెడుతూ ఉండాలని నాప్రార్థన.

ప్రభా—నీవు తిరిగి రావలసినదియు లేదు. అదేల వత్తువు?

రా। భ—అయినచో నిచ్చట నుండదలచినాను. అతనిసంగతి ఆయున్న అవసరము! తెలుస్తుంది. ఇదె నాకు సెలవు. (నిష్క్రమించును)

ప్రతా—(స్వగతము) వెనుకటియుగమున కాళిదాసు మొదలగువారలు నీయపూర్వతేజోవిభాసితమైన యాకారము. ఈ ప్రభాకరశాస్త్రి యుండ నొప్పు. లేనిచో నిజమును వచరింపఁగూడని యాచనమును వెనుక బయటకు రాఁగలరు? దైవసంకల్పము గాని విచిత్రము! (ప్రకాశము) బ్రాహ్మణోత్తమా! నేనొక తెలుపరాని. మంత్రి పదవిఁ గనుట వచ్చి తిని. అట్టినన్ను మూలించి ఎప్పటికో రావలయునని బలవంత పెట్టినాఁడు.

ప్రభా—(స్వగతము) ఇతఁడెవరో నిజముగా గష్టించిన నిష్ఠవంతు నున్నాఁడు. పైవేష మెటులున్నను వదనమండలము కడు ప్రాభవ్యయుత మున్నది. ఇతని తేజఃపుంజము ద్విగుణీకృతమగుచు వెల్లివిరియుచున్నది. రహస్యవేషధారియై చరించుచున్నట్లు తోచుచున్నది. (ప్రకాశము) ఈ ప్రశాంతవదన మటులున్నది. అదియుగాక—ఇక్కడి రాజభటు లచ్చట నుండుటచే, కాని యోగ్యుఁడవు! నీవేమన్నను ఫల్గునివలె నుండుటచే ముఖవర్చస్సు తేజోత్రమును సూచించుచున్నది. నీచరిత్ర గూఢముగా యున్నదని నాయభిప్రాయము. కనుక నీవు నటించినది యథార్థముగ నమ్మఁజాలను.

ప్రతా—విప్రోత్తమా! మీరు వక్కాణించినది నిక్కువము. అయిన మీ చారిత్ర మించుక వినిపించినఁగాని నాయదార్థ మెరుఁగఁ దీరదు.

ప్రభా—(నవ్వుచు) వత్సా! నన్ను గూర్చి యెంత వంచియును భాషింపనది. నేను రాజపురోహితుఁడను. ప్రభాకరశాస్త్రి యని పిలుతురు. మిత్రద్రోహములు మాయొద్దలఁ గాదవు. కావున నీవు నిర్భయుఁడవై నిజమును దేటపరుపుము.

ప్రతా—(నమస్కరించి) భూసురాగ్రణీ! అప్రతిమాన ప్రతిభావంతులగు మిమ్మనమానించిన నన్ను మన్నింప వేడెద. ఏమహామహుని దర్శనార్థ మిటువచ్చితినో యాభూసురశ్రేష్ఠుని దర్శనమాయె నాహా! ఏమి నాభాగ్యము!!

ప్రభా—(ఆశ్చర్యమున స్వగతము) ఏమి యీపిశాచిత ప్రవర్తన. ఇందేదియో రహస్యమున్నది. (ప్రకాశముగా) వత్సా! సఫలీకృతార్థుఁడవుగమ్ము. నాదర్శనమేల నపేక్షించితివి? నీచరిత్ర నామూలాగ్రముగ వినిపించి నాయనుమానమును దొలఁగింపుము.

ప్రతా—సావధానులరై నాచరిత్ర మాలకింపుఁడు.

ఉ. పాండవమే ప్రధానము భాసిలు త్రిపురవంశజాత వి
ఖ్యాతయశోవిరాజితు లుదారమతుల్ దలిదండ్రులుర్విపైఁ
బ్రాఁగనైచి నన్ను పలుగాముల బాల్యమునందెఁ జెప్పి నా
పేరఁ బ్రతాపసింగనుచుఁ బెట్టి గతించిరి భూసురోత్తమా

ప్రభా—(స్వగతము) నేననుమానించినట్లె యైనది. ఆహా! మసిఁ బూసి మాఁగ్పలయున్న మణిపూసనల్లపూసయగునా? (ప్రకాశము) అట్లయిన నీకీ ఘాటకివేష మెట్లు లభించెను?

ప్రతా—ఈవేషమూలవచుటకుఁగూడఁ గారణముగలదు వినుఁడు.

ఉ. చిక్కముదాపనేల? ధరణీసురవర్యా! దరిద్రబాధకుం
జిక్కి చరింపుచుండి వనసీమకుఁబోవగ భిల్లులిద్దరా
చక్కి నిదొంపుచుండి నను జాలిపెనంగొనఁజూచి వచ్చినా
యక్కటికంబుఁ బాపి తమ స్వామిగనెంచి భజింతురందఱున్

అభిల్లులలో మనలుటచే నీరూప మలవడియె. దీనింబట్టి నాపూర్వస్థితి మీకే యూహ్యంబు.

ప్రభా—వత్సా! ప్రతాపా! దైవయోగమునకువగవంబని లేదు. భగవంతునినమ్మినవాఁడై నవారెందైవగలరా? ఇఁకనీరాకకుఁగారణమేమి?

ప్రతా—శాస్త్రివర్యా! నేనొక రాచకీయవిషయమై యిటు వచ్చితిని. అదిమీవలనను శార్ఙ్గరుభిషగ్వరునాత్రివలనను సమకూడును

ప్రభా—ఏమీ! రాచకీయవిషయమా! వారా యిరువురివలన సమకూడునా? కడుఁ జోద్యముగానున్నదే!

ప్రతా—సాంతముగ వినినచో మిక్కిలి వింతగనుండును.

ప్రభా—అదేదియో త్వరగాఁ జెప్పుము.

ప్రతా—నా ప్రశ్నకుత్తరమీయుటే యాలస్యము.

ప్రభా—అవశ్యముగ నడుగవచ్చును.

ప్రతా—ఈపురి కిపుడెవరు పాలించుచున్నారు?

ప్రభా—విశ్వంభరమహారాజు.

ప్రతా—(తెల్లబోయి) ఆయనిప్పు డిచ్చటఁగలరా?

ప్రభా—నీప్రశ్న బాల మనోహరముగానున్నదే! నీవిప్పు డచ్చట నుండియేగదా వచ్చుచుంటివి? ఇంతలో నేమగును?

ప్రతా—(స్వగతము) మనమా వేగిరింపకుము. సర్వమును దెలిసికొనఁగలవు. (ప్రకాశము) ఆర్యా! స్వర్ణమును శోధింపుము చూడుఁడు. (ఉంగరమిచ్చి) ఆముద్రాంగుళీయక మెవరిదియో గుర్తింపఁ గలరా?

ప్రభా—(విస్మయమున) అయ్యో! యిది మావిశ్వంభరునిదే! నీకెట్టుల లభించినది?

ప్రతా—అది చాలగాథయున్నది. అప్పుడే రెండు యామము లతిక్రమించినవి. కావున రేపు సర్వమును విశదీకరింతును. నేఁటికి క్షమింపుఁడు. ఇప్పటికే కాలాహరణముఁ గావించి మిమ్ములఁ శ్రమఁబెట్టితిని.

ప్రభా—ప్రతాపా! నీవు మాస్నేహకోటిలోఁ జేరినాఁడవు. ఇంతమాత్రమునకు క్షమార్పణ లనవసరము. రమ్ము మాగృహమున కేగుదము. (ఇరువురు నిష్క్రమింతురు)



రంగము — 8

ఆఫీసు హాలు

[డా. భిషగ్వరమూర్తి వార్తాపత్రికతోఁ బ్రవేశించును]

Oh! my gracious God! What a lot of news papers in these days! After all there will be nothing substantial except some advertisements of Medicines; Books; stationeries and so on Anyhow the number of newspapers has been increasing But I am doubtful whether the increase in the number of newspapers is directly proportional to the perfection of the objects with which they are originally started

(కూర్చుని పేపరు చూచుచుండును)

సేవ—(ప్రవేశించి) అయ్యా! ప్రభాకరశాస్త్రిగారొచ్చారండి.

డా—తక్షణమే లోనికి తీసికొనిరమ్ము. (సేవకుఁడుపోవును)

[ప్రభాకరశాస్త్రి ప్రతాపసింగుతోఁ బ్రవేశించును]

డా—శాస్త్రివర్యా! దయచేయుఁడు. వీరెవరు?

ప్రభా—(ఇరువురుకూర్చుని) భిషగ్వరా! ఇతఁడు ప్రతాపసింగను క్షత్రియుఁడు. (ఉంగరమిచ్చి) దానినిపుణ్యాశ్చర్యము పరీక్షింపఁజేయుటకై వచ్చినాఁడు. బాగుగఁబరిశీలించి యుపదేశము గూర్పుఁడు. (ప్రతాపసింగుతో) ప్రతాపసింగ్! రాజకుటుంబమునకు వైద్యుఁడగు ఈయనయే డాక్టరు భిషగ్వరమూర్తి. ఈ ప్రఖ్యాత ప్రతిభాశాలియైన యాంగ్లాయుర్వేద వైద్యశాస్త్రజ్ఞానచూడామణి. కావున నుంగరపు చరిత్రమును సమగ్రముగ వచించి సంశయనివృత్తిఁ గావింపుము.

డా-(ఆశ్చర్యముగ) ఇది మనవిశ్వంభరునిదే! (ప్రతాపసింగుతో) అయ్యా! ఈముద్రాంగుళీయకము మీకెటులఁ బడయఁగలిగితిరో వినిపింపఁగోరెదను.

ప్రతా—పూజ్యులారా! ఇప్పటికి దక్షిణంబునఁ బెక్కుదూరముగ నొక్క మహారణ్యంబుగలదు. అందు హంపాపట్టణమను పురము

గలవు. అది కలియుగపు రాజచరిత్రలలోనెల్ల యమానుష నిష్ఠురంబనఁదగు దుష్కృత్యముగలదై గాజెల్లు. మీస్నేహితుఁడైన విశ్వంభరుఁడా దుర్గమున గలిచే చెఱఁబెట్టఁబడెను.

ప్రభా—(విచారముగ) హాహా! ఎంతదారుణము! పిమ్మట

ప్రతా—తరువాత దైవఘటనచే నేనతని నేకాంతముగ దర్శింపఁగలిగితిని. (విచారముగ) తలచుకొన్న గుండెలవియుచున్నవిగదా!

సీ. కురులెల్ల జడగట్టి చిరిగిమాసినబట్ట మురికిగా మైపాటు కొరయువాని
నేలప్రాసిన కాలుకేలు చిక్కువడఁ గ్రొంబుకములఁ గ్రుస్సులు చాలఁగలుగువాని
విసివోసినది యింత కడతేరవలెనంచు యెడతేఱఁబలువింత నేయువాని
లాలితాహారముల్ మైత్రసహారముల్ లీలావిహారముల్ తేనివాని

గీ. కటకటంబాటు భూజానిగాఁ దలంచి
కాంచి శోకించి తలవంచి కెళవళించి
పలుకనుంకించి శంకించి పలుకరించి
కట్టెదురనిల్చితిని గుండె గన్నులాఁగ.

అట్టి స్థితిని గనినంత నామనస్సు చేరై, వజ్రపాతమున కోటు పడిన భూధరమువలెనె నిశ్చేష్టుండనై నేనుగూడఁ బరితపించితిని. కొంత వడికి నావృత్తాంత మతనికిఁ దెలిపి నాచేసిన యుపకారమొనరింతు నంటిని. అప్పుడతఁడు సమానయుక్తి విభాసితులగు మీ కాతని దుస్థితిఁ దెలియఁజేయుమనియు, నతనిరాజ్యమును దమకప్పగింపవలసినదనియు కలి ప్రభృతులు బలవంతపెట్టుచుండెదరనియుఁ జెప్పుమని పంపినాఁడు. మీరు నమ్మకుందురేమో యని యాతని ముద్రాంగుళీయక మానవాలొసఁగినాఁడు.

ప్రభా—శివశివా! అమంగళము ప్రతిహతమగుఁగాక. హా ప్రియ వయస్యా! నీదాక్షిణ్యస్వభావ మెంతగౌరవనీయము! నీవొనర్చిన యుపకారమునకు మేమేమిచ్చిన నీఋణము దీర్పఁగలము.

ప్రతా—శాస్త్రివర్యా! మానవధర్మమాచరించితినేగాని విశేష మేమియుచేయలేదు. దానికై నన్నింత పొగడుట మీకెల్లనుచితమే? ముందు ప్రయత్నమాలోచించి విశ్వంభరుని విడుదలఁగావింపవలెను.

ప్రభా—(ఆశ్చర్యముతో) ఔరా! లోకమం దెట్టి మహా మాయాధురంధరులున్నారు! ఈశ్వరా! మిన్నువిరిగి మీఁదఁబడినది. దాని నెట్లు తప్పించు నుపాయ మాలోచింపుము.

డా—మనమిపుడు చక్రవర్తికడకుఁబోయి యచ్చట నీకపట నాటకమాడించు సూత్రధారిని చెరలో పెట్టించుటయే నా ముఖ్యోద్దేశము.

ప్రభా—అటులఁజేయుచో నిప్పటికింత మాఘోరకలి చెవిని బడకమానదు. దాని నాశ్రయించి విశ్వంభరుని జీవింపనిచ్చునా? అతఁడు గతించిన పిమ్మట మన యత్నములేల? కనుక దీనికి నాకొక యుపాయము తోచుచున్నది. దానికి నీసహాయము తావశ్యకము. మనమిపుడు ప్రతాపసింగుతోఁగూడ నచటికిఁ బోవలెను. నీవేమనియెదవు?

డా—మన ప్రభువును, స్నేహితుఁడునైన విశ్వంభరుని గాపాడుటకన్న నాకేమి కావలెను? నిన్ననుసరించుటకు నాకెంతయు నభ్యంతరము లేదు.

ప్రతా—శాస్త్రివర్యా! ఆవిధానమేదియో వినిపించి మాహృదయముల వికసింపజేయరాదా?

ప్రభా—మిత్రవరా! నీయుక్తమతము నేనేల కాదనవలయును వినుము. మనము పగటివేషధారులమని ప్రవర్తింపుచు, తత్కాలానుకూలములగు వేషములదాల్చుచు, కలిరాజ మనోరంజనము గావించి, యాతని కొలువునఁ బ్రవేశింతము. పిమ్మట సర్వమునుసాధింపవచ్చును.

ప్రతా—ఆర్యా! ఆలోచనాచాతుర్యత మీకే చెల్లునుగాని యన్యులకు సామాన్యముగ నలవడునే? మీయుక్తి నిరాటంకముగ జయప్రద మగునని నాయభిమతము.

డా—*Well done* శాస్త్రీ! మిక్కిలి చక్కని యుపాయ మాలోచించితివి. తప్పక కార్యము చక్కఁబడునని నానమ్మకము.

ప్రభా—భిషగ్వరా! నేటిరాత్రియే శుభముహూర్తముగూడఁ దారసిల్లినది. నీవు సంసిద్ధుఁడవై యుండుము. నేటి రాత్రిమూఁడవయామమున బ్రయాణము. మేమింకఁ బోయివత్తుము. శలవు.

(ప్రతాపసింగుతో నిష్క్రమించును)

డా—నేననుమానించినదంతయు, స్థిరమైనది. తొందరపడి వివాహముఁగావించినచో నెంత మోసము జరిగియుండును. సుగుణశీలయైన కువలయమాలకు నిరంతర ఖేదమును సమకూర్చినవాఁడ నగుదును. పాపమెన్నటికైనఁ బయల్పడకుండునా? పోనిమ్ము. ఇంతవరకు దైవము ననుకూలముగ నేయున్నాఁడు. (పాదధ్వనివిని) ఎవరోవచ్చుచున్నారు.

[కువలయమాల ప్రవేశించును]

కువ—(నమస్కరించి) ఆర్యా! నాస్వతంత్రమునుమన్నింపవేఁడెద.

డా—ఆమాటనవసరము. కూర్చుండుము. నీవచ్చిన కార్యమేమి?

కువ—మీరు ప్రభాకరశాస్త్రిగారితో రాచకీయవిషయము ప్రసంగించుచున్నారని విని స్త్రీచాపల్యమునకునై దానినరయఁ గోరి మిమ్ముదర్శించితిని.

డా—కువలయా! ఇచ్చట రాజ్యముసేయువాఁడు నిజమైన విశ్వంభరుఁడు గాఁడనియు, నీవు కామించిన విశ్వంభరుఁడు హంపాపట్టణమునఁ గలిచేఁ జెరఁబెట్టఁబడెననియు నొక మహనీయునివలనఁ దెలియవచ్చినది.

కువ—(దైన్యముగ) అయ్యో! ఏమినాదురదృష్టము! ఇఁక నామనోరథ మీడేరుట కల్లయే! అయ్యా! మీరిప్పు డేమిసేయ నిశ్చయించితిరి?

డా— నేనును శాస్త్రియుఁ బ్రతాపసింగుతోఁబోయి విశ్వంభరుని చెరవిముక్తిఁ జేయఁ బ్రయత్నించెదము. నేటిరాత్రియే ప్రయాణము స్థిరపరిచితిమి.

కువ— మీ రేగ దలచిన సంతోషమే. కాని మీరు లేరని యా దుర్మార్గుఁ డేదైన సాహసమొనరించునేమో?


డా— ఆదుష్టుఁ డేమియుఁ జేయ సాధ్యమింపఁడు. అయిన నీకట్టి సంశయము గలదేని, ప్రభాకరశాస్త్రిగారి వంటలక్కయగు బాపనమ్మను నీతో నుండునటు లేర్పరుతును.

కువ— ఆయేర్పాటు గావింపుఁడు. ఆమెతోఁ గూడ నివసింపుచు, మీపునర్దర్శనము లభించువర కెట్టులనో కాలముఁ బుచ్చెదను. నాయదృష్టము బాగున్నచో ర్వమును సశీఘ్రముగ సమకూరును. నాకు శెలవు దయచేయుఁడు. (నిష్క్రమించును)

డా— (లేచి) కాలచక్రభ్రమణ మీరీతినున్నది. ఎప్పటి కేమిరానున్నదో యెవరు చెప్పగలరు? మన విశ్వంభరుఁడు మహారణ్యమధ్యంబున విషమముఁ బడుచుండె నెవఁడో యదృష్టవంతుఁ డిచ్చట రాజ్యసుఖముల ననుభవింపుచున్నాఁడు. కానిమ్ము. వాఁ డెంతకాల మనుభవించునో చూచెదను, ప్రయాణ ప్రయత్నమాచరించి సర్వమును సిద్ధముఁ గావించుకొనెదను. (నిష్క్రమించును)

తృతీయాంకము





ఘోటకము

చతుర్థాంకము — రంగము 1

పాక్ష్ట్రిన భాష్యకారుని గృహము

[కువలయమాల, బాపన్న ప్రవేశము]

బావ—వ్రాసిపా కువలయా! పంచాక్షరిలో యెంత మహాత్త్యం ఉందనుకున్నావు?

కువ—మీరాదివన్నియు చెప్పుకుపోతున్నారు?

బావ-ఏంవిటోమరి! ఆ పంచబ్రహ్మకుండా ఉపహ్నమయిపోయింది గదా. ఇంకేము చెయ్యాను? "కృష్ణా రామా" యనుకుంటే పరమార్థమేనాంవుందని యిలా ప్రారంభించెను. దానికేముగాని, నువ్వెప్పుడేనా వశిష్ఠ వాక్యాలు విన్నావటో?

కువ—ఆపేరైన వినలేదు.

బావ—అయ్యో! యెంతబాగుంటాయనుకొన్నావు! చూడు! మధ్యని రెండుముక్కలు వాడివినిపిస్తాను.

కువ—మంచిది. ఎట్లయినను బ్రొద్దుబుచ్చుటయే ప్రధానము.

బావ—అదెంతవనమ్మా! నేను వేదాంతం మొదలెట్టేనంటే పెయ్యేళ్ళయినా వెళ్ళిపోతాయ్యనుకొన్నావ్రా?

కువ—వేదాంతమునకేమిగాని, ఆవశిష్ఠ వాక్యాలు పాడండి.

బావ—దాల్లో మాత్రం లేదటమ్మా! ఈముక్కల్లో యెంతర్థముందో చూడు.

పాట. "ప్రపంచమనియేటిపాపకల్పపువదీ పారుతూయున్నదీ ఓ రామా!
ఆనదీవృత్తాంతమంతయును దెల్పెదను ఆదరంబుగవినుమి ఓ రామా!

అర్థము తెలుస్తోందా?

కువ—అదిగూడ మీరే చెప్పండి?

బాప—మనుష్యుడన్న భూలోక మంతా కూడా- గంగానది లాగే పాపప్రవాహంలో పోతారు. ఆపంగతిని వశిష్ఠులవారు రాముల వారితో చెబుతున్నారు.

కువ—అయ్యో! గంగానదిలాటి పాపప్రవాహమేమిటి? గంగా నది పవిత్రమైనది గాదుటండీ?

బాప—అప్పుడమ్మా! గంగ పవిత్రమైనదే—కాదని యెవరన గలరు? కాని లోకంలో పాపాత్ములందరూగూడా అందులో స్నానం చేస్తున్నారా మరి? వారి పాపాలు పోతున్నాయంటున్నారా లేదా? అయితే అవెక్కడికిపోతున్నాయి? గంగాప్రవాహంలోకేనా? కాబట్టి గంగాప్రవాహాన్ని పాపప్రవాహమన్నా తప్పులేదు. ఇప్పుడదా యర్థము కాకుగాని అలాటి ప్రవాహంలాగ యీప్రపంచమనేనది ప్రవహిస్తోంది అనుకోవాలి.

కువ—సరే పాడండి. వ్యాఖ్యాన మక్కరలేదు. కాని భావ మునుమాత్రము చెప్పినఁ జాలును.

బాప—(జ్ఞాపకమునభినయించుచు)ఏముక్క పాడేనిప్పుడూ? ఊఁ!
"ప్రపంచమనియేటి పాపకల్పపునదీ పారుతూయున్నదీ ఓ రామా!
ఆనదీవృత్తాంతమంతయును దెల్పెదను ఆదరంబుగవినుమి ఓ రామా!
సందేహ ముదకము ఆశయేలోతూ కంటకంబే యిసుక ఓ రామా!
మోహమే ఉబ్బలి పాపమేజీలుగ కామక్రోధపురాళ్ళు ఓ రామా!"
ఆప్రపంచమనే నదిలో నీళ్లేమిటనుకొన్నావు? మనందరికీ వుండే సందేహాలే. లోతేమో ఆశ. ఇసికేమో అసహనము. పాపము,

మోహము మొదలైనవి గట్లమొట్టమ్మీట బయల్దేరే గడ్డిమొక్కల్లా టివి. కామక్రోధాదు లందుల్లోని రాళ్లు. తెలిసిందా?

కువ—మీరు చెప్పినను తెలియని మూర్ఖురాలనా? తరువాత పాడండి.

బా—(పినల్లో) 'కామక్రోధపు రాళ్లు రామా!' (ప్రకాశముగ)

"అవి సేకులందరూ ఆసంకబోయి అందులో మునుగుదురు ఓ రామా!
కనులుగానక వారు ఆ రాళ్లు తగులుతూ త్రుళ్లి పడుచుందురు ఓ రామా!
ధైర్యమనియేటి డాలుసంఘటనచే దాటిపోవలెగాని ఓ రామా!
బంధంగట్టుకు వారునిండు నదిలో బడిన గంపంబుగడచునా ఓ రామా!"

కువ—ఆహా! ఎంత చక్కని వాక్యములు! ఏమిగంభీర భావము!!

బావ—ఆఁ! యేమనుకున్నావో? అందులో నెంత వేదాంతముందీ?

కువ—మీకు వేదాంతోపదేశ మెవరు చేసినారు?

[చలాకీసాహేబుతో విగతాచారి ప్రవేశించి మాటునుండి వినుచుందురు]

బావ—అబ్బో! యిదిప్పుడైన ఉపదేశమా? అప్పుడే రెండు మూడేండ్లయింది. అప్పుడొక పూర్వసువాసిని వచ్చిందమ్మా! ఆవిడ పెట్టిన భిక్షిది. నేనొక్కద్దాన్నే గాదు. మరదిభర్త్రక మరిడమ్మా, గంగవెర్రుల గవరమ్మా, మరేమో సిగ్గుల చిట్టెమ్మా, పోకల సూరమ్మ, బూటకాల బుచ్చమ్మ, రంగుల రాజమ్మ అబ్బో! చాలా మంది నేర్చుకున్నారు. పండ్లు ఫలహారాలు గాకుండా అంతా తలో కానూ యిచ్చేరావిడికి. నేను పంచాక్షరిగూడా ఉపదేశమై కొంచం అదనంగావేసి, వెండిహంగు చేయించి వేదాంతి కర్పించుకున్నాను.

కువ—ఆడువాండ్రు పంచాక్షరి చెప్పుకొనవచ్చునా?

బావ—అయ్యో వెట్టిదానా! ఆడవాళ్లు చేస్తే అయిదవతనం యెక్కువమ్మా! యీజన్మ యిలాటిదయినా మళ్లీజన్మానికైనా పరమార్థ ముంటుందని నేనది మొదలెట్టి చేస్తున్నాను. అదంతా యెం

దుకూ మార్కండేయుచరిత్ర విన్నావా? ఆ యీశ్వరారాధన లేక
పోతే చచ్చేవాఁడేనా? అలాంటిదిప్పుడు చిరంజీవై కూర్చున్నాడు
చూసుకో! కావున పంచాక్షరి భజనాశనమా మరి?

[మాటునమండి వినుచున్న విగతాచారి చలాకీసాహేబు ప్రవేశింతురు]

విగ — నీబోటి పస్పాటాలేని పతివ్రతలంతా జపాలు మొద
లెట్టుకు కాబట్టే — సుప్రతాలమహాత్మ్యం తగ్గిపోయి కనుపడుతోంది.

బావ — (ఉలికిపడి లేచి కోపలయమూలదరిక్కి జూచు) ఓరీ!
నీమొగంమండా దిక్కుమాలిన నలుగా నీకేమి పోయేకాలంరా యీడ
వాళ్లున్నచోట ప్రవేశించి నోటికొచ్చినట్లు కూస్తున్నావు? ఎవడ్రా
నువ్వు పాండ్రవనూ?

విగ — (ఆశ్చర్యమున) ఓ! నేను నీన్వాగింగ్రమును. తెలుగు
తున్నావు!!

చలా — (విగతాచారిముందుకు వచ్చి దురుసుగా) క్యా! క్యా
బోలే? బ్రాహనముల్ కీ బాత్ కర్నాహై!

విగ — (చ. సాహేబును వెనుకకులాగి) అరే! తైరో మైబోల్తుం.

చలా — దేఖో సాబ్ కైసాకరా బాత్ బోలే! అఖలీచ్
నై క్యా ఏబూఢ్నాకోకి?

విగ — మత్ కరోజీ లేనై. (బావనమ్మతో) ఓవిధవారత్నమా!
నేవనెవరినో తెలిసికోవ నికభిలాషగా నున్నది గాన గొంచెము చెప్పక
తప్పదు. విను.

బావ — అయ్యో నీయమ్మకడుపుకాలా! విధవారత్నమేమిటిరా
నీపిండాకూడూ?

విగ — (నవ్వుచు) ఓహో! గొప్పవేదాంతివి. నీకామాటకే
యర్థము తెలియదా? 'విధవ' యనగా భర్తపోయినది. 'రత్న' మనగా
శ్రేష్ఠవాచకము. నీవేమాన్ని బట్టి నీవు విత్తంతువులాగున్నావు. నీబోటి

వాళ్ళంతా తలలో కాసూ యిచ్చి వేదాంతం నేర్చుకుంటే, నువ్వు వెండి హుండు చేయించి నీకు కుప్పన యిప్పించినావు. కనుక నీవు నీచులలో శ్రేష్ఠుఁడవైనావు. అందుచేత నిన్ను 'విధవారత్న' మని సంబోధించినాఁ దప్పేమి? నీవు విధవవు కావే మా చెప్పుకు మాత్రాగా చెప్పుకుంటూ. (నవ్వును)

బావ—నీసన్ను నట్టింట్లో కలిసినట్లుయుందిరా చండాలప్పీనుగా-ఊరుకొంటున్నకొద్దీ పేట్రేగుతున్నావే? వెధవ వేషాలాని. ఊః! (ముఖము చిట్లించి) పో-అవతలికిపో! (కసురును)

విగ—(కోపమున) నీవాగ్జాలమిఁకఁ జాలింపుము. అనవాన వని యూరకున్నకొలఁది కారులరచుచున్నావే? నే నెవఁడనో యెఱుఁగుదువా? భగవదంశా సంభూతుఁడనైన విగతాచారిని. సర్వవ్యాపకత్వము వహించి లోకమంతయు గిజగిజలాడించుచున్నది నేనే. దేశమందుగల నానాజాతులవారిని గలుపఁజూచుచున్న మహాపురుని నేనే. సర్వజనాదరణపాత్రుఁడనై ప్రజాపాలన మొనరించుచున్న నేను నీకొక తృణప్రాయునిగఁ గాన్పించుచుంటినిగాఁబోలు. నా సత్త్వమ నీకింకను దెలియనేలేదు.

సీ. గొప్పవారలబుర్ర గొరిగి గుండ్రగఁజేసి
'క్రాఫింగు' లుంచిన ఘనుఁ డెవండు
త్రాగుబోతులఁజేసి ధనము కొల్లగదోచి
జూదగాండ్రనుజేయు చుట్ట మెవఁడు
అంగనామణులచే అంజనశిలకాదు
లూడఁదీయించిన వాఁ డెవండు
ఇంటిలోఁబడియుండు నిల్లాండ్ర బండ్లపై
'షికారు' బంపెడు మహా సరసుఁ డెవఁడు
గీ. దానధర్మాను లుడిపిన దాత యెవఁడు
'పోకిరీ' లకుఁ దోడ్పడు పుణ్యు డెవఁడు

అన్నిటికిఁగూడ నాడి యైనట్టివాఁడ
నేన; సకలంబుఁ జేతునా నేర్పుమీర.

తెలిసినదా? సర్వపక్షములయందునఁ బ్రవేశించి వారలను టకటకలాడించు నిరంకుశప్రభువు విగతాచారుఁడను! అనాచారమే నా ముఖ్యాయుధము. దానికి లొంగనివారు లేరు. ఎంతైనఁ గొందఱు బ్రాహ్మణబృందము లుండిన నుండుదురుగాక. (ఆలోచించి) లేరు. వారు కూడ నా సత్రములలో భుజించుచున్నారు.

బాప—నీవేమోకాని నాయన సత్రాలుకూడాను యీమొగానికే.

విగ—(సగర్వము) నా సత్రములు మీయార్యులుంచిన సత్రములవంటివి కావు. మీ సత్రములన్నియుఁ జాలమట్టునకు నశించినవి. మిగిలినవానిలో నైన నేవేళనోకాని తిండిదొరకుట దుర్లభము. ఇఁక నా సత్రములన్ననో—యీ సేతుహిమాచలపర్యంతమును వ్యాపించి, దేదీప్యమానములై ప్రకాశించుచు దినదినాభివృద్ధి నొందుచున్నవి. నా సత్రములలో స్నానసంధ్యాదుల యక్కర లేదు. మడిగట్టవలెనను నియమము లేదు. వేళకువచ్చినఁ గాని భోజనము పెట్టరను భయము లేదు. ఏసమయమునందైన నాయొద్దకువచ్చినచో నేమికులో తగులో భోజనము పెట్టించెదను. ఏవీ మీ సత్రములలో నిట్టి సౌకర్యములుగలవా? ఆదరణపూర్వకముగ ధనము నిచ్చువారున్నారా? వేళదప్పినచో తిండి పెట్టు నాచారము మీసత్రములం దున్నట్లనఁగలదా? మీ సత్రములు బీదలకేగాని నా సత్రములలో బీదలకేగాక ధనికులకుఁగూడ సమానమే. కావుననే మూఁడువేళలందును జనులందఱుఁగూడ నా సత్రముల నలంకరింతురు.

బాప—(తనలో) ఏమి సత్రపులమ్మా! వీడిసత్రపులు కాలిపోను?

చలా—తుమారా కాఫీహోటలు క్యా మారాజ్?

విగ—అవును. దాని మహాత్వ మెవ్వరు కనిపెట్టఁగలరు. నేఁ జెప్పెద నాలకింపుము.

సీ. సర్వవర్ణంబుల సంకరంబుగఁ జేయ
స్థాపింపఁబడిన సత్రంబుగాదె
పరవిత్తమార్జింపఁ బాటుశాల్పిసమహా
తంత్రసమ్మిళిత యంత్రంబుగాదె
పరిమళసంయుక్త పలుభక్ష్యములఁ గల్గు
మానవబలక్షీణ మాత్రగాదె
చేతులలోఁ గోసిత సంకాశమగు వ
ర్ణంబునమ్మెడి దుకాణంబుగాదె
గీ. వరకులోత్తమునైనట్టి నన్నుబోలు
పరమయోగ్యుల కిది యాటపట్టుగాదె
చాలనభివృద్ధికిఁ దెచ్చు మూలమగును
దసరుకార్యాటల్సు తత్వంబు వింటె

ఇటువంటి మహాసత్రముల స్థాపించి లోకోపకారముఁ గావింపు
చుంటిని. కావునన్, నేను సకలమానవాదరణీయుండనైతిని.

చలా — హాఁ సాబ్. తుమారాపత్రం అచ్ఛాహై. పైనాజాతే
జాన్వేస్ షుషుంఅతానై. అంతాయుందూ — మేరాకపురక్ షుక్రే
కాంకర్నేకు సలాంకరేతో — మేరేకుషునాకహఁసే ఆగానాలో?
కన్నా — మీపత్రం మహార్బాన్ సేనా ఉంది అని — సన్నఘంకా మీ
దాదెబ్బయేసీచెప్తా దేఖో మారాజ్!

కువ — సేవకా! అనవసరప్రసంగ మొనరింపుచు మీరిచ్చట
నుండ వలనుపడదు. మీవచ్చినసంగతి నెఱిగింపుము.

చలా — హుజూర్ రాణీసర్కార్కు సలాంఅమ్మా! నాకేమీ
పనీయుందితల్లీ. మాఅచారి 'రా' అంది నేనువచ్చింది (పిగతాచారితో)
తుమారోకాంబోలోజ్!

విశ—కువలయమాలా! నీవు నాతో ప్రసంగించకపోయినను నేను నీతో మాట్లాడక తప్పదు. అంతమాత్రమున నాకు మర్యాద వాటిల్లదు. ఇప్పుడు డా. భిషగ్వరమూర్తిని జూడవచ్చితిని. ఆయన గ్రామాంతరము వెళ్ళెనని తెలియుటచే నీతో ముచ్చటింపవలసె. విశ్వంభరుని వివాహవిషయమున డాక్టరు భిషగ్వరుఁ డిప్పటివేల తటస్థముగానుండెనో తెలియుఁగోరి మా రాజాజ్ఞపై వచ్చితిని. ఆవిషయము నీకుఁ దెలిసియే యుండవచ్చును.

కువ—(స్వగతము) డాక్టరు భిషగ్వరమూర్తియును, ప్రభాకర శాస్త్రిగారును, గ్రామమున లేనట్లీకుర్రానికెట్లు తెలిసినది. కావున నే యాచండాలుఁ డిక గాతఁడు, వివాహవిషయమై నిర్బంధింపఁబంపినట్లు దోచుచున్నది. దీనికొకయుపాయము కల్పించుకొందుఁగాక. (ప్రకాశముగ) అయ్యా! ఆవిషయము మాటిమాటికి వచింపనేల? నేవలచిన మహాపురుషుండు దేశాటనమునుండి తిరిగివచ్చునేని, మూఁడుమాసములు రుద్రాభిషేకముఁ గావించి, పూజింతునని మ్రొక్కుకొంటిని. ఆవ్రతసమాప్తిగాకుండ వివాహమాడుట దోషమని తలఁచి యిటులఁ గావించితిని.

విశ—విశ్వంభరుఁడు వచ్చి నాలుగు మాసములు దాటినవే? ఇంతవరకేమి సేయుచున్నావు? ఇదంతయు నాటకము కావుననిఁక వారము రోజులుగడువు. ఈలోపున భిషగ్వరుఁడువచ్చి వివాహముఁ గావించెనా సంతోషము. లేనిచో పరిస్థితులు మారిపోవునని తెలియఁజేయుచున్నాను. వివాహమైనపిమ్మట వ్రతపూర్తి చేయరాదా? తిరిగి యెనిమిదవదినమున నిన్ను దర్శింతును. అప్పటికన్నియు స్థిరపడవలయును. (చలాకీసాహెబుతో) అరే! చలాకీ! ఏతమాషా బడాసాబ్‌కు నై బోల్నా సమాల్. (రెండురూప్యములిచ్చి) ఆప్ జాయింగే. (పోవును)

చలా—(సంతోషముగ) ఓహో హో! నీమత్తి సేనాగొప్పవుంది. దునియామే తుమారా అల్లాహై! షాంతు ఘుర్యా-జాకు- ఖానాగినా ఖాకు- ఆప్పై నాసేస్తాంపోకు. (నిష్క్రమించును)

బావ—అమ్మగారూ! ఇప్పటికి నా నెత్తిపైనుండు లోవిచేసెను. ఆభూతంలాగున్న వెధ వెవరో కువలయా?

కువ—అమ్మా! ఏమిచెప్పుదును! ఈపుష్పవతిగానున్న కాంతాసం గికుఁడాపిశాచమే! వాని యుక్తాకారాంధకారగతిఁ జూచితివా? తాను వారము దినములు గడువిచ్చినాఁడఁట. ఏమిచేయుదునో తోఁచదు. వారము దినములకే నా ఈశ్వరపూజకూడ సాంతమగునుగదా! ఎప్పటివలె మూడు మాత్రము పూజ నిర్విఘ్నముగ సాగిపోవుచుండును.

బావ—అలాగేనే. ఆపూజాభారము నాపైని వేస్తూ నిశ్చిం దుకొ. నేనింటికిఁబోయి పెద్దా వేవస్తాను. జాగ్రత్త. (నిష్క్రమించును)

కువ—నాయనా ఈ విచిత్ర లీలలెల్లయు నారాయణుని కా వివాహప్రశంస యేలకావలెను? కటకటా! నీకే నాపితాంతరము ల రాజ్యమాయెనా? దైవమా! వాల్మీకి వ్యాస కాళిదాసాది మహాకవులచే, గానగానంబుల, సత్కావ్యములచే పవిత్రంబుగఁ బరిపాలించిన కల సాహిత్య ప్రపంచ పీఠమై, రామాయణ మహాభారతాది పవిత్రగ్రంథములకు రంగ స్థలమై సమస్తసంపన్నిలయమై, సనాతనధర్మ నిలయమై నాట్యశాలయై వెలుఁగొందిన యీభారతవర్షమునం దిట్టి ఘోరకలి వ్యా ముల సృజింపుచుంటివేల? ఈశ్వరా! ఆపదనుండి రక్షింపుము నన్ను నమ్మిన నాయీపదారవిందము భస్మీభూతమైపోవదా? ఎన్నిజన్మముల కైన నీసుందరపదారవిందధ్యానామృతమును గ్రోలుటయే నా నిశ్చితాభిప్రాయము. (నిష్క్రమించును)



రంగము — 2



శివాలయము

[కుసుమకుమారి, బాపనమ్మ ధ్యానానికి వచ్చి కూర్చుందురు]

బాప — అమ్మాయ్! అంగన్యాస కరన్యాసములు అయినాయా?

కుసు — ఆహా! ధ్యాన శ్లోకములు రాక ధ్యానించుచున్నాను.

బాప — అలాగా, చెప్పుకోనుము:—

(బాపనమ్మ మూడుగు శ్లోకములను క్రమముగా చెప్పును కుసుమకుమారి వెనుకనే చెప్పుకొనును)

"ఓంకారం బిందుసంయుక్తం । నిత్యం ధ్యాయంతి యోగినః
కామదం మోక్షదం చైవ । ఓంకారాయ నమో నమః"

"నమంతి ఋషయో దేవా । నమంత్యప్సరసాం గణాః
నరా నమంతి దేవేశం । నకారాయ నమో నమః"

"మహాదేవం మహాత్మానం । మహాధ్యాన పరాయణం
మహాశక్తిం పరం దైవం । మకారాయ నమో నమః"

"శివం శాంతం జగన్నాథం । లోకానుగ్రహకారణం
శివమేవ పరం దైవం । శికారాయ నమో నమః"

"వాహనం వృషభో యస్య ! వాసుకిః కంఠభూషణం
వామే శక్తిం పరం దైవం । వకారాయ నమో నమః"

"యత్ర యత్ర స్థితం దైవం । సర్వవ్యాపి నమీశ్వరం
యోగినః సర్వదేవానాం । యకారాయ నమో నమః"

బాప — (ధ్యానాంతమున) మంత్రమేనా పావనమున్నదా? శ్లోకాల మొదటక్షరాలే కాదూ. జపంచేసుకో. నేనింటికిపోయి స్నానంచేసి వస్తాను. (నిష్క్రమించును)

[కువలయమాల జపించుచుండుట విక్రమార్కుడు మండపములో ప్రవేశించును]

విక—ఆహా! ఏమి యీమె సౌందర్యప్రభాపటల కిరణనము దాయము నాకన్నుల మిరుమిట్లుగొలుపుచున్నదే!

సీ. పుత్తడిబొమ్మయో పున్నాగకొమ్మయో
కాకున్న కలహంస గమనయొక్కొ
రతిచేతి చిలుకయో రతిసొంపు ముల్లెయో
కాకున్న కలకంఠ కంఠియొక్కొ
కంతునిదంతియో కలువపూబంతియో
కాకున్న కంజాత గంధియొక్కొ
మాణిక్యపులతికయో మారుమోహపురాశియో
కాకున్న కమనీయ గాత్రియొక్కొ

గీ. భువనమోహన సౌందర్యభూతియొక్కొ
కాక విద్యుద్ద్యుతి ప్రభాసికయొక్కొ
దివిజ నటకామినీకుల దీపమొక్కొ
ఏమియునుగాక యీరూప మెట్లు వచ్చు

నాకుం గూడ మనోవికారము గలుగుచున్నదే! మహా మంచి తరుణము లభించినది. యీశ్వరారాధన నాయుద్యమమునకు బాగుగ నుపయోగించినది. ఆ బ్రాహ్మణవితంతువుగూడ సమయమునకు వెడలి పోయినది. (పరికించి) ఆహా! ఏమి యీమె మూఢభక్తి! ఈకాలమున జపతపాదు లక్కరలేని పురుషులు స్త్రీలకే తమ దేవతార్చన నంతయు అప్పగించినట్లు దోచుచున్నది. ఈ స్తంభముచాటున నుండి యీమెచర్యం గనిపెట్టెదను. (స్తంభముచాటునకుం బోవును)

కువ—(జపముం జాలించి) ఓమహాదేవా! దీనబాంధవా! తొల్లి త్రిలోకకంటకులయిన త్రిపురాసురులు తమ ప్రచండ ప్రతాప బాహుబలానికర్యమున లోకముల బాధింప దేవేంద్రాది యమరనాయకులెల్ల

మొఱలిడ వారి ననుగ్రహించి భవదీయ ప్రభావంబున నా ప్రముక్కడి రక్కసుల నుక్కడంపలేదా? ఇప్పుడేలకో యీదీనురాలి యాలాపమాలింపఁజాలకున్నావు తండ్రీ? అనాథనగు నాకీయవసరమున నీకన్న దిక్కెవ్వరు? మహాత్మా! ఆశ్రితాత్ములు ప్రతిదినంబున నన్ను నిర్బంధించుచుండ నీకేల జాలిపొడముట లేదు? మనోవాక్కాయకర్మలచే సేవ నావశ్యమని నమ్మి యారాధించుచున్న నన్నింకెన్నాళ్లు శోధింపఁ దలఁచితివి. దేవా! అక్రూరుల బారికిం జిక్కనచో నీదర్శనమైన లభింపనీయరనుట నిక్కువమని తెలిసియున్నా? ఇదివరకే నామనస్సునకు నాగ్రహము నొసఁగియుందును. నేఁడు నిన్ను విడిచి యరిగిన నాయవస్థ యెట్లుండునో గిరిజావరా! నాకేది త్రోవ?

విగ—(మనసులోనే) ఆహా! శివలింగము నీకు దారిఁజూపుట యెంతయో కష్టము గాదు. ఇటు కదలివచ్చినచో నీకే నిరాతంకముగ దర్శనమిప్పించెదనని మారాజ సౌధమునకుఁ దీసికొనిపోయెదను.

కుమ—(భయకంపితయై) అయ్యా! పరమేశ్వరా! నిన్ను నీయమునటనే నిందించెడి యీపాపాత్ము నాలుక వ్రేయిచీలికలు గావింపలేవా? ఎప్పటినుండి దాపరించుచున్నయీ పిశాచ మిప్పుడే ప్రత్యక్షమైనది. కాని నీదర్శన మిప్పుడు దుర్లభం బగునేదా! కపాలపాణీ! యమపాశబద్ధుండగు మార్కండేయుని గాపాడిన నీతొల్లిఁటి కరుణారసము నాపైఁ జల్లి యీ పెనుభూతంబునుండి కాపాడి నీశరణాగతత్రాణ బిరుదప్రభావమును లోకమున వెల్లడిసేయఁ రాదా?

విగ—(సహాస్యము) ఆహా! ఏమి నీవెఱ్ఱికోరిక! ఆకాలము వేరు. ఈకాలము వేరు. ఈశ్వరవరప్రసాదియైన మార్కండేయుని మహాభక్తియెడ? చపలమానవ స్త్రీవయిన నీభక్తియెడ? అదియుఁగాక నిన్నిప్పుడు గాపాడఁ నీ శిలామయంబగు బోడిలింగము! పాపము! నీవు దీనిని దైవమనియే భావించుకొంటివి కాఁబోలును. నీచే యారా

ధించఁబడువాఁడు సన్న్యాసిగాని సర్వేశ్వరుఁడుగాఁడు. అందులకు నీ కను మానము గలదేని నేనిరూపించెద నాలింపుము.

సీ. ఏలగా భువిలేదు శ్మశానమేగాని
యుండగా బసలేదు కొండగాని
కాలకూటమెగాని కడుపు కూడు లేదు
మణిహారములు లేవు ఫణులెగాని
పావకంబేగాని పాలభాగ్యము లేదు
పూయుగంధము లేదు భూతిగాని
కట్టవస్త్రము లేదు గజచర్మముగాని
ఎక్కగుఱ్ఱము లేదు ఎద్దుగాని

గీ. తిరిపెమెత్తి బ్రతుకు దేవనామంబు లేదు
జాతి లేదు పుట్టు జాడ లేదు
పరమయోగిగాని పరమేశ్వరుఁడు గాఁడు
వెఱఁగు బొందితి పడకు లేదు దాని.

జటాజూటధారియై విభూతి పలుముకొని పన్నగకుండలాభరణాలం లంకృతుఁడై చర్మచేలముగట్టి కపాలముఁ జేతఁబూని, ముల్లోకముల వర్తించుచు బిచ్చమెత్తుకొను సన్న్యాసిని సర్వేశ్వరుఁడని భ్రమించు నీ యవివేకముఁ గని మాడఁదగినదే! అట్టివాఁడు ప్రత్యక్షమై నిన్నుఁగా పాడునను భ్రమను వీడి నన్ననుసరించిరమ్ము.

కువ—మహాదేవా! ఇట్టి దురాత్ములుద్భూతులై లోకమును గూడఁ బాడుచేయుచున్న తరి నీవేల మిన్నకుంటివో తెలియఁ జాలకున్నాను. శంకరా! నీవు భక్తవశంకరుఁడవని వాసిగాంచినది బూటకమేనా? ఈదిక్కుమాలిన యనాథను గనికరింప నుపేక్ష వహించితివేల? స్వామీ! నాపయి దయయుంచి- నిన్ను నీచెంతనే పలువిధముల దూఱుచున్న యానీచుని దుర్భాషలకైన పౌరుషము రా

దొరుచేత? ప్రళయ కాలోద్భాసిత ప్రచండ మార్తాండ సన్నిభుండవై యూఁవిర్భవించి యీ ఖలుని దండింపఁజాలవా?

విగ — ఇంతమాత్రమునకే ఈశ్వరసాక్షాత్కారమైనచో నింకే ముకావలయును? ఎన్నిజన్మలందులుఁగూడ నాపత్సమయముల నీపుడమిలో [illegible] గాపించి [illegible] బూజలొసరింతురు. [illegible] నా [illegible]. లేనిచో బలిమిని గొనిపోవలసి వచ్చును. బాగుగా నాలోచించుకొనుము.

కువ — అయ్యో! దైవమా! ఈపాపమునుఁ [illegible]గూడఁ [illegible] నేమిసేయుదాన? [illegible] నిక్షేపముఁ గటాక్షించి [illegible] సర్వలోకజననీ! [illegible] [illegible] సర్వదేవతలారా! ఆర్త [illegible] అనాథనై, యబలనై [illegible] మీకు వినఁబడుట లేదా? [illegible] దేవతా!

సీ. [illegible]
[illegible] శరణు! శరణు!
[illegible] రమ్యగోపతివాహ
శారదాంబుజనేహ శరణు శరణు!
కాలకూటాహార గజదైత్యసంహార
సర్వలోకాధార శరణు శరణు!
సద్భక్తసుమభూజ సంయమిక్రతుపూజ
[illegible] శరణు శరణు!

ఘోరకలి

గీ. శైలకన్యామనోనాథ శరణు శరణు!
శైలశోభనకుసుమవర్ష శరణు శరణు!
శైలధరపుత్రికాయుక్త శరణు శరణు!
శైలగృహావాస! సర్వేశ! శరణు శరణు!

(కన్నీరు కార్చుకొనును)

విగ — [illegible] నీవు [illegible]? [illegible] మహాత్మ్యమెచ్చోటనుండి [illegible] నిరాకరించెదవేల? పూజచాలించినమ్మ [illegible] ?

కువ — గంగాధరా! [illegible] నమ్మి [illegible] ప్రార్థనగా నిమ్ము [illegible] పాదపద్మముల [illegible] నాను. గౌరీపతీ! [illegible] నిదే నా కడపటి నమస్కారము. (నమస్కరించి)

దండకము — శ్రీమన్మహాదేవ! దేవేంద్ర ముఖ్యామర స్తోమ కోటీరకోటిస్థితానర్ఘ్య మాణిక్య [illegible] బాల [illegible] ప్రస్ఫుర [illegible] భూతదివ్యాంఘ్రిపద్మద్వయా! [illegible] ధ్యాన [illegible] నానావిధానంద [illegible] సత్యసంధ స్మృతే! సర్వలోకైకకర్తా! [illegible] ప్రపంచ [illegible] సర్వ [illegible] ప్రస్ఫుటా [illegible] నానంద [illegible] సమస్తాఖిలార్తే! [illegible] భానో! [illegible]! [illegible]! [illegible]! సత్యసంకల్ప! [illegible]! [illegible] వినోదప్రియ! సర్వేశ! శంభో! మహాదేవ! [illegible]! [illegible] ధాత్రి [illegible] జగజ్జాలమంతే [illegible] పదాంభోజ [illegible]! విశ్వైక [illegible]! నమస్తే నమస్తే నమః.

(ఈశ్వరలింగాలింగనమొనర్చును)

విఘ—(కోపముతో) ఔరా! నిరాధారివని యూరకుంటినని యీ లింగాలింగనము గావించితివి. నిన్నిప్పుడే బంధించి తీసికొనిపోయెద చూడుము. (త్రాటితో సమీపించును)

[శంకర ప్రత్యక్షము]

శంక—హా! [illegible]! [illegible] [illegible] చూడుము నిప్పుడే [illegible] [illegible]. [illegible] తక్షణమునే [illegible].

(కింకరులు [illegible] పోవుదురు. శంకరుడు అతనిని బయటకు తీసికొనిపోవును)

మార—(శివసన్నిధిని) ఆహా! ఏమి నా భాగ్యము! ఫాలలోచనుడు ప్రత్యక్షమాయెనుగా!

సీ. జలధినిషంగాయ కలుషవిభంగాయ
దేవాదిదేవాయ తేనమోస్తు
పన్నగహారాయ భస్మాంగరాగాయ
భానుకోటిప్రభాయ తేనమోస్తు
కరిచర్మవసనాయ కైలాసవాసాయ
ధృతచంద్రఖండాయ తేనమోస్తు
కాలకూటధరాయ కనకాద్రిచాపాయ
సగానత్రిపురహరణాయ తేనమోస్తు
గీ. దివిజనాయకసన్నుతాయ తేనమోస్తు
దృప్తమునిగ్రాంతపదనాయ తేనమోస్తు
దిగ్నినాయకసేవ్యాయ తేనమోస్తు
దీనకల్పకభూజాయ తేనమోస్తు
ఓభక్తవత్సలా! ఆపదోద్ధారకా!

చ. శరణు నగేంద్రచాప! జలజాసనసన్నుత భోగభూషణా!
శరణు హాలాహలాశన విచారవిదూర పినాకధరా!

ఘో ర క లి

శరణు త్రిలోకకంటకనిశాచరదర్పవిదారా! ఈశ్వరా!
శరణు నగాత్మజాహృదయసారసభృంగ శుభాంగశంకరా!

రాగమాలిక — చాపుతాళము

ననుదయఁగనుమీశా । నాసుకృతేశా॥
అఖిలపాపమదవిదూర । అనఘానంద శరీరా।
హర, పురహర, ధరశేఖరవరసుమనస్సదనవిహారా। నను॥
గంగాతరంగతతరంగ । రంగద్భుజంగ శుభాంగ।
అంగజభంగా। కృపాపాంగా। ధృతసారంగ। నను॥

(ఈశ్వర పాదములకు ప్రణమిల్లును)

శంక — అమ్మా! పాలుయుగాంతా! ... మన్నించితిని. నీప్రభావము నీవెరుంగక యేమియెరుగని నాపోలు మూఢు? పరమపవిత్రతా శిరోమణివగు నిన్నెఱుఁగ శక్యమా? కొంతకాలమునకే యామార్గ్గులు శిక్షనొందెదరు. నీవు భయంబునొక్క సుఖంబు చరింపుము. నేను మొదలు వారు నీవంకఁ దేఱిచూడఁజాలరు. కావున నీవు భయంబుడిగి గృహమునకుఁ జనుము.

కువ — (లేచి) సృష్టిస్థితిలయకారణా! నియానుగ్రహముఁబడసిన వారి కేమికొదువగలును? (హారతి బట్టుకొని)

ని రో ష్ఠ్య కం ద ము

జయజయ నగజానాయక!
జయజయఘనశేషహార జగదాధారా!
జయజయ శైలశరాసన
జయజయ కాశీనిశాంత శాంతనిశాంతా.

(తెరవాలును)



రంగము — 1

విష్కంభరోత్థాపనము

[కాలాచారి కూర్చుండును]

కాలా—దేవళ్ళన్నియు నవశకునములె గాన్పించుచున్నవి. నా స్నేహితుని కార్యమునకు దేదేని ప్రతిబంధము గల్గియుండెనా? లేక కలిపురుషుని క్రాగ్రహము జనించెనా? అగత్యముగాఁ విచారించుట వివేకలక్షణము. (ఆలోచించి) విగతాచారి యింత యాలస్యముచేయుట కేమిగతిబు? సేవకుఁడైన వచ్చినట్లగపడుట లేదు. ఇచటికే రమ్మంటినిగదా! కావున సింగ్‌దే వారి రాక నిరీక్షించెదను.

[చలాకీసాహేబు ద్వారమునఁ బ్రవేశించును]

చలా—సలాం. మహారాజ్. (చేతులు వెనుకకుఁ గట్టుకొని నిలుచును)

కాలా—ఏమిరా యెట్లు నిలబడిపోయితివి?

చలా—(పెదవివిరిచి) క్యాబోల్నా సర్కార్. అన్నదాస్కా— ఆయినదాస్కా—బరాబర్.

కాలా—ఆటరాబరేమిరా!

చలా—బోహుత్ రాత్కా—బామ్మపుట్టిందినాబ్!

కాలా—అది యెక్కడ?

చలా—మీ దేవాళంలో-నిజం. నాకేసూసివచ్చింది. మైబాత్ బోల్తా క్యామారాజ్.

కాలా—నీవు దేవాలయములోని కెటులఁ బోఁగలిగితివి?

చలా—ఇగతాసాకి తిస్కే పోయిందిసాబ్.

కాలా—తదధికారులు నిన్నుగూడ లోనికిఁ బోనిచ్చిరా?

చలా—ఆఁ. అకడాతగిలింది పేసీ—కానీ—ఏక్ బాత్ బోలేస్తు. అంటే హిందూన్ అంతాగూడా రంజాస్కే పంజామీఁదక్కే.

(వేలుకి ఋచుకొనును)

కాలా — చెప్పుము. మీజాతి తామసలక్షణ మెట్టువంటిది.

చలా — (చురుకుగా) పఠాసాబ్ లేకపోతే యేంటిమాకీ — మీరంతా మాపిల్లకీపూస్తే లెంటూలేము. కాని మనముష్టే టెంటా వుంటేసాబ్? "హిందూముసలంయూనిటీ" కిదిగయేశాబ్? అయినా జోలేమై. అప్పు-సబ్బి, "జాన్ జీ జాన్ జీ" యన్నమాటా తప్ప హద్దూ లేకపోయింది. మీరాక్తే యంత కష్టం ఉండేశో హైజాతానై అని బయటూ సూసున్నాం.

కాలా — నీ వెట్లయినఁ గార్యనిర్వాహణసమర్థుఁడవు. తరువాత?

చలా — లోనానమాసాకం కిస్కూ పోవాలా? ఆసామి, యివ్వతలా సావడీ మేపడీఉంది, నైపుర్కూ తీస్కూవచ్చింది. జోడీరాత్రీ బొమ్మపుట్టింది- నాకీవగాసిందిబస్.

కాలా — ఇప్పుడతఁడెచ్చటనున్నాఁడు?

చలా — మీదగ్గ నాస్కీ వస్తూదిసాబ్! (పరికించి) ఏదేఖో సాబ్ ఆతాహై ఆయుష్షీ షేనాఖుసాంఘహుండి. కైభూవా స్తేహం కుమాలుం నై.

[విషాదముగ విగతాచారి ప్రవేశించుచుండును]

కాలా — (విగతాచారి నెవరఁగొని) మిత్రమా! ఎన్నడెరుంగని విషాదమును సూచింపుచుంటివేల?

విగ — (నిట్టూర్పువిడిచి) వయస్యా! ఏమిచెప్పుటకును నోరు రాకున్నది. మనము దైవోపహతుల మైతిమి. దైవముగూడఁ బ్రతికూలించినచో మానయత్నము లేలఫలించు? మిత్రమా! ఆవృత్తాంతము జ్ఞప్తికి వచ్చినపుడెల్ల మేను గంపించుచున్నది చూడుము. (వడకును)

కాలా — నిశ్చయము. ఆసీనుఁడవు గమ్ము. చెదిరిపోయిన నీ ధైర్యముఁ జేరఁదీసికొనుము. పిమ్మట ముచ్చటించవచ్చును.

(కూర్చుందురు. చలాకీసాహెబు ప్రవేశించును)

చలా — మారాజ్ దర్గ నాస్కీ మెవరో, గేట్కీ కాపాలావుందిసాబ్.

కాలా—లోనికిఁ దీసికొనిరమ్ము. (చలాకీసాహెబు పోవును) విగతాత్మా! నేఁడన్నియుఁగూడ నపశకునములే గాన్పించినవి. దాన నమంగళశ్రవణము గలుగునని సంశయముగానేయున్నది. పోనిమ్ము నీవేల వ్యధాశ్రమఁ బడియెదవు? డాక్టరు వచ్చువరకు వేచియుండిన మనకు నష్టమేమి?

విగ—వాం డ్రేకుడ్రుఁ బన్నుటకై పోయినాఁడో యోచింత వలదా? ఇంతకాల మాలసించుటకు వానికేమిపని యున్నది?

[చలాకీసాహెబు దండనాధికారితో ప్రవేశించును]

చలా—ఆయనామా రాజా వుంద యిపుడు దేఖో?

(కాలాచారిని చూపును)

దండ—అయ్యా! విశ్వనాథరా! అభివాదము. (నమస్కరించును)

కాలా—(నమస్కారమందుకొని) అయ్యా! మీరెవరు? ఏపనిపై వచ్చితిరి?

దండ—నేను సదాశివచక్రవర్తి కొలువునందు దండనాధి కారిని. మీరుయి త్తరముఁ బంపఁగా వచ్చితిని. (ఉత్తర మిచ్చును)

కాలా—విగతా! దీనిని జదువుము. (లేఖ నిచ్చును)

విగ—(లేఖఁజూచి) "విశ్వంభరునకు—నికీయుత్తర మందిన వెంటనే మాదండనాధ కారితోఁగూడ రావలెను. నిరాకత్యావసరము.

సదాశివచక్రవర్తి"

ఇదియే యిందలిలోని విషయము.

దండ—అయ్యా! ఆలేఖఁ దమ కన్యలచేఁ బంపిన నాలసింతు రని నాచేఁ బంపినారు. పిమ్మట మీచిత్తము.

కాలా—(ఆలోచించి) అయ్యా! నేటిరేయి మీరిట నుండుఁడు. రేపు మనము వెళ్లవచ్చును. సేవకా! వీరికి వసతిఁజూపుము.

దంష్ట — నాకు శలవు దయసేయుఁడు.

(చలాకీ సాహెబుతో పోవును)

కాలా — విగతాచార్! ఈ యుత్తరమున కర్తవ్యమేమి?

విగ — భీమసింగుఁడును, శాస్త్రియు నచటికిఁ బోయిరని తోఁచుచున్నది.

కాలా — పోయిన మనల నేమిసేయఁగలరు?


విగ — మనపై నేదేని కుట్రఁబన్ని చక్రవర్తి చెవి కెక్కించి యుందురు. దాని నివమరయుటకై మీరు వర్తమానింపఁగూడదా?

కాలా — ఇంతకును విశ్వాధరుఁడు తిరిగి వచ్చినఁగదా మన కేదేని హాని తటస్థించుట. కావున మనము బోయి చక్రవర్తిని దర్శించుటయే యుక్తమని తోఁచుచున్నది. మనమిపుడు పోవనిచో మనంతట మనమే యనుమానాస్పదుల మగుదుము.

విగ — అటులనే చేయవచ్చును. కాని — దండనాథిగారితో ముచ్చటించి సమ్మైకఁ గీతకము నొనరుచుకొనుటా ప్రయత్నించెదము రమ్ము.

(నిష్క్రమింతురు)

చతుర్థాంకము





ఘోర కలి



పంచమాంకము—రంగము 1



కలి కొలువు ప్రారంభము

[కలి ప్రభృతులు ప్రవేశింతురు]

కలి—మాయా! నేఁడు పగటివేషధారు లాలసించి రేల?

మాయా—స్వామీ! నేఁటితో పగటివేషము లాఖరనియు, మిగిలినమారువేషముల నీదినమున నేమాపుదుమనియు నిన్న నాతోఁ జెప్పినారు. నేఁడు మారువేషములు రావలెను గనుక కొంత యాలస్యమాయి యుండును.

కలి—ఆహా! మిక్కిలి చక్కనివేషములు. వట్టుపగ లీకంటమట్టే కొట్టంజాలు నేర్పరులు. మాదినకాలందు నాశ్చర్యముగనున్నవి సుమా?

మాయా—(ఆలకించి) అదిగో సవారీచప్పుడు వినవచ్చుచున్నది. వేషము వచ్చుచున్నదిగాఁబోలును.

[నిశానీతో ప్రతాపసింగ్, మహారాజవేషమునఁ బ్రవేశించును]

ప్రతా—(సభను విలోకించి) సెబాష్! నేఁటిసభ మాకానందమును గలిగించుచున్నది. (పరికించి) మాశాస్త్రి యింకను రాలేదు గాఁబోలు. (కూర్చుండును)

[పిచ్చిశాస్త్రులు వేషమున ప్రభాకరశాస్త్రి శిష్యునితోఁ బ్రవేశించును]

పి॥ శా—స్వస్తి సమస్తరాజన్య మకుటాలంకృత దివ్యచరణా! ప్రతాపాభరణా! (కలిమొగంజూచి) స్వస్తి మాయావి [illegible] సేవిత నిజబలశాలి కలీ! స్వస్తిరస్తు

కలి—బ్రాహ్మణోత్తమా! దయచేయుఁడు. పీఠముఁ జూపును.

ప్రతా—శాస్త్రిగారూ! క్షేమముగనుంటిరా?

పి. శా—స్వామీ! వచ్చేది ముసలితనముగదా? లోపలికి పోయే ముద్దేగాని—బయటికి వచ్చే ముద్ద లేదుగదా? అన్నమునిూద నరోచకము పుట్టనే లేదు—అక్షరమైనా తే పారవేయుటకు వాసనే లేదు. ఏదో పెద్ద పనసకాయంత ముద్దకు—బానెడు పప్పు—వెళ్ళికెలెత్తు కూర—గుమ్మడికాయంత వచ్చడి—కడివెడు పులుసు—తోలి పెట్టుకున్నంత మరీ—మళ్ళీ పెట్టుకున్నంత మారూ—మారు పెట్టుకున్నంత మజ్జిగలోకి—ఆపైన వారు పెట్టేదియింత—నేనడిగి పెట్టించుకునేది మరియంత. ఇది నాతిండిపరిమితి. అంతె కెక్కువతింటే దెయ్యపు తిండి—తక్కువతింటే పిట్టతిండి. కనుక నదే యుత్తమపురుషప్రమాణముగా యున్నది. ఇఁక నా శరీరప్రకృతి చూస్తే—తింటే అనూనం- తినకపోతే నీరసం—మా చేతులు వెనక్కి వచ్చాయి—మా కాళ్ళు ముందుకొచ్చాయి. కాళ్ళు తడబడుచున్నవి—పళ్ళు ప్రవాహాముల సంగమించుచున్నవి. ఎదురుగానున్నా యే మోగాని—గోడచాటుదేదీ కనుపించడం మానేసిందిగదా! శరీరపాటవం యిలావున్నది. ఇట్లాగున చెబితే మీకు నవ్వులాట—నాకు ఏకులాట. ఇంకానేను పిచ్చి శాస్త్రుల్లంటారు. కాని నాకు పిచ్చియెక్కడిది? ఏదో నాయనా! ఇలాగే అందరాయుర్దాయము పోసికొని తుమ్మెదుక్కలాగ తిరుగుచున్నాను మరి.

శి—గురువుగారూ! రాజుగారికి పంచాంగము చెప్పకుండా ఏదో సోది చెపుతున్నారేమిటండీ. ముందు పంచాంగం వినిపించాలండీ!

పి. శా—వీఁడొకఁడు నాపాలి యమదూత. అయితే శిష్యా! ఈకాలంలో పంచాంగం వినే ప్రభు వెవఁడ్రా? పోసి ముందుకు చెప్పవూ! రా. చూసి చెప్పమరి. (పంచాంగముకట్ట విప్పుచూపును)

శిష్యు—నే చెబితే బాగుండదండీ. పైగా ఆ తెన్నుగొంకెలు నాకు తెలియవు.

పి! శా—నీకు తెన్నుగే తెలియదు. అంకెలెలా తెలుస్తాయి. నేనే చెప్పుతుంటాను గాని విను. (పంచాంగముఁ జూచును) "స్వస్తిశ్రీ విజయాభ్యుదయ శాలివాహనశక వర్షాః 1847 కలియుగాబ్దాః 5026 ప్రభవాదిగతాబ్దాః 59 అగు నేటి తందనసాను సంవత్సర తక్కిటిబిక్కిటి మాసం, అరువది నాలుగవ తేదీ, పైత్యశుద్ధ తడియా మంగళవారం, సూర్యోదయ మైనతరువాత రేపటివత్రము ఘొమ్మనిన్నరావరకూ ముహూర్తి కామువ్వీపం ముక్కాణి-అశ్వనిఅరనై పదకొండున్నరా వరకూ అరవీసం, అయింద్రమాపెన్నరా- లబలబాకరణ మారుంబరకాపోగా గతిలేనికరణం ప్రవేశంమీద వర్జము రాత్రి పదకొండుఘంటలాప్రాంతాపవ్వసముస్నా- తెల్లవారి చూబెకుసిళ్లతో శుభ్రంగా వదిలిపోవడమున్నా జరిగితీరును. ఇటువంటి శుభదినమందు-అనగా—తందననామ సంవత్సర తక్కిటిబిక్కిటిమాస మరవై నాల్గవ తేదీ పైత్యశుద్ధ తడియా మంగళవారంరోజున, తెల్లవారో, మధ్యాహ్నమో, సాయంత్రమో, విషమలగ్నమందు ఎవరేపని తలపెట్టినా నిర్ధూమధామమగుట నిస్సందేహము" శిష్యా! ఇకీవేళ బహు శుభప్రదముగా నుంచుంది రా?

శిష్యు-దిక్కులేని దిమ్మరులకందరికీ దివ్యమైనదినమిది. కాదండీ?

పి! శా—అది గాదురా! నిప్పువంటిలగ్నము. కొరవివంటిదినము. వల్లమాలిన తిథి. లజ్జలేని నక్షత్రము. ఈవన్నీ కలిసేయిరాయీవేళ.

శిష్యు—అయ్యా! మీరేమి చెప్పుతున్నా యిలాగే చెబుతారండీ. పంచాంగం మానేసి, పురాణమేదైనా శలవియ్యండి. రాజుగారు సంతోషించేలా చెప్పితే బహుమతీ దొరుకుతుంది.

పి! శా—పురాణశ్రవణమునకు పురుషోత్తముఁడేడి రా? పోని నువ్వాడిగేవు కనుక—కాశీమహాత్మ్యం చెప్పెదను. కమ్మగా విను. కాశీపట్టణమంటే—కైలాసమన్న మాట. ఎలాగంఛావా? ఇదిగో విను.

సీ. కైలాసపురికిని కాశికాపురి సాటి
గగనస్రవంతికి గంగ సాటి
విఘ్నేశునకు దుండి విఘ్నేశ్వరుఁడు సాటి
రహిఁకుమారునకు భైరవుఁడు సాటి
ప్రమథవర్గములకుఁ బాశుపతుల్ సాటి
సురలకు నిచటి భూసురులు సాటి
ఆదిరాట్పుత్రికి నన్నపూర్ణమె సాటి
హరునకు విశ్వనాథుఁడు సాటి

గీ. అందు వృషభేశ్వరునకిందు నంది సాటి
చాటుచున్నవి శ్రుతులు మా జగము లందు
నిదియె భూలోక కైలాస మెంచిచూడ
వేయునేటికి నో శ్రీ వెంకటేశ!

అయితే అబ్బాయోయి. అన్నీ బాగా చెప్తున్నాయి కానీ— గంగాదేవికి కష్టమేస్తుందిరా నాయనా. ప్రాణం మీదొచ్చి పడ్తుంది. తరువాత సాగరుం డెందుకు? అబ్బ—అగాధంత బాగుందికాదురా

శిష్యు—ఏమో నీయిష్టం?

శిష్యు—పోని భాగవతంలోగాథ చెప్పండి?

పి శా—ఓ. అలాగైతే కావలసినంతగాథ—కృష్ణునిచరిత్ర కంత మెక్కడరా?

శిష్యు—శాస్త్రులుగారూ? కృష్ణుఁడు దొంగవాడు. చిన్నప్పటి నుంచీ—వెన్నఁదిని బ్రతికేఁడు. కనుక వానిచరిత్రకూడా వెన్నలాగ చప్పగా వుంటుందన్నారు కాదండీ మొన్న?

పి శా—అబ్బో! పిచ్చిశాస్త్రిగదా!, అన్నిటికీ "ఊఁ" అని పిడ్డామనుకుంచున్నావురా కుర్రకుంకా! ఆమహానుభావుఁడుతిన్న వెన్న తత్త్వము వినుమరి—

సీ. క్షీరవారాశిలోఁ జెలఁగుచుండెడు వెన్న
తినకుఁ గన్నై పుట్టి తనరు వెన్న
కాలానలజ్వాలకైనఁ గరుగని వెన్న
గురుతపోఽనలమునఁ గరుగు వెన్న
జ్ఞానచక్షుస్సుచేఁ గానఁగాఁబడు వెన్న
జడమతులకుఁ గనఁబడని వెన్న
దురాత్మచరులకుఁ దూరస్థమగు వెన్న
పరమభక్తులకు చేఁబడెడు వెన్న

గీ. ఎల్లజగములఁ దాఁదేజరిల్లు వెన్న
వెలుఁగులకు నెల్ల వెలుఁగయి వెలుఁగు వెన్న
వెన్న మాహాత్మ్య గరిమ నీ వెన్నఁగలవె
వేయిజన్మములకుఁ గూడ వెఱ్ఱివాఁడ.

అటువంటి వెన్నరా శ్రీకృష్ణుఁడు తిన్నది. (కలిని సమీపించి) ఏవా? శలవైతే యేలినవారి చేతిసాముద్రికముఁ జూడఁగలఁడంటి వీఁడు. జ్యోతిషమంతా నాసామ్మ్యో.

కలి—అవశ్యముగఁ జిత్తగింపుఁడు. (కుడిచేతినిచ్చును)

పి| శా—(చేతిని బట్టుకొని) ముందు, లగ్నము గట్టుకొననిండు. మేషము మేకలలో నున్నది, వృషభ మెద్దులఁజేరినది. మిథునము దంపతుల నాశ్రయించినది. కర్కాటకము పరిమళ్ళబొత్తులలో దూరినది. సింహ మడవుల పాలయినది. కన్య భోగమువారింటిలో తెయితక్కలాడుచున్నది. తుల వాషాహుకారుచేతిని బట్టుకొన్నది. వృశ్చికము పిడకలకు దెక్కినది. ధనస్సు 'మద్రాసుమ్యూజియం' లో గోడను వ్రేలాడఁదీయఁబడినది. మకర మీనములు మహాసముద్ర మధ్యస్థములయినవిగదా! ఇఁక కుంభము మాత్రము మనకు మిగిలినది.

ఓకలిప్రభో! రాశులన్నియు స్వస్థానములలోనే యున్నవి. (ఆలకించి) ఎవరావచ్చువారు?

[దాక్షిణ భిషగ్వరుఁడు మందులవాని వేషముతోఁ బ్రవేశించును]

పాట:—మందులోడనయ్యా-నా-మహిమ సూడు మయ్యా! మం॥
సొవ్వన్నా దేశాలు-శనగశనగ జేసిసి
మెప్పొందించివచ్చినట్టి-కుశ్వసాయి పేరుగల॥ మం॥
ఇలవ తేంసూలికలు-మేనమేలుగలవునాకు
యేలికా! పరీక్షనిత్తు-ఏదో తోసిన కాడ్కి॥ మం॥

మం—సలాం! రాజా! సలాం. (చేతులుఁ గట్టి నిలువఁబడును)

పి। శా—ఓరీ! నీవేదేశమునుండి వచ్చితివిరా?

మందు—ఓరప్పా! నాకో దేశమేటి!—కాశ్మీర, బర్బర, ఘూర్జర, నేపాళ, బంగాళ, కేరళ, పాంచాల, కోసల, కుంతల, మిథిల, కాంభోజ, ఘోటక, బాహ్లీక, పాండ్య, శకద, పుళింద, మగధ, నిషధ, సాముద్ర, ఆంధ్ర, వత్స, మాత్స్య, విదేహ, మహారాష్ట్ర, సౌరాష్ట్ర, లాట. కర్ణాట, చోల, మరాట, కరాట, నైరాట, సౌవర్ణ, సాళ్వ, మాళవ, కేకయ, మలయ, విదర్భ, వంగ, కురు, కొంకణ, కోంకణ, సింధు, యువన, ఆదిగాగల యాబదియారుదేశంబుల సూసినోడనయ్యా నేను.

పి। శా—నీయొద్ద నేమిచిత్రములుగలవురా?

మం—నాను మందులోడను. నానన్నీ సెయ్యగలను. క్షుద్రశాంబర, మహాశాంబర, చింతామణి, వక్రతంతు, రక్తతంతు, శల్యతంతు, మాంసతంతు, చర్మతంతు, పాదతంతు, పక్షితంతు, మొదలుగాగల తంతుమూలక ప్రయోగాది మాయాకృత్య కౌతుక కిరాతక చౌషష్ఠి విద్యాదులున్నూ, భూతశుద్ధి, యంతశ్శుద్ధి, బహిశ్శుద్ధి, యంతర్మాతృక, బహిర్మాతృక, శ్రీవిద్య మహావిద్యాది సప్తకోటి మహా

మాంత్రి సకల యంత్రతంత్ర మంత్రప్రయోగాదులున్నూ స్థావర జంగమా దుల సప్తదిగ్బంధనజేసి శుద్ధజనసికలుగా పరిశోధించి తెచ్చిన మహౌషధ నయ్యా సామి. మరిన్ని—మంత్ర స్తంభన, యంత్ర స్తంభన, తంత్ర స్తంభన, మొదలగు దశవిధ స్తంభనలున్నూ, ఇంద్రజాల, మహేంద్ర జాల విద్యలున్నూ-నాను సెప్పినట్టినవలసిందే బాబూ!

పి॥ శా—(స్వగతము) ఔరా! ఇటువంటి మహాశక్తులన్నియు మచ్చునకైనఁ గనుపడవుగదా! ఆశ్చర్యవర్తనా! ఇంక చేతనే స్త్రీప్రతిభ భగ్నమై పరులు పాలైనది.

కలి—ఓరీ! నీయొద్ద సంజీవ్యాదియుండుదు మూలికలుగలవా?

మం—సామ్యా! ఫగ్గెలామత నా సేతిగాదు కా వొంగిస్తే పరీక్షిత్తాను సూసుకోండి. (సంచినుండి మూలికలఁదీసి) సిత్తగించండి. ఇదిగో సంధానకరణి. యెంతతెగేసినాసరే—యిది సూపట్టేటప్పటికి— యెగిరిపోవాలన్నమాట. (చేతిని కోసినట్లభినయించి, పైన వేరురాసి చూపి, కలిచేతికిచ్చును)

కలి—(ఆశ్చర్యమునఁ బరీక్షింపుచు) ఆహా! నేటికింకను మహాత్తు మహామూలికల నాశ్రయించి యున్నదనుట నిస్సంశయము గదా!

మం—(మరియొకటిదీసి) సామీ! యిదిగో సమ్మోహకరణి. దీనోసన తగిలిందా-సవవాళ్లూ కుంగిపోవాలన్నమాట. (కలి కిచ్చును)

కలి—నిశ్చయమేనా? దీనికేమైన విరుగుడు గలదా?

మం—(ఇంకొకమూలికఁదీసి) ఇదో దాని యిరుగుడు. దీని పేరు సంజీవకరణి. పళ్లు గిట్టగరిచి—కళ్ళుతేలేసి, కోపగించి నచ్చినోడేనా సరే-దీనిదెబ్బతో లెగాలన్నమాట. సిత్తగించండి. (కలికిచ్చును)

కలి—ఇవి మాకు పరీక్ష నిచ్చునా?

మం—మేలినోరు చిత్తగించండి. (కలి సమ్మోహనాకరణిని బీల్చి నిశ్చేష్టుఁడై పోవును. వెంటనే శాస్త్రియు, మందులవాఁడును వానిని బంధించి జైలుతాళమును దీసికొనుచుందురు)

మాయా—(కత్తిదూసి లేచి) అరే! దురాత్ములారా! ఎంత ద్రోహమునకు సాహసించితిరి. మిమ్మిప్పుడే యమసదనమున కనిపెద.

ప్రతా—(కత్తిదూసి యెదుర్కొని) ఓసీ! కలుషాధమా! అసహాయుఁడగు విశ్వంభరుని చెరయందునిచి బాధించినదానికి ఫలమిదే యనుభవింపుము. (మాయావిని గుచ్చిఁగూలద్రోయును. మిగిలినసభికులు పలాయితులగుదురు. ప్రతాపసింగు మాయావినిగట్టివైచును)

పి. శా—స్నేహితులారా! మనము వచ్చిన కార్యము సఫలమయినది. ఇఁక నాలసింపక విశ్వంభరుని చెరవిడిపించి, సదాశివ చక్రవర్తికడకుఁ బోవలెను. అతఁడే వాటికాదుర్మార్గులఁ జెరలోఁ బెట్టియుంచును. వీరల నిచటనే చెరయందునుతము.

మం—అగును మనము వేగిరపడవలయును.

ప్రతా—శాస్త్రివర్యా! నీప్రజ్ఞ యసాధారణముగదా!

పి. శా—ప్రతాపా! ఇదంతయు నీయూలమునఁగదా కొనసాగినది. దానోపాయము బాగుగఁ బ్రయోగించితివి. రండు. కర్తవ్యమునకుఁ గడంగుదము. (నిష్క్రమింతురు)



రంగము — ౭



విశ్వంభరుని జైలు

[ప్రతాపసింగు, శాస్త్రి, మందులవాఁడును ప్రవేశింతురు]

పి. శా—ప్రతాపా! నీవుపోయి విశ్వంభరు నిటకుఁ దీసికొని రమ్ము. మువ్వుర మొకేసారి యగుపడిన, సంతోషాతిరేకమున నతనికేదైనా మోసము వాటిల్లవచ్చును. (తాళముచెవి నిచ్చును)

ప్రతా—(శాళముదీసి) అయ్యా! విశ్వంభరా! నీయురాతుల
బరాజితులఁగావించి, నిన్నా దోష్యానిపోవ, డాక్టరు భిషగ్వరమూ
ర్తియు, ప్రభాకరశాస్త్రిగారును వచ్చి వేచియున్నారు. కావున-

విశ్వ—(బయటకు వచ్చి ప్రతాపసింగును కౌగలించుకొని)
మిత్రమా! సమూలమునఁగదా నామిత్ర పునర్దర్శనభాగ్య మబ్బినది.
ఏరీ! నాప్రాణదాత లెచటనున్నారు?

ప్రతా—(శాస్త్రిని డాక్టరునిజూపుచు) అదిగో! నీరాక నిరీ
క్షించుచు నచట వేచియున్నారు.

విశ్వ—(వేగముగఁబోయివారిపాదముల కెరగి)మహాత్ములారా!
నన్నుగాపాడుటకై, మాప్రాణముల ధారవోసిన మీఋణమును
నేనెటులఁ దీర్పఁగలను?

పి. శా—విశ్వంభరా! గతించినదానికివగవంబనిలేదు. లెమ్ము.

మం—మిత్రమా! విధాతవ్రాత నెవరు దాటఁగలరు? లెమ్ము.

ప్రతా—ఆర్యా! దైవికమునకుఁ దపింపఁదగునా? లేచి వారి
యనుమతి ననుసరింపుము.

విశ్వ—(లేచి) పరోపకారపారీణులారా! మీరొనరించిన మ
హోపకారమునకు నేనే సంతోషాన్విత హృదయపూర్వక సమస్కార
సహస్రములు. (నమస్కరించుచు)

గీ. పరులరాజ్యంబునందునఁ బాల్గువడెడు
నాకునై రూపములమార్చి నాదుచెరను
బాపి కాపాడినమహానుభావులార!
భవ్యగుణులార మీకివే వందనములు!

పి. శా—విశ్వంభరా! నీకృతజ్ఞతను వెల్లడించుట కిదిసమయ
ముగాదు. మనమిచట నాలసింపక వెంటనే చక్రవర్తికడకుఁబోయి యచటి
దుర్మార్గులశిక్షింపజేయవలెను. కావున శీఘ్రముగ మనమిక పురి జేరుదము.

(అందఱు నిష్క్రమింతురు)

పంచమాంకము





ఘోరకలి



షష్ఠాంకము—రంగము 1



న్యాయస్థానము

["లాబుక్సు" తో కాముకయ్యరును, లోభస్వామియు ప్రవేశింతురు.
పిమ్మట సదాశివచక్రవర్తి ప్రవేశించును]

బెంచిక్లార్కు—(లేచి) Os No. 42 of N. for arguement Mr. Lobhaswamy and Mr Kamukayyar.

లో & కా—రెడీ. యువరానర్.

సదా—Go on Mr Lobhaswamy

లోభ—అయ్యా! నేను చెప్పఁబోవునది కోర్టువారు సావధానచిత్తులరై యాకర్ణించెదరని నమ్ముచున్నాను.

నంబర్ వన్. ప్రభాకరశాస్త్రిగారు రాజపురోహితుఁడు. డాక్టరు భిషగ్వరమూర్తి రాజకుటుంబవైద్యుఁడు. వీరిరువురును విశ్వంభరుని చిన్ననాటనుండియు నెరిఁగియుందురు. పైగా కువలయమాల త్రికరణశుద్ధిగా విశ్వంభరుని ప్రేమించిన వనిత. కాబట్టి యామెకతని స్వభావము పూర్తిగా తెలిసియుండును. వీరుముగ్గురును గూడ సన్యాయమునకొడిగట్టువారు కారు. అందుచేత, వీరిమాటలువిశ్వాసనీయములు.

నంబరు టు. డాక్టరుభిషగ్వరమూర్తి, కువలయమాలనిచ్చివివాహముచేసెదనన్నపుడు-ఆయన గ్రామాంతరము బోయినపుడు. వివాహవిషయమై యామెను నిర్బంధించుటచే వారలే యనుమానాస్పదులైనారు.

నంబరు త్రీ. విశ్వంభరుని స్వయముగా చూచి, యాయన ముద్రాంగుళీయకమును దెచ్చిన ప్రతాపసింగుని సాక్ష్యమున్నూ, ఆటవికుడగు భిల్లుని సాక్ష్యమున్నూ ప్రబలనిదర్శనములై యున్నవి.

నంబరు ఫోర్. తాను తిరిగి రాజ్యమునకు వచ్చినప్పటికి నిండు ద్రవ్యముతోనున్న రాజభాండారమును నాలుగుమాసములలో ఖాళీ సేయుట విచారింపవలసియుండుటయేగాక యనుమానాస్పదము.

నంబరు ఫైవ్. దుస్సహవాసము, దురాచారము, దుర్వ్యయము మొదలగునవి బాగుగ నలవడినవి. స్వభావము మారిపోయినది పై కారణములచే నిప్పుడు రాజ్యము చేయునతడు మాయావేషధారి కాని నిజమగు విశ్వంభరుడు కాడని కోర్టువారికి మనవిజేయుచు, న్యాయమును దయసేయ ప్రార్థించుచున్నాను. (కూర్చుండును)

సదా—Well go on Mr. Kamukayyar.

కాము—(లేచి పొడుముబీల్చి నత్తిమాటలతో) అయ్యా! క-క-కలిచెప్పగా—స్వీరందరు వి-వి-విశ్వంభరుని కొల్చువచ్చి వ్వాడి గు-గు-ట్టంతానల్లా తెల్సికొన్నింది అందుకు-వాణ్ణిర-ర-రాజ్యమునుండి తీసేడగ్దేశంతో-వీర్వారు ఒక్కటేమాదిరి ఎ-ఎ-య్యెవిడెన్సుసొల్లింది. అదిద వీరిశక్తి తెలుస్తుంది.

నంబరు టు. విగతాచారి కు-కు-క్కవలయమాలకు నిర్బంధించియుండింది లేదు. ఊరికే అడగడానికి పోయింది. అట్లు చేసిందిపో- ఆమె మె-మె-య్యేలు ర-ర-రాజునకు వర్తమానించియుండియుండకూడదు?

నంబరు త్రీ. ప్రతాపసింగుగూర్చి, వయనం య-య-య్యారికి వల్లాతెరియుం? వాణ్ణి వ్వీరేయట్టిమాదిరి న-న-న్నాటక మాడవలసిందిగా చెప్పియుండింది. జైలులోని విశ్వంభరుడికి ప్ర-ప్ర-ప్రతాపసింగ్ బంధువుడుడ ఉందియని భిల్లుడు సాచ్ఛం సొల్లియుంది. కాబట్టి

ప్రతాపసింగు స్త్రీలోలుఁడుగ నిశ్చయం అయియుండె "ఇన్నోసెంటు పీపుల్" భిల్లుఁడుచేత మ్యోట్లాగాని సాక్ష్యం ఇప్పించవచ్చు.

నంబరు ఫోర్. మనిషియొక్క నడవడిదా- మొ-ర్యోల్ల కాలం ఒకటేరీతి మాదిరి ఉండియుండదు. మారిపోవుట కవకాశం ఉండింది. వి వి-విశ్వంభరుఁడు దేశంతిగ్గి వచ్చినందుకు- కష్టసుఖములుగ పల్లానాటి యుండింది. అదుకోసరం బీదలకు బాక్కసమునుండి దు-దు-దుడ్డు మెత్తి విశేషఖర్చు చేసియుండవచ్చు.

నంబరు ఫైవ్. పోనీ..ఏడుమూయావిశ్వంభరుఁడైతే వి-ని-నిజం విశ్వంభరుఁడుగ- మ్యొచట ఉండింది?

ఈసమాచారంబట్టి-వి-వీరగంధము- కలిప్రేరితులని రూఢి అయి యుండె. కలిరాజునకుగ ర-ర-గ్రాజ్యము వచ్చుటకు వి-వి-వీక్షకరాయ వచ్చింది. కాబట్టి కో-కో-కోర్ట్సువారు బాగ విమర్శించి, న్యాయం దయచేయ కోరుకుండింది. (కూర్చుండి "లాయుక్కు" చూచుచుండును)

లోభ—(లేచి) కోర్టువారికొక మనవి. మిస్టర్ కాముకయ్యర్, వికటాచారి కువలయమాలను నిర్బంధింప లేదని చెప్పినాడు. అయితే, దేవాలయమున జరిగిన సమాచారమును చెప్పుమనగా వికటాచారి శంకించికంపింపనేల? రెండు- నిజంవిశ్వంభరుఁ డెచ్చటనున్నాఁడని చెప్పి నాఁడు. కోర్టువారు పిలిపించినచో వతఁడుగూడ రాఁగలఁడు.

(సేవకుఁడుపిలుచును. విచారముగ విశ్వంభరుఁడు ప్రవేశించును)

సదా—అయ్యా! మీ రేనాకలిచే చెరఁబెట్టఁబడినది?

విశ్వ—చిత్తము.

సదా—ఇపు డిచటి కెట్లు రాఁగలిగితిరి?

విశ్వ—నాకులగురువైన ప్రభాకరశాస్త్రిగారి కరుణాతిరేకము వలన, నాకుటుంబవైద్యుఁడగు డాక్టరు భిషగ్వరమూర్తియొక్క దయాతి

శౌర్యమునను, వీరియువురికన్న నెక్కుడగు ప్రతాపసింగుని కళాభిమానముచేతను చెరవిముక్తినొంది మిమ్ము దర్శింపఁగలిగితిని.

(సదాశివమూర్తి తీర్మానమును గుమస్తాకివ్వగా "బెంచి క్లార్కు" దానిని పైకిచదువును)

బెంచి—కువలయమాల నిచ్చెదనని వాగ్దానము చేసినప్పుడు విశ్వంభరుఁ డామెను నిర్బంధింప నవసరముండదు. రెండు. ఎంతకష్టములు వాటిలినప్పటికిని రాజగువాఁడు తనకుమాలిన ధర్మ మవలంబించుట యెందును గాన్పింపదు. మూడు, ఇరువురొక్కపోలికగా నున్నను దేశాటనబడలిక, శాస్త్రిమొదలగువారు తీసికొనివచ్చిన విశ్వంభరునియందే యెక్కువగా నుండుటచేతను, అతని కంఠస్వర మిదివరకు చక్రవర్తిగా రనేకసారులు వినియుండుటచేతను, భిమగ్వరాములచేఁ దీసికొనిరాఁబడినవాఁడే నిజమైన విశ్వంభరుఁడని చక్రవర్తిగారు తీర్మానించినారు. ప్రతివాదులు దుర్బుద్ధిచేతనో, కలియొక్క ప్రోత్సాహమువనో విశ్వంభరుని రాజ్యమునపహరింపఁదలఁచుట వాస్తవము. కావున ప్రతివాది లిది మొదలుగ విశ్వంభరునియొద్దనే ఖైదీలుగ నుండువట్లును, మిగిలిన కలిప్రభృతుల నచ్చటనే చెరయందుంచి పోషించునట్లును ఏర్పాటుఁజేసినారు.

రాము—No Justice in this bloody court.

(పోవును)



రంగము — ౨



రంగాపురరాజమార్గము

[నిజవేషమున కాలాచారి చేతి [illegible]తోఁ బ్రవేశించును]

కాలా—అయినది, ఇప్పటికి సర్వమును సంపూర్ణమైనది. కొలఁదికాలముక్రిందట, రొమ్మువిరుచుకొని చేతులూపుకొనుచు నాకే

మని వంచరించిన శాలాచారిగాడి కిదిగో (ఇనుపకడియముగల చేతిని జూపుచు) గండపెండేరము. రాజరికముఁ జేసినందుల కొక్కటే కడియమునైచి గౌరవము నిలఁబెట్టినాఁడు. బద్ధకంకణునిజేసి "లైఫ్‌లాంగ్ కన్‌ఫైన్‌మెంటు" (Life long Confianment) ప్రసాదించినారు. సంతోషమే. ఏమంటిరా? ఈశాలాచారిగాడి కీశిక్షచాలదు. వీఁడు తన రాజ్యపరిపాలనమున నొక్క పండితునైన నాహ్వానించి గౌరవింపలేదు. కవీశ్వరుల గణనసేయ లేదు. వికతాచారి సహితుఁడై, దైవభీతియైన లేక—సత్కార్యము లాచరింపలేదు. వీఁడితో సమానముగఁ ద్రాగుచు, వీఁడాడినట్లాగు వారికే గౌరవము జూపినాఁడు. కావుననే చెడిపోయినాఁడు. అందుచేత నన్ననుసరించి ప్రవర్తించువారలకు—అనగా—నేనే కాలస్వరూపుఁడను గనుక—వర్తమాన కాలానుకూలముగఁ బ్రవర్తించుమహారాజులకుఁ జిన్నమనవిఁ జేసికొనిపోయెదను.

సీ. అర్థులాచింప నిరర్థకమని చెప్పి
స్వాతిశయముఁజూపు చవటలార!
కపటమాయోపాయ కౌశల్యమున లోక
వంచనంబొనరించు వాజులార!
బ్రతికియున్నన్నాళ్ళు పరసతీలోలురై
పండ్లిగిలించెడు పశువులార
ఆజన్మదౌర్భాగ్యులై త్రాగుబోతులై
ద్రోహచింతనఁ జేయు తులువలార!

గీ. ముందుగతిఁ గానగాలేక ముష్కరమున
నొడలుమత్తెక్కి—తిరిగెడు భడవలార!
కాలగతిఁ గాంచి; సన్మార్గ గతులనెంచి
జన్మసార్థక మొనరింపఁ సాగుఁడయ్య.

చలా—(తెరలోనుండి) అరే! కాలా! కిదర్ జాతాకే తేరా! (విగతాచారి చేతి గొలుసు పట్టుకొని ప్రవేశించి) అరే! కాజ్గారీ! నీకీ—హమారీ పోడానీ వల్యాయిస్తే (తీవ్రముగ) కైసా పిల్లాజాతాకే అవ్ యిదర్! (సమీపించిన కాలాచారి చేతిగొలుసును పట్టుకొని) ఇప్డూ బహలత్ అచ్చాహైనా? నాకీగాజూవుంది—మీకీఫాంగల్ వుందియిప్డు దేఖో! కైనా "ప్రాణేశ్వరి" హమాగయా! ఛీక్టీపోయి యెల్గూవస్తాది. యెల్గూపోయి ఛీక్టీవస్తాది. కన్యా—ఔరాసవాల్ కిర్ జభర్దస్తీకర్నా—మాటం?

విగతా—ఆహా! తెలిసినది. సర్వమును స్వానుభవమైనది. ఇఁక నన్నే నమ్ముకొని తమ కులదేవతవలె పూజించుచున్న లోకులకు మాత్రము తెలియఁజేయవలసి యున్నది. వారికి నేను వివరముగ వినుపించెద.

సీ. "ఆచమ్య" యని గురుండన నర్థమెఱుగక
మోము వాల్చెడుశుద్ధ మొద్దులార
పటురోషమున శత్రుపటలిపైఁ బడనూర
కుండి "పోసి" వ్రాను కూళలార
పూర్వు లార్జించిన భూలక్ష్ములకుస్వస్తిఁ
జెప్పిసన్యాసులౌ చెనటులార!
తలవద్ధతులమార్చి తిలకశూన్యతఁజేర్చి
వెఱ్ఱివేషము వేయు వెఱ్ఱులార!
గీ. జాతిఁదలఁపక మీ కులాచారసమితి
నగ్నిపాల్జేసి తిరుగు పెద్దన్నలార!
కాలగతిఁగాంచి; సన్మార్గగతులనెంచి
జన్మసార్థకమొనరింప సాగుఁడయ్య.

ఆర్యులారా! కాలస్వరూపుఁడైన కాలాచారియు దురాచారస్వరూపిణినైన నేనును గలిప్రబోధితులమై కువలయాంబను బాధించుచుంటి

పొమ్ము యీలాగ మా సర్వేశ్వరుఁ డాలకించి మాకిట్టి యవస్థఁ గలుగఁ జేసె. ఇఁకపై మీకన్న వస్త్రాదులిడి పోషించి, మీ కనుకూలముగ రాజ్యపరిపాలనఁ జేయనున్న, మీరాజారాణులై యవిశ్వంభర కువలయ పాలలను సేవించి, కీర్తి వడయుఁడు. మా యనుసరణ విడువుఁడు. ఇదియే—

చలా— హోగయా క్యా? (నడువఁబోవును)

విగ—(ప్రాధేయముగ) జైరాత్రై రోజీ! హైందవ స్త్రీలోకమునకుఁ గూడ నొక చిన్నమనవిఁ జేసికొనియెద ననుగ్రహింపుము.

సీ. అగ్నిసాక్షిగఁ బెండ్లియాడిన మగవాండ్ర
మాట పాటింపని మగువలార!
పసుపుఁ గుంకుమబొట్టు "బాగులే" దనుచు "ఫేస్
పౌడ" రద్దుచు దిద్దు భామలార!
పనిపాటలేమున్నఁ బతినెత్తిపైఁ గొట్టి
"కారె" క్కి యూరేగు కాంతలార!
మగని లక్ష్యములేక పొగరెక్కి విటులతో
మురిసి ముచ్చటలాడు ముగ్ధలార!

గీ. బుద్ధిపూర్వకముగ మీను పుట్టినిల్లు
నత్తవారిల్లుఁ జెరుచు పెద్దమ్మలార!
కాలగతిఁ గాంచి; సన్మార్గ గతుల నెంచి
పతులసేవించి; సత్కీర్తిఁ బడయుఁడమ్మ.

అమ్మలారా! అయిదుగురు పతులతోఁ బ్రవర్తించినను పాతివ్రత్యముఁ జెడకుండ గొప్ప కీర్తిగాంచిన ద్రౌపదీదేవిని స్మరించుకొనుఁడు. రాజ్యముఁ బోఁగొట్టుకొని—యరణ్యములపాలై, బహు కష్టము లనుభవించినను పతియే దైవమని నమ్మి సేవించిన, దమయంతి, చంద్రమతి—మొదలుగాఁ గల పుణ్యాంగనలఁ దలంచు

కొనుఁడు. అవతారపురుషుఁడైన శ్రీరామచంద్రుని భార్యయై, యాది
శక్తిస్వరూపిణియైన సీతామహాదేవి కూడ లోకసంరక్షణార్థ మెన్నికడ
గండ్లఁ బడి యెంతచక్కని ప్రవర్తనమును స్త్రీలోకమున కాదర్శనముఁ
గావించినదియో యూహింపుఁడు. అల్పాయుష్కుఁడైనను తాను
వరించినవానినే పెండ్లి యాడి, యిడుములంబడి, తుదకు భర్త మరణింప
యమునితోఁ బోరాడి మరల సభర్తృకయైన సావిత్రీచారిత్ర మాలో
చింపుఁడు. వార లావంతయేసి స్వకులాచారములఁ ద్రోసిపుచ్చి, యా
ర్యాచారముల నిరసించిరా? పతిమాట జవదాటిరా! వారల కేమైన
కీర్తిలోపముగల్గెనా? మీ కేల తెలిసిపోనివేషములనైచుచు, పూర్వా
చారముల నుత్తరించి, మఱియు దురాచారావలంబనలోలులయ్యెదరు?
మీ ప్రస్తుతప్రవర్తన మార్యసమ్మతముగాదు. కావున నో హిందూమహా
మహిళలారా! ఇప్పటినుండియైన మీరు పుట్టినట్టియు, మెట్టినట్టియు వంశ
శీలములఁ గాపాడి పూర్వాచారముల గౌరవాభిమానపూర్వకముగ
నాచరించి, మీ పాతివ్రత్యమహిమాతిశయంబున, భారతవర్షమునకుఁ
దొల్లిఁటిగౌరవోన్నత్యముల సముపార్జింపఁ గడంగుఁడు.

చలా—ఆప్ రేఖయ్యా! కెత్తా టైం లెక్చర్ కర్తాక్యా? (లాగును)

విగ—అజీ చలాకీసాబ్! అయినదేదో అయిపోయినది. విశ్వంభ
రుని, కువలయమాలను, వివాహపుమస్తులతో నున్నప్పుడు మాకు
కూడఁ జూపించి పుణ్యముగట్టుకొనుము.

చలా—అచ్ఛా! ఆవ్ జాయింగే.

(నిష్క్రమింతురు)

(తెర వేయును)

[పెండ్లి బట్టలతో విశ్వంభరుఁడు, కువలయమాలయు, ప్రభాకరశాస్త్రి, డాక్టరు శివస్వరూపమూర్తి, ప్రతాప సింగ్ అందఱును గూర్చునియుందురు]

ప్రభా—విశ్వంభరా! దైవానుగ్రహమువలన నిప్పటి కన్ని ప్రయత్నములును సఫలమైనవి. చిరకాల విరహవేదనాపీడిత యగు కువలయమాలకు నీవు భర్తవగుటయు, పరాధీనమైన నీరాజ్యము మరల నీకుస్వాధీనమగుటయు, కువలయమాలకు సోదర పునరాగమ లాభంబును, ప్రతాపసింగునకు సర్వస్వాధికారభాగ్యంబును గూడఁ గలుగఁజేసిన యాదయామయుండగు భగవంతునకు వందనము లాచరింపుము. కుశలయాస్వతుఁడవై నిరంతర సౌఖ్యాంబుధి నోలలాడుచు నాచంద్రతారార్కముగ ధరణిఁ బాలింపుము.

డా—అదుగో! విశేషశేముషీధురంధరులైన కాలాచారిని, విగతాచారిని ఇక్కడకే తోడ్కొనివచ్చుచున్నాఁడు.

[కాలాచారి, విగతాచారి, జలాకీసాహేబు ప్రవేశింతురు]

చలా—సలాం సబ్ మహారాజ్ లోకోఁకు. (విగతాచారి కాలాచారితో) దేఖో! అమారా రాజారాణీ సర్కార్కొ—జల్దీ.

ప్రభా—విశ్వంభరా! ఆదికాలమునుండియు నీ కాలాచారి గడు బూజనీయుఁడై యుండెడివాఁడు. ప్రస్తుత మీఘోరకలి ప్రబోధమున వక్రమార్గగామియైనాఁడు. దాన నితని దోషంబు నాకగుపడదు. చక్రవర్తి యాజ్ఞానుసారముగఁ జెరయందుంచక నీపురముననే యుండున ట్లనుజ్ఞనీయుము. విగతాచారి గూడ నాదికాలమున సదాచారసంపన్నుఁడే కాని యితఁడుగూడ నాకలిబోధచేఁ బూర్తిగా మారిపోయినాఁడు. కావుననితనిని దురాచారముల బోధింపవలదని శాసించి,

నీపురిని వేరొకచో నుండుట కనుగ్రహింపుము. వారు నీకెట్టియుప
కారముఁ జేయఁదలపెట్టినను—నామాంతాచార శబ్దమాత్రులు గావఁ
గువలయసహితుఁడవై వారికి నమస్కరించి గౌరవింపుము.

విశ్వ—చిత్తము. (దలాకీసాహెబుతో) సేవకా? వారి చేతు
లనున్న గొలుసు నిప్పుడే తీసివేయుము.

(దలాకీసాహెబు గొలుసుతీయును)

కాలాచారీ! కక్షాపేక్షణచే చేసిన నీచెయ్యాల మరచితిని.
సన్మార్గవర్తివై మాపురినే యుండుము. విగతాచారీ! నీదురాచార
ప్రచారమును మాని, మాపురినే వేరొకచో నీవుగూడ నుండుము.
ఇది నాయానతి. మా పురోహితానుసారము మీ యిరువుర కిదే
నమస్కరింపుచున్నాను.

(లేచి నమస్కరించును)

(అందఱు నిలుచుందురు)

కాలా— } దీర్ఘాయుష్మాన్ భవ! సకలమనోరథ సిద్ధిరస్తు.
విగ— }

కాలా—అయ్యా! విశ్వంభరా!

సీ. కలికాలసంలబ్ధ కాటకంబులుడుంగ
నింపుగాఁ బుడమిఁ బాలింపుమయ్య!
ప్రబలదురాచార బాడబాగ్ని దొలంగ
శాంతప్రభుత్వంబు సలుపుమయ్య!
సకలదిగంత విశ్రాంతయశుండవై
నీతిదప్పక ధాత్రి నేలుమయ్య!

ఘోరకలి

అఖిలజనశ్రేణి కామ్యాదకరుఁడవై
శ్రీమీర వసుధ రక్షింపుమయ్య!


గీ. ఘోరకలి కాలబాధచేఁ గుందుచున్న
కువలయాలావమూలించి కూర్మిఁగూర్చి
దుష్టరాజప్రతాపంబుఁ దొలఁగఁజేసి
వర్ధిలుచు ధరణిఁ బాలింపు పార్థివేంద్ర!

అందఱు—తథాస్తు. తథాస్తు.


మంగళమ్ మహత్ శ్రీ. శ్రీ. శ్రీ.

షష్ఠాంకము

సర్వమును సంపూర్ణము.



శ్రీ పేరి ముద్రాక్షరశాల—రాయవరము, 1927


వాణీనికేతనము
రామచంద్రపురము

14586